VISALAANDHRA VIJAYAWADA—Phone No 370

రిజిష్టర్డు నెం. 6097. 8 పేజీలు : రెండణాలు

పాకిస్తానుకు బ్రిటిష్ సైన్యాధికారి రాక

★

కరాచీ, ఫిబ్రవరి 26

ఫీల్డు మార్షల్ క్లాడ్ ఆకిన్‌లెక్ ఈవేళ కరాచీ వచ్చాడు. ఇక్కడ కొన్ని వారాలుంటాడట.

విశాలాంధ్ర

705483

సంపుటి 2 ★ విజయవాడ : ఆదివారం 28 ఫిబ్రవరి ; 1954 ★ సంచిక 342

ఎన్నికల వ్యవహారాల్లో ప్రభుత్వ సంతృప్తి

కేరళ ప్రభుత్వ కార్యదర్శి ప్రకటన

తిరువనంతపురం, ఫిబ్రవరి 26

తిరువాంకూరు - కొచ్చిన్ ఎన్నికలు జరిగిన తీరు గురించి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంతృప్తిని వెలిబుచ్చాడు. భారతదేశంలో ఇంత తీవ్రమైన పోటీ, ఇంతబాగా జరిగిన పోటీ ఎన్నడూ లేదన్నాడు.

కేరళ ఎన్నికల్లో వామ పక్షాలకు విజయ పరంపర

వివిధ నియోజకవర్గాలలో వోట్ల లెక్కింపు ప్రారంభం

ఇంతవరకూ వామపక్షాలకు 14, కాంగ్రెసుకు 5 స్థానాలు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ టి. వి. థామస్ గెలుపు, ఇద్దరు కాంగ్రెసు మంత్రుల పరాజయం

తిరువనంతపురం, ఫిబ్రవరి 27

యావద్భారత ప్రజలూ ఎదురుచూస్తున్న తిరువాంకూరు-కొచ్చిన్ ఎన్నికల ఫలితాల ప్రకటన నేడు ప్రారంభమైంది. కాంగ్రెసు సంస్థ భవిష్యత్తు ఎలావుండబోయేదీ ఇదమిద్ధంగా నిర్ధారణ చేయగల ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెసు వారి గుండెల్లో కలగుండు వేస్తున్నాయి.

ఇంతవరకూ వచ్చిన ఫలితాలనుబట్టి ఇద్దరు కాంగ్రెసు మంత్రులు ఓడిపోయారు. గతశాసనసభలో ప్రతిపక్ష నాయకుడైన శ్రీ టి. వి. థామస్ (కమ్యూనిస్టు) విజయం పొందారు. ఆలాగే ఇప్పుడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులుగా వుంటున్న శ్రీ కె. సి. జార్జికూడా గెలుపొందారు. ఇంతవరకూ 20 స్థానాలకు ఫలితాలు తెలిశాయి, ఇందులో కమ్యూనిస్టులు 8 మంది, ప్రజాసోషలిస్టులు ఇద్దరు, రివల్యూషనరీసోషలిస్టులు ఇద్దరు, వామపక్షఐక్యసంఘటన బలపరచిన స్వతంత్రులు ఇద్దరు, కాంగ్రెసువారు 5 గురు గెలుపొందారు. తమిళనాడు కాంగ్రెసు తరఫున ఒకే ఒకరు గెల్చారు.

తిరువరప్పు నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ యస్. రాఘవకురుప్ ఎన్నికయ్యాడు. ఈయన ఇదివరలోకూడ శాసనసభలో సభ్యుడు. కాంగ్రెసు అభ్యర్థి కేశవ పణిక్కర్ ఓడిపోయాడు.

యస్. రాఘవ కురుప్ (కమ్యూనిస్టు) 17 523,

పి కేశవ పణిక్కర్ (కాంగ్రెస్) 16,109.

◆ ◆ ◆

రామాపురం నియోజకవర్గం నుండి (ప్ర. సో.) స్వతంత్ర సభ్యుడు జోసెఫ్ చజికాడే ఎన్నికయ్యాడు. కాంగ్రెసు అభ్యర్థి కె.సి.కరా స్టిర్ ఓడిపోయాడు.

జోసెఫ్ చజికాడే (స్వతంత్ర) 16,779

కె సి. కరా స్టిర్ (కాంగ్రెస్) 12,011

◆ ◆ ◆

చంగనాసెరి నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి యన్. పరమేశ్వరన్ ఎన్నుకోబడ్డాడు. రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ అభ్యర్థి ఆర్ రాజశేఖరన్ నాయర్ ఓడిపోయాడు

యన్. పరమేశ్వరన్ పిళ్ళే (కాంగ్రెస్) 16,866

రాజశేఖరన్ నాయర్ (రి సో.పార్టీ) 10,421

◆ ◆ ◆

కొట్టాయం నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి భాస్కరన్ నాయర్ ఎన్నుకోబడ్డాడు. కాంగ్రెస్ అభ్యర్థి పి. సి. చెరియన్ ఓడిపోయాడు.

పి భాస్కరన్ నాయర్ (కమ్యూనిస్టు) 15,955

పి సి. చెరియన్ (కాంగ్రెస్) 15,348

భాస్కరన్ నాయర్ ఇదివరలో కూడ శాసనసభ్యుడే.

◆ ◆ ◆

కొత్తకర నియోజకవర్గం నుండి రివల్యూషనరీ సోషలిస్టు కుండరతిల్ ఎన్నికయ్యాడు. కాంగ్రెసు అభ్యర్థి రామన్ పిళ్ళే ఓడిపోయాడు.

కుండరతిల్ (రి. సో పార్టీ) 11,659

రామన్ పిళ్ళే (కాంగ్రెసు) 11,073

◆ ◆ ◆

పల్లిపాసల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి వి. జె జోసెఫ్ ఎన్నికయాడు. కమ్యూనిస్టు అభ్యర్థి కురువిల్లా వోడిపోయాడు.

జోసెఫ్ (కాంగ్రెస్) 16,922

కురువిళ్ళా (కమ్యూనిస్టు) 11,837

◆ ◆ ◆

చేర్పు నియోజక వర్గం నుండి స్వతంత్ర సభ్యుడు జోసెఫ్ ముండెస్సెరి ఎన్నికయ్యాడు. కాంగ్రెస్ సభ్యుడు కృష్ణకుట్టిమీనన్ ఓడిపోయాడు. ముండెస్సెరికి 15[illegible]0 వోట్ల మెజారిటీ లభించింది.

జోసెఫ్ ముండెస్సెరి (స్వతంత్ర) 16,844.

కృష్ణకుట్టి మీనన్ (కాంగ్రెస్) 15,338

జోసెఫ్‌ను వామపక్ష ఐక్యసంఘటన బలపరిచింది

◆ ◆ ◆

తిరువత్తూర్ నియోజక వర్గంనుండి తిరువాంకూర్ తమిళనాడ్ కాంగ్రెస్ సభ్యుడు రామస్వామి ఎన్నికయాడు. కాంగ్రెస్ అభ్యర్థి పొకనాథన్ ఓడిపోయాడు

యస్. రామస్వామిపిళ్ళే (తి త. కాంగ్రెస్) 18,104

ఇ. వై పొకనాథన్‌కు (కాంగ్రెస్) 2,258. డిపాజిట్ పోయింది. రామస్వామి పిళ్ళే ఇదివరలోకూడ శాసనసభ్యుడు. తిరువాంకూర్ తమిళనాడు కాంగ్రెసుకు అధ్యక్షుడు

◆ ◆ ◆

క్విలన్ నియోజకవర్గంనుండి రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ అభ్యర్థి టి. కె. దివాకరన్ ఎన్నుకోబడ్డాడు. కాంగ్రెస్ అభ్యర్థి ఆర్ శంకర్ ఓడిపోయాడు.

టి కె దివాకరన్ (రి సో. పార్టీ) 20,068

ఆర్. శంకర్ (కాంగ్రెస్) 18,888

దివాకరన్ ఇదివరలో కూడా శాసనసభ్యుడే.

◆ ◆ ◆

చడయమంగళం నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి, ఆర్థికమంత్రి పి గోవిందపిళ్ళే ఎన్నికయారు. స్వతంత్ర అభ్యర్థి కె కె థామస్ ఓడిపోయాడు.

◆ ◆ ◆

కోవళం నియోజకవర్గం నుండి ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థి టి. ఎస్. రామస్వామి పిళ్ళే ఎన్నికయాడు. కాంగ్రెస్ అభ్యర్థి శివరామపిళ్ళే వోడిపోయాడు.

టి. యస్. రామస్వామిపిళ్ళే (ప్రజాసోషలిస్టుపార్టీ) 16,702.

శివరామపిళ్ళే (కాంగ్రెసు) 8,117

టి సి. ముత్తయ్య (తిరువాన్కూర్ తమిళ కాంగ్రెస్) 4,425

రామస్వామిపిళ్ళే ఇదివరలోకూడా శాసన సభ్యుడే

◆ ◆ ◆ ◆

వైక్కం నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి విశ్వనాథన్, కాంగ్రెసు అభ్యర్థి, ఆరోగ్య మంత్రి అయిన మాధవన్‌ను ఓడించాడు. విశ్వనాథన్ ఇదివరలో కూడా శాసన సభ్యుడే.

సి. కె విశ్వనాథన్ (కమ్యూనిస్టు) 19,867

వి. మాధవన్ (కాంగ్రెసు) 14,760

◆ ◆ ◆

కరకులం నియోజక వర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి ఆర్. బాలకృష్ణ పిళ్ళే గెలిచాడు. కాంగ్రెస్ అభ్యర్థి సి. కేశవన్ నాయర్ వోడిపోయాడు:

ఆర్. బాలకృష్ణపిళ్ళే (కమ్యూనిస్టు) 18,685; సి. కేశవన్ నాయర్ (కాంగ్రెస్) 7,951.

◆ ◆ ◆

అల్లెప్పీ రెండవ నియోజక వర్గం నుండి ప్రతిపక్ష నాయకుడు కమ్యూనిస్టు అభ్యర్థి టి. వి థామస్ ఎన్నుకోబడ్డాడు. మాజీ మంత్రి అబ్దుల్లా (కాంగ్రెసు) వోడి పోయాడు.

టి. వి. థామస్ (కమ్యూనిస్టు) 18,569.

టి ఏ. అబ్దుల్లా (కాంగ్రెస్) 1[illegible],819.

◆ ◆ ◆

అల్లెప్పీ నియోజక వర్గం నుండి కమ్యూనిస్టు నాయకుడు కె సి జార్జి ఎన్నికయాడు. కాంగ్రెసు అభ్యర్థి బాలకృష్ణ నాయర్ వోడిపోయాడు.

కె సి. జార్జి (కమ్యూనిస్టు) 16,708

బాలకృష్ణనాయర్ (కాంగ్రెస్) 14,135

◆ ◆ ◆

పల్లివిశత్తి నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి అలెగ్జాండర్ పరంబిశర ఎన్నికయాడు. కేరళ సోషలిస్టు టికెట్టు పొందిన స్వతంత్ర అభ్యర్థి అయిన శివశంకరన్ వారియర్ ఓడిపోయాడు.

ఎలెగ్జాండర్ పరంబిశర (కాంగ్రెసు) 18 871

శివశంకరన్ వారియర్ (స్వతంత్ర) 16,102.

పరంబిశర ఇదివరలోకూడా శాసన సభ్యుడే

◆ ◆ ◆

కున్నంకులం నియోజకవర్గంనుండి కమ్యూనిస్టు అభ్యర్థి టి. కె. కృష్ణన్ ఎన్నికయాడు. డాక్టర్ సి. సి. మాత్యూ (కాంగ్రెస్) ఓడిపోయాడు.

టి కె కృష్ణన్ (కమ్యూనిస్టు) 15,489

మాత్యూస్ (కాంగ్రెస్) 14,8[illegible]7

◆ ◆ ◆

కొత్తమంగలం నియోజక వర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి యం. వి. ఆంథోనీ ఎన్నికయాడు. కె. వి. పరమేశ్వరన్ (స్వతంత్ర — కే. సో. పార్టీ) ఓడిపోయాడు.

(మిగతా 8 వ పేజీలో)

'వామపక్షాల విజయం తథ్యం'

వోటర్లకు, ప్రజలకు అభినందనలను తెలుపుతూ శ్రీ గోపాలన్ ప్రకటన

తిరువనంతపురం, ఫిబ్రవరి 26

తిరువాంకూర్ కొచ్చిన్ ఎన్నికలు చరిత్రాత్మకమైనవనీ, దీని ఫలితాలు దేశమంతటా వుంటాయనీ, వామపక్షాల ఐక్య సంఘటనకు విజయం తథ్యమనీ, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

వామపక్షాలకు 65 నుండి 70 వరకు స్థానాలు లభించవచ్చుననీ, అందుచే సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకు అవసరమైన మెజారిటీ తథ్యమనీ శ్రీ గోపాలన్ అన్నారు.

తిరువాంకూర్ - కొచ్చిన్ శాసనసభకు 117 స్థానాలున్నాయి.

శ్రీ గోపాలన్ వోటర్లను, ప్రజలను ఎన్నికలలో అద్భుతంగా ప్రవర్తించినందుకు అభినందనాలు తెలియజేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

కేరళరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. పి. మాధవన్‌నాయర్ తిరువాంకూర్ - కొచ్చిన్ ఎన్నికలపై ఇలా ప్రకటించారు.

"ఎన్నికలు చాలా తీవ్రంగా జరిగాయి. ఇది భారతదేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని, అభినందించదగిన అధ్యాయాన్ని ప్రారంభించినట్లుంది. ఎన్నికల ఫలితాలను గురించి నేను ఊహాగానం చేయను. కాంగ్రెస్ తన చరిత్రాత్మక విధిని నిర్వర్తించడానికే పోటీచేసింది, నిలకడైన ప్రభుత్వం ఏర్పరచడానికి ప్రజా మోదాన్ని పొందడానికి పోటీ చేశాం. ఎన్నికలలో కాంగ్రెసు కార్యకర్తలు ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకొన్నారు. వాటిని పెంపొందించుకోవాలని వారిని కోరుతున్నాను."

అమెరికాలో ఆర్థిక దుస్థితి

★

నిరుద్యోగం పెరుగుదల, పారిశ్రామిక ఉత్పత్తి,వ్యవసాయకాదాయంతరుగుదల

★

అమెరికా శాసన సభల కమిటీ నివేదిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 26

"అమెరికాలో ఆర్థిక పరిస్థితులు మరింత అధ్వాన్నమవుతున్నాయి. నిరుద్యోగుల సంఖ్య పెరిగింది, పారిశ్రామిక ఉత్పత్తిపడిపోయింది, వ్యావసాయక ఆదాయం తగ్గిపోయింది," అని అమెరికా ఉభయ శాసనసభల సంయుక్త ఆర్థికకమిటీ నేడు ప్రకటించిన తన నివేదికలో స్పష్టంచేసింది.

కాని, ఈ సంవత్సరంలో ఆర్థిక మాంద్యం మరింత తీవ్రంకాకుండా అరికట్టగల శక్తి అమెరికాకు ఉన్నద"ని కమిటీ ధైర్యం చెప్పింది.

అలా ధైర్యం చెబుతూనే, "ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల [illegible] ప్రభుత్వ [illegible] సమయోచితంగా [illegible] అన్న"ది.

ఈ పరిస్థితులను చూచి విదేశాల వారు గాభరా పడవద్దనీ, 'అమెరికా ఈ పరిస్థితులను జయప్రదంగా ఎదుర్కొంటుం'దని అభయమిచ్చింది.

ఈ ఆర్థిక [illegible] ఐసెన్‌హోవర్ చేసిన [illegible] కొన్నిటిని ఈ కమిటీ వ్యతిరేకించింది. అమెరికన్ కంపెనీలు డివిడెండు [illegible] తగ్గిపోయినా [illegible] 250 కోట్ల డాలర్లు [illegible] వ్యవసాయక ఉత్పత్తి [illegible] ఎగుమతులు [illegible] కమిటీ [illegible] కనిపిస్తున్నవి.

"కమ్యూనిస్టు శక్తి దేశాలలోనూ ఇతర దేశాలలోనూ ముందుముందు ఆర్థిక ధోరణి ఎలావుంటుందో జాగ్రత్తగా పరిశీలించాల"ని ఈ కమిటీ సూచించింది. తన సిఫార్సులను అందుకు నిరోధించింది కూడా.

"అమెరికాలో ఆర్థికమాంద్యం ఇంకా తీవ్రం కాకుండా ఈ నాలుగేళ్ళు, వచ్చే సంవత్సరంలో ప్రజలు ఎక్కువ వస్తువులు కొనగలిగేటట్లు [illegible] పెట్టుబడిదారులు వెనకాడనీ అన్నది.

ఇప్పటి పరిస్థితి ఇలాగే ఉంటే, అమెరికన్ ఆర్థిక వ్యవస్థ [illegible] కమిటీ హెచ్చరిస్తున్నది.

హైద్రాబాద్‌లో కోర్టు భాష

ప్రభుత్వ నిర్ణయం వాయిదా

హైద్రాబాద్, ఫిబ్రవరి 25

విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ శ్రీనివాసరావు [illegible] తన వ్యాఖ్యానాన్ని కొనసాగించారు. కోర్టులలో ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టాలనే ప్రభుత్వనిర్ణయాన్ని అమలు జరపడం వాయిదా వేశారు. దానికి ఎన్నో కమిటీలలో పనిచెయ్యవలసిన అవసరం కారణం అన్నారు.

పెప్సూలో మరొక కమ్యూనిస్టు అభ్యర్థి విజయం

పాటియాలా, ఫిబ్రవరి 27

పెప్సూలోని ఫూల్ నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి అర్జునసింగ్ ఎన్నికయ్యాడు. ఈయన మితవాద అకాలీని, కాంగ్రెసు అభ్యర్థులను ఓడించాడు. వోట్లు ఈ క్రిందివిధంగా వచ్చాయి.

అర్జున్ సింగ్ (కమ్యూనిస్టు) 15,648

బలబీర్ సింగ్ (మితవాద అకాలీ) 15,617

ఇక్బాల్ సింగ్ (కాంగ్రెస్) 11,994

ఇదే నియోజకవర్గంలో రిజర్వుడ్ స్థానానికి అతివాద అకాలీ ధన్నాసింగ్ ఎన్నుకోబడ్డాడు. ఈయనతో పోటీచేసిన కాంగ్రెస్, మితవాద అకాలీలు వోడిపోయారు.

పెప్సూలో మొత్తం 40 స్థానాలకు ఇప్పటికి 25 స్థానాలకు ఫలితాలు తెలిసాయి.

ఈ 25 స్థానాలలో పోటీచేసిన కాంగ్రెసుకు 18 స్థానాలు లభించాయి. ఇందులో మితవాద అకాలీలు 15 స్థానాలకు పోటీచేస్తే మూడు స్థానాలు లభించాయి.

అతివాద అకాలీలు 7 స్థానాలకు పోటీచేసి ఒక స్థానం గెలుపొందారు.

కమ్యూనిస్టుపార్టీ నాల్గుస్థానాలకు పోటీచేసి రెండు స్థానాలు సంపాదించింది. జనసంఘం, హిందూమహాసభలకు ఒక్క స్థానమూ రాలేదు. స్వతంత్రులకు ఒక స్థానం లభించింది.

కరధర్నిలోని [illegible] నియోజకవర్గంలో బాలట్ కాగితాలు, పెట్టెలు సక్రమంగా లేవని తిరిగి మార్చి 1 వ తేదీన ఎన్నికలు జరపాలని ప్రభుత్వం నిశ్చయించింది.

ఇంకా 36 స్థానాలకు ఫలితాలు తెలవలసియుంది.

అతివాద అకాలీలు, కమ్యూనిస్టులు ఇతర అతివాద పార్టీలతో కలసి డెమాక్రటిక్ ఫ్రంట్ ఏర్పాటుచేసే విషయం [illegible].

విజయవాడ చైర్మన్‌పై విశ్వాసరాహిత్యం

విజయవాడ, ఫిబ్రవరి 27

విజయవాడ మునిసిపల్ చైర్మనుపై విశ్వాసరాహిత్యాన్ని తెలియజేస్తూ, 26 గురు మునిసిపల్ సభ్యులు సంతకాలు చేసిన పత్రాన్ని యీనాడు మధ్యాహ్నం సబ్‌కలెక్టరుకు సమర్పించారు. క్రిందటి సమావేశంలో, 24 గురు సభ్యులు సంతకంచేసిన పత్రాన్ని, సమావేశానికి అధ్యక్షత వహించిన సబ్‌కలెక్టర్ టెక్నికల్ అభ్యంతరాలు చెప్పి త్రోసిపుచ్చిన విషయం పాఠకులకు తెలిసినదే.

కాంగ్రెసు సభ్యుని దూర దృష్టి!

మద్రాసు, ఫిబ్రవరి 26

మద్రాసు శాసన సభలోని కాంగ్రెసు సభ్యుడు, శ్రీ ఆర్. వి. స్వామినాథన్, 'రైళ్ళ సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ "[illegible] సుఖవంత [illegible] చేసే [illegible] చేసి [illegible] కమ్యూనిస్టు ప్రభుత్వాలో, రైళ్ళకొక్కో కాంగ్రెసు [illegible] ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

పెద్ద భూస్వాములకు ఇస్తున్న నష్టపరిహారం

అప్పుగాతీసుకొని అభివృద్ధిపథకాలకు వినియోగించాలని హైద్రాబాద్ అసెంబ్లీలో ప్రతిపక్షం సూచన

[విశాలాంధ్ర విలేఖరి]

హైద్రాబాద్, ఫిబ్రవరి 26

హైద్రాబాద్ ప్రభుత్వం పెద్దపెద్ద భూస్వాముల కిచ్చే నష్టపరిహారాన్ని వడ్డీలేకుండా అప్పుగా తీసుకొని ఆ ధనాన్ని అభివృద్ధి పథకాలకు వినియోగించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే యీవేళ హైద్రాబాద్ శాసన సభలో సూచించారు.

హైద్రాబాద్, ఫిబ్రవరి 26

హైద్రాబాద్ అసెంబ్లీ ఆఖరి రోజు సమావేశం నేడుదయం గం. 8½ లకే ప్రారంభమయింది. సోవియట్టు సాంస్కృతిక రాయబారవర్గం వారి రాక సందర్భంలో మధ్యాహ్నం జరిగే కార్యక్రమాలలో శాసన సభ్యులు పాల్గొనేటందుకు వీలుగా నేడు మధ్యాహ్నం శాసనసభ సమావేశాన్ని ఉదయం గం. 8-30 నుంచి, ఒంటిగంట వరకు జరపడానికి నిశ్చయించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో నిరుద్యోగ భీమా ప్రణాళికను గురించి ప్రభుత్వము ఆలోచిస్తూందనీ, ఆ విషయమై కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్రణాళికను పంపించామనీ, కార్మిక ఉపమంత్రి శ్రీ రాజలింగం చెప్పారు. ఈ సూచనను పంపి ఏడాది అయిందనీ, కేంద్రంనుంచి ఇంకా సమాధానం రాలేదనీ, ఈ సమస్యపై చట్టంచేయగల అధికారం కేంద్రానికే వున్నది గనక రాష్ట్ర ప్రభుత్వం చేయగలది ఏమీవుండదని చెప్పారు.

సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చ

తర్వాత సప్లిమెంటరీ బడ్జెటు డిమాండ్లపై చర్చ తీసుకోబడింది. నేడు పబ్లిక్ వర్క్సు శాఖ వారి డిమాండ్లమీదా, వ్యవసాయ శాఖల డిమాండ్లమీదా చర్చ జరిగింది. పబ్లిక్ వర్క్సుశాఖ నాలుగు శీర్షికల క్రింద 80 లక్షల రూపాయలను డిమాండు చేసింది. వ్యవసాయ శాఖ ఒక శీర్షిక క్రింద 1 కోటి 4 లక్షల 51 వేల రూపాయలు డిమాండు చేసింది.

పబ్లిక్ వర్క్సుశాఖ డిమాండ్లపై వచ్చిన కోతతీర్మానాలపై యం. పి. పి. నాయకుడు శ్రీ గవానే, అనంతరెడ్డి (యం పి. పి.) శ్రీనివాసరావు (ఫ్రంట్) వగైరాలు మాట్లాడారు.

బి. కృష్ణయ్య

శ్రీ బి కృష్ణయ్య (ఫ్రంట్) గారు తమ కోతతీర్మానంపై ఉపన్యసిస్తూ నాగార్జున సాగర్ నందికొండ ప్రాజెక్టు కట్టడంలో జరుగుతున్న ఆలస్యాన్ని గురించి ఇలా అన్నారు :

"ప్రజలకి ఆటంకాలు ఏ వైపు నుంచి లేవటం. అయితే ఈ పథక ప్రణాళికలో ఏం దేర్పలేదు? ప్రభుత్వ [illegible] చూచాక, ఆ ప్రాజెక్టు కట్టబడుతుందనే ఆశ ప్రజలలో పోతూంది. ప్రజల నాల్గిటి కలల ప్రారంభించినా దానిని త్వరలో పూర్తిచేస్తారనే నమ్మకమూ లేదు."

శ్రీ అఖ్తర్ హుస్సేన్

శ్రీ అఖ్తర్ హుసేన్ (ఫ్రంట్) విద్యుత్ శాఖ విస్తృత్తు సప్లయి [illegible] చేయడానికై కృషి చేయడం లేదని విమర్శించారు.

"ఈ విషయంలో ఇతర రాష్ట్రాల కన్న మన రాష్ట్రం వెనకబడివుంది. హైద్రాబాద్ నుంచి [illegible] నగరానికి [illegible] స్తంభాలు కూడా లేవు. [illegible] ఆ స్తంభాలు

అరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి

శ్రీ అరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి (ఫ్రంట్) గారు మూసీనది ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నందుకు ప్రభుత్వాన్ని సమర్థిస్తూ దాని పనిని త్వరితపరచాలని కోరారు.

"ఈ ప్రాజెక్టు కట్టదలచుకున్న ఎంత ప్రదేశానికి ముంపు వస్తుందో ప్రభుత్వ స్పష్టపరచలేదు. అది అవకాశంగా తీసుకొని, భూములు మునిగిపోతాయనే భయంవల్ల కొందరుచౌకగా భూములు కొంటున్నారు. దీనిని నిలపాలి. భూములు మునిగిపోతే, మరోచోట ఇస్తానని రైతులకు హామీ యివ్వాలి. ఆ విధంగా ప్రకటన చేయాలి.

"మునగాలలో (నల్లగొండలో) ప్రభుత్వ భవనాల నిర్మాణానికై కొంత భూమిని స్వాధీన పరచుకొన్నారు. దానికి ప్రతిఫలం ఇస్తారా ఇవ్వరా? ఇస్తే ఎంత? ఈ విషయాలు నేటివరకు చెప్పలేదు.

"నందికొండ ప్రాజెక్టు విషయమై ఆంధ్ర, హైద్రాబాదు ప్రభుత్వాల మధ్య కట్టుబడి వచ్చి దానిని నెట్టి వేస్తారని తెలుస్తూంది. ఏప్రియల్ ఆఖరులోపున ఈ విషయమై ఒక నిర్ణయానికి వచ్చి తెలుపకపోతే పంచవర్ష ప్రణాళిక సప్లిమెంటరీ స్కీములలో దానిని చేర్చే అవకాశంలేదు. కనక వెంటనే ఆ విషయాన్ని ప్రణాళికా సంఘానికి అనుకూలంగా చెప్పించాలి. ప్రాజెక్టు కడితే వచ్చే విద్యుత్తు సహాయంతో పరిశ్రమలు పెరుగుతాయి. మోటార్లతో నీరుతోడి నూతుల క్రింద వ్యవసాయాన్ని పెంచవచ్చు. ప్రాజెక్టు క్రింద సాగు కాగలదన్న 8 లక్షల ఎకరాల తెలంగాణా భూమి మాత్రమే గాక ఇంకా ఎంతో భూమి సాగవుతుంది."

మునిసిపాలిటీల, లోకల్ బోర్డు కమిటీల అధికారాలను పెంచాలని కోరుతూ శ్రీ నరసింహారెడ్డి తమ ఉపన్యాసాన్ని ముగించారు.

వి. డి. దేశపాండే

తర్వాత శ్రీ వి. డి దేశపాండే ఈ విధంగా ఉపన్యసించారు.

"[illegible] కట్టుబడి మీద లాభం ఏకాలంలో వుంటుందనే ఆలోచనతో ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణాన్ని [illegible]. ప్రజా క్షేమాభివృద్ధులే కాకుండా ప్రభుత్వం కేవలం వ్యాపారదృష్టితో ప్రాజెక్టులను సమర్థించరాదు. పూర్తిగా ప్రాజెక్టు కడితే కరువులు తొలగిపోతే ప్రాంతపు ప్రజలు సుఖపడతారు. దాని కొరకు ప్రభుత్వం తన దృష్టిని సారించాలి. [illegible] ఈ సప్లిమెంటరీ బడ్జెటులో కూడా ఆ ప్రజాతాత్పర్యాలు జరుగుతు

(మిగతా 8 వ పేజీలో)

తీరు-తెన్నులు

పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాల యూనియనుకీ, తిరువాన్కూరు-కొచ్చిన్లు రెండూ ఇండియన్ యూనియన్‌లో భాగాలే. ఫ్రాన్సు లాగ వేర్వేరు సంస్థానాలు కావు. రెండూ భారత రిపబ్లిక్‌లోని "బి" తరగతి రాష్ట్రాలు. అశోక ధర్మచక్రాంకితమైన జాతీయ పతాకం రెపరెపలాడుతూ ఎగురుతోంది.

కాని కాంగ్రెసు ప్రభువులు మాత్రం రెండుచోట్లా రెండు రకాలుగా ప్రవర్తిస్తున్నారు. పెప్సులో కాంగ్రెసుకు మెజారిటీ లేకపోయినప్పటికీ రాజ్యాంగాన్ని రద్దుచేసి ఏడాదిపాటు అధ్యక్ష పరిపాలన నెలకొల్పి, తర్వాత ఎన్నికలన్నారు. తిరువాన్కూరు-కొచ్చిన్‌లో ఓడిపోయిన కాంగ్రెసు ప్రభుత్వాన్నే ఆపద్ధర్మ మంత్రివర్గంగా పని చేయిస్తుంటూ ఎన్నికలు పెట్టారు.

రెండుచోట్లా ఎన్నికల ప్రచారానికి ప్రధాని నెహ్రూ మొదలు కాంగ్రెసు పెద్దలంతా వెంచేశారు. డబ్బు కుమ్మరించారు. కాంగ్రెసుకు వోటివ్వకపోతే మోక్షంలేదన్నారు. దున్నేవానికి భూమి పంపకం మొదలు ఎన్నో ఆపద మొక్కులు మొక్కారు.

తిరువాన్కూరు-కొచ్చిన్‌లో కాంగ్రెసు ప్రభువులకు గెలుస్తామనే నమ్మకం కుదరలేదు. అందుచేత మొత్తం ఓటింగు పూర్తయేదాకా ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించమన్నారు. పెప్సూ సంగతేమో. కాంగ్రెసు అధినేతలు సంస్థానాధీశుల చట్టాలతో చుట్టరికం చేసుకున్నారు. గాన గెలుస్తామనే విశ్వాసం ఏర్పడింది. అందుచేత ఎన్నికలు జరిగినవి జరిగినట్లుగా ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటించి వేస్తున్నారు.

రెండుచోట్లా ఎన్నికల రూల్సు తయారుచేసింది, రాజకీయ పక్షాలకు అతీతంగా వుంటుందని కాంగ్రెసు ప్రభువులు డబ్బా వాయించుకున్న ఎన్నికల కమిషనే. కంచె చేను మేసినట్లుగా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుపవలసిన కమిషనే యిలా ద్వంద్వ పాపాలను ఎందుకు సాగించుతోంది? కాంగ్రెసు ప్రభువుల చిత్తానుసారం వర్తించడమే ధర్మమనుకున్నారా? తనకు మాలిన ధర్మం మొదలుచెడ్డ బేరమన్నట్లు!!

◆ ◆ ◆

ఆంధ్ర రాష్ట్రంలోని కాంగ్రెసు ప్రభువులకు ప్రజల యెడ విశ్వాసం ఎన్నడో పోయింది. మిగిలిందల్లా వారికి ఆంధ్రప్రజల [illegible] మాత్రమే. అందుచేత జిల్లాబోర్డులను రద్దుచేసి వేయాలని నిర్ణయానికి వచ్చేశారు. రద్దు బిల్లు తయారుచేసేలోగా స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితి పొడిగించాలని కోరుతూ ఆంధ్ర అసెంబ్లీలో మంత్రి తిమ్మారెడ్డిగారు సవరణను ప్రతిపాదించారు.

ఈ సవరణబిల్లులో "వయోజన ఓటింగుతో ఎన్నికలు జరుపడంసాధ్యంకాదం"టూ నూతన ధర్మ సూత్రాన్ని కొత్తగా కాంగ్రెసు మతం పుచ్చుకున్న తిమ్మారెడ్డిగారు ప్రవేశపెట్టారు. ఇదివరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జిల్లాబోర్డుల ఎన్నికల వాయిదా తీర్మానం వచ్చినపుడు - నేడు ఆంధ్ర మంత్రివర్గంలోవున్న విశ్వనాథంగారు, తిమ్మారెడ్డి వగైరా ప్రభృతులంతా - [illegible], ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణి, ప్రజలచే కాంగ్రెసుకున్న భయాన్ని తీవ్రంగా నిరసించినవారే. అందుచేత ఆ పెద్ద మనుష్యుల ఆనాటి సుభాషితాలను పేరుపేరున కమ్యూనిస్టు సభ్యులు ఎత్తిచూపారు.

శ్లేష్మంలో పడిన యీగల్లాగా మంత్రివర్యులు తాము వయోజన ఓటింగుకు వ్యతిరేకులం కామని ఎంత గింజుకున్నా లాభంలేకపోయింది. [illegible] మిత్రులే [illegible] అయింది. వృద్ధకేసరికి "ఆ అంతటివాడు చెప్పినమ్మకేమని" కోరం వచ్చేసింది. వరుసబెట్టి జిల్లా బోర్డులలో అవకతవకలు జరిగాయని చెప్పడం మొదలెట్టారు. తదనంతరం అన్నీ కాంగ్రెసు పార్టీవాళ్ళు చేసినవే [illegible] పంతులుగారు [illegible] పోయారు. "అలాంటి జిల్లాబోర్డులంటే ప్రేమ ఎప్పుడు పుట్టుకొచ్చింది?" అని ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు.

"మీరు ఎప్పుడు కాంగ్రెసులో చేరారో అప్పుడు వచ్చింది!" అని ప్రతిపక్ష నాయకుడు నాగిరెడ్డిగారు తిరుగుబాణం వేశారు. మంత్రి తిమ్మారెడ్డిగారు [illegible] మిత్రుల, "ఇప్పుడు జిల్లాబోర్డుల అవసరంలేదు. ఇదివరకు [illegible]" దాని సెలవిచ్చారు.

తెలిసో, తెలియకనో మంత్రిగారు లోగుట్టును బయటపెట్టుకున్నారు. ఒకప్పుడు జిల్లాబోర్డులు తమ పార్టీ పెత్తనం చెలాయించడానికి వినియోగించుతాయని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు వాటికి ఎన్నికలు జరిపితే ఆంధ్ర ప్రజలు తమకు [illegible] చేస్తారని తెలిసిపోయింది కాబట్టి జిల్లాబోర్డుల అవసరం తీసిపోయిందంటారు. ఒకసారైనా నిజం చెప్పారు తిమ్మయ్యగారూ అభివందనాలు!

అలాగే భారత రిపబ్లిక్ రాజ్యాంగంలో అనాలోచితంగా కాంగ్రెసు ప్రభువులు వయోజన ఓటింగు యిచ్చివేశారు. "కృతఘ్ను"లయిన ఆంధ్ర ప్రజలు ఆవోట్లు తిరిగి కాంగ్రెసు ప్రభువు నెత్తిమీదనే కొడతారనే నమ్మకం లేకుండా పోయింది! కాబట్టి వయోజన ఓటింగు రద్దు చేయాలంటారు కామోసు! మిస్టర్ పెదిరెడ్డి తిమ్మారెడ్డిగారూ! అదేనా కాంగ్రెసు మార్కు-ప్రజాస్వామ్యం!!

◆ ◆ ◆

ఏమైనా ప్రకాశంగారి ప్రభుత్వానికి దినదిన గండంగావుంది. జిల్లాబోర్డుల సవరణబిల్లు స్పీకర కాస్టింగ్ ఓటుతో గండంగడచి బయటపడింది. ప్రతిపక్షంవారు నలుగురు లేకపోయివుంటే యీ ప్రమాదంలో పడతామని మంత్రులు వూహించలేదు. సైంధవుడిలా ఆయన సాయపడకపోతే ఏమైపోయేదో?

26 వ తేదీన ఆంధ్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఆంధ్ర హైకోర్టును విశాఖలో పెట్టాలని ప్రతిపాదించారు. ఆంధ్రజాతి శ్రేయస్సును ఏమాత్రం గమనించకుండా, ప్రజాభిప్రాయాన్ని కృశీకరించి రాజధానిని మూలమూలకు పట్టుకుపోయిన ప్రబుద్ధులు, హైకోర్టును మరో మూలకు తీసుకుపోవడంలో ఆశ్చర్యంలేదు. చరిత్ర మరోసారి పునరావృతమవుతున్నట్లనిపిస్తోంది.

ఢిల్లీలో తాము శ్రీబాగ్ ప్యాక్టును గౌరవించుతామని చెప్పారనే కాంగ్రెసు వన్నెయ్యల గుట్టు బద్దలవుతోంది. శ్రీబాగ్ ప్యాక్టులో విశ్వవిద్యాలయం, రాజధాని, హైకోర్టు వేర్వేరు ప్రాంతాలలో వుండాలని స్పష్టంగా వుంది. విశ్వవిద్యాలయం విశాఖలోను, రాజధాని రాయలసీమలోను (కర్నూలులో) ఇదివరకే ఏర్పరచారు; కాబట్టి హైకోర్టును సెంట్రల్ జిల్లాలలో స్థాపించాల్సివుంటుంది. మంత్రివర్యులకు శ్రీబాగ్ ప్యాక్టుయెడల అలాంటి గౌరవమర్యాద లేనిమాట [illegible] పంతులుగారి ప్రతిపాదన రుజువుచేస్తూంది.

కేవలం ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టడానికి మాత్రమే రాజధాని సమస్యవచ్చినపుడు శ్రీబాగ్ ప్యాక్టును వుపయోగించుకున్నారు. అలాగే ప్రాంతీయ వైషమ్యాలు రెచ్చగొట్టడానికే నేడు విశాఖ ప్రతిపాదనను తెచ్చారు. సెంట్రల్ జిల్లాలలో కాంగ్రెసు పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది గనుక రెండు కొసలవున్న జిల్లాల ప్రజలను మభ్యపరచి కొంతకాలం [illegible] ఆశించుకున్నారు. కాని ఎండమావులకోసం ఎగబడితే దాహం తీరదు. దారి తప్పుతుంది. అలాగే జాతీయ శ్రేయస్సును విస్మరించి ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే వారందరికి పట్టినగతే కాంగ్రెసు ప్రభువులకూ పడుతుంది.

◆ ◆ ◆

నాగార్జునకొండ ప్రాజెక్టు పరిశీలనకు కేంద్ర జలాధారాల కమీషన్ అధ్యక్షులు కన్వార్ సేన్ వచ్చారు. ఆనకట్ట నిర్మాణానికి సూచించబడిన వివిధ స్థలాలను చూస్తున్నారు.

గత రెండేళ్ళుగా కమిషన్లు వేయడం ఆ రిపోర్టులను కాంగ్రెసు ప్రభువులు బుట్టదాఖలు చేయడం జరిగిపోతూంది. ఇంతవరకు కృష్ణా ప్రాజెక్టు ఏదీ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడలేదు.

ఆ మధ్య మద్రాసులో ఆంధ్ర-హైదరాబాద్ ప్రభుత్వాల మధ్య నందికొండ డాము ఎత్తువిషయంలో విభేదాలున్నాయనే వార్తలు వచ్చాయి. ఆఖరికి డాము ఎత్తు 560 అడుగులు ఎత్తుంచాలని రెండు ప్రభుత్వాలూ అంగీకరించాయనీ, దాని ప్రకారం నందిగామ తాలూకా ఆయకట్టు క్రిందకు రాదనీ కూడ స్పష్టంగా తెలిసింది.

కాని హైదరాబాద్ ఇంజనీర్లు డాము ఎత్తు 690 అడుగులు వుంచడానికి తమకెట్టి అభ్యంతరంలేదనీ, 610 వరకు పెంచవచ్చనీ రైతుసంఘ ప్రతినిధులతో ఒకవైపున చెబుతున్నారు. నందికొండ ప్రాజెక్టును వెనక పెట్టి తమ గ్రామాలను ముంపు గురిచేస్తూ, [illegible] ఇతర ప్రాజెక్టులను ముందుగా నిర్మించాలని ఆంధ్ర ప్రభుత్వం పట్టుబడుతూంటేనే, అందుకే కాలయాపన చేస్తున్నామని హైదరాబాద్ ఇంజనీర్లు చెబుతున్నారు.

మరోవైపు సంజీవరెడ్డిగారు తాము 690 అడుగుల ఎత్తున నందికొండ డామును నిర్మించడానికి, నందిగామ తాలూకాను ఆయకట్టులో చేర్చడానికి సుముఖులని అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. రోజుకొక తీరుగా మాట్లాడే కాంగ్రెసు ప్రభువుల మాటలు నమ్మేదెలా? కమీషన్ల తతంగం పూర్తిచేసి ప్రాజెక్టు పని ప్రారంభించినపుడుగాని విశ్వసించజాలం. ఈలోగా ఏదోవిధమైన [illegible] గుర్తించుకుంటాం!

"వచ్చే నెలలో 2 వేలమంది కమ్యూనిస్టుల్ని చంపితే పీడవదిలి పోయేది" అని ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు రాయలసీమ ప్రజాపరిషత్తులో ఉపన్యసిస్తూ సెలవిచ్చారు.

ఇలాంటి మహోన్మత్త ప్రలాపాలకు రాజకీయ వ్యాఖ్యానం అనవసరం. అట్టి ప్రబుద్ధులు పిచ్చాసుపత్రిలో వైద్యం అంతమొందాలిసి వస్తుంది. లేకా ముస్సోలినీవలె ప్రజా శత్రువులుగా కాలగర్భంలో కలిసి పోవలసివస్తుంది. ఆగస్టు స్వరాజ్యం తర్వాత కమ్యూనిస్టులను హతమార్చాలనే దుర్బుద్ధితో బయలుదేరే సంజీవరెడ్డిగారి పార్టీ ప్రజలకు దూరమయింది. ఇప్పటికీ గుణపాఠం నేర్చుకోక పోతే......... మూడుకోట్లాంధ్రులలో ఒక్కడైనను వారి మొరాలకించడు. తస్మాత్ జాగ్రత్త!!

"కిశోర్"

మున్సిపల్ అధ్యక్షునిగా పి.డి.యఫ్. అభ్యర్థి ఎన్నిక

యిల్లెందు పట్టణంలో

యిల్లెందు, ఫిబ్రవరి 20

ఖమ్మం జిల్లా యిల్లెందు పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు జరిగిన 8 నెలలకు మొన్న 18 వ తేదీన అధ్యక్షుని ఎన్నికలో పి. డి. యఫ్. అభ్యర్థి గెల్పొందారు.

ఈ ఎన్నికలకు మొత్తం 20 మంది సభ్యులకు 19 మంది హాజరైయ్యారు. ఎన్నికలో యిద్దరు సభ్యులు తటస్థంగా ఉన్నారు. ఒక ఓటు మురిగి పోయింది.

అందుచేత పి. డి. యఫ్ అభ్యర్థి శ్రీ కస్తూరి లక్ష్మీనరసింహం గారికి 8, కాంగ్రెసు అభ్యర్థికి 8 ఓట్లు వచ్చాయి. అందుపై వేసిన లాటరీలో శ్రీ లక్ష్మీనరసింహంగారు గెల్పొందారు.

ఉపాధ్యక్షునిగా కూడా పి. డి. యఫ్. అభ్యర్థి

ఇల్లెందు, ఫిబ్రవరి 24

ఇల్లెందు మున్సిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుని ఎన్నిక నిన్న జరిగిన సందర్భంలో పి. డి. యఫ్ అభ్యర్థి శ్రీ రాయి కిషన్‌లాల్ గారు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు. అపజయ భయంతో కాంగ్రెసు వారు ఈ పోటీకికూడా నిలబడలేదు.

కాశ్మీర్ రాజ్యాంగసభ నిర్ణయాలు-5

పౌరసత్వహక్కులు: సుప్రీంకోర్టు అధికారాలు

[శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య]

1952 లో జరిగిన ఢిల్లీ ఒడంబడిక ప్రకారం కాశ్మీర్ ప్రతినిధివర్గం సివిల్ [illegible] తగాదాల్లో సుప్రీంకోర్టుకు అంతర్గతసర్వోన్నతాధికార మివ్వడానికి అంగీకరించారు. రాష్ట్రాలమధ్య వచ్చే తగాదాలు, ప్రాథమిక హక్కుల విషయంలో రాజ్యాంగసభ తన సూచనలను తెలియజేసింది. సుప్రీంకోర్టు అధికారం కాశ్మీర్‌కుకూడా విస్తరించబడ్డంవల్ల పౌరుల హక్కులకు అదనపు గ్యారంటీ లభిస్తోంది. అందుచేత ప్రజా స్వాతంత్ర్యవాదులు దీన్ని ఆహ్వానిస్తారు.

అయితే, ప్రాథమిక హక్కులను అమలు జరిపే విషయంలో, ముఖ్యంగా వాక్సభా పత్రికా స్వాతంత్ర్యానికి సంబంధించిన 19 వ సూత్రాన్ని సవరించడంలో కాశ్మీర్ ప్రభుత్వం భారత రాజ్యాంగ చట్టంలోని నిబంధన అన్నిటినీ యథాతథంగా అంగీకరించింది.

సబబైన నిబంధనలు

"సబబైన నిబంధనలు" అంటే కాశ్మీర్ శాసనసభ "అయిదేళ్లవరకు సబబైనవని" భావించే నిబంధనలని నిర్వచించబడి నప్పటికీ, ఆ నిబంధనలన్నిటినీ ప్రాథమిక హక్కులలో భాగంగా కాశ్మీర్ రాజ్యాంగసభ చేర్చకోవడం సమర్థనీయంకాదు. నిజం చెప్పవలసివస్తే, అలా చేర్చడంవల్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతుంది. ఎందుచేతనంటే, రాష్ట్రశాసనసభ విధించిన ఈ నిబంధనలన్నీ సబబైనవో కావో సుప్రీంకోర్టు సహితం నిర్ణయించడానికి అధికారంలేదు.

ప్రజల ప్రాథమిక హక్కులపై విధింపబడిన యీ నిబంధనలు తొలగించాలని భారతదేశంలోని ప్రజాతంత్ర వాదులు ఆందోళన చేస్తున్నారు. ప్రజాభద్రత కోసంగాని, విదేశరాజ్యాలతో స్నేహసంబంధాలుంచుకోడానికిగాని వాక్సభా పత్రికా స్వాతంత్ర్యం మీద యిలాంటి నిబంధనలు విధించవలసిన అవసరంలేదు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాలు చేసే అధికారం

ఇదేవిధంగా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాలను తయారుచేసే అధికారం భారత పార్లమెంటుకు గాక కాశ్మీర్ శాసనసభకే యివ్వబడినప్పటికీ, డిటెన్షన్‌ను గురించి రాజ్యాంగ చట్టంలోని 22వ నిబంధనను ఉన్నదున్నట్లు చేర్చుకోవలసిందిగాదు.

కాశ్మీర్ రాష్ట్రంలో నేడున్న ప్రత్యేక పరిస్థితి ప్రజాతంత్ర వాదులందరికీ తెలుసు. ఒకవైపు కాశ్మీర్ సరిహద్దులు విదేశీ దురాక్రమణ అనే ప్రమాదానికి గురవుతూ విదేశీ ఏజంట్లు కల్లోలం కలిగించడానికి ప్రయత్నిస్తుంటే, మరోవైపు ప్రజాపరిషత్తువంటి అభివృద్ధి నిరోధక మతతత్వ సంస్థల ఆందోళన, విచ్ఛిన్నకర చర్యలు ప్రమాద పరిస్థితుల్ని తెచ్చిపెట్టవచ్చు.

కాని యీ అసాధారణ పరిస్థితి నెదుర్కోడానికి కాశ్మీర్ శాసనసభ రాష్ట్ర భద్రతకోసం అయిదేళ్లవరకు గాని అత్యవసర పరిస్థితి ఉన్నంతవరకు గాని పై స్వాతంత్ర్యాలను హద్దుల్లో పెట్టే చట్టాలు తయారుచేసుకోవచ్చునని ఉంటే సరిపోయేది.

కాని వీటిని రాజ్యాంగచట్టంలో సాధారణ విషయాలుగా చేర్చడం విచారించదగిన విషయం. కాశ్మీర్‌లోని ప్రజాతంత్ర వాదులు వీటిని తగు విధంగా సవరించబడేటట్లు చూడాలి.

ప్రజాతంత్ర వాదుల బాధ్యతలు

పైన సూచించిన కొన్ని లోపాలు యీ నిర్ణయాల్లో ఉన్నప్పటికీ, మొత్తంమీద అవి కాశ్మీర్ [illegible] ప్రజలకు గొప్ప విజయాలని చెప్పాలి.

ఇతర రాష్ట్రాల పరిస్థితితో వీటిని పోల్చిచూస్తే ఈ విషయం స్పష్టమవుతుంది.

కాశ్మీర్ ప్రజాతంత్రవాదులు వీటిని ఉపయోగించుకొని, ప్రజాతంత్రయుతమయిన రాజ్యాంగ చట్టంకొరకు కృషి చేస్తూ ఆర్థిక, సాంఘిక హక్కులప్రణాళికలపై ప్రజల్ని సమీకరించడం ఎంతో అవసరం.

ప్రజాసామాన్యంయొక్క ఆర్థిక స్థితిని వారెంతసఫలప్రదంగా చక్కపరిస్తే అంత బలప్రదంగా ప్రజల్ని బ్రిటిష్-అమెరికన్ ఏజంట్ల కుట్రలకు వ్యతిరేకంగా సమీకరించగల్గుతారు. కాశ్మీర్ ప్రజలకూ - మిగతా భారతదేశంలోని ప్రజలకూ మధ్య స్నేహసంబంధాన్ని అంత ఎక్కువగా పెంపొందించగల్గుతారు.

శపథం

మిగతా భారతదేశంలోని ప్రజాతంత్ర వాదులమైన మేము అభివృద్ధి నిరోధక మతతత్వవాదుల చర్యలను మొగ్గలో తుంచివేయడానికి శాయశక్తులా ప్రయత్నిస్తామని శపథంచేస్తున్నాం. భారత ప్రభుత్వం కాశ్మీర్ ప్రజల్ని [illegible], వారి అభివృద్ధికి ధనసహాయం నిరాకరించకుండా చూడ్డానికి మాశక్తినంతటినీ వినియోగిస్తాం. భారతదేశంలోని మిగతా రాష్ట్రాలలోకూడ యిలాంటి ప్రజాతంత్రయుత రాజ్యాంగ చట్టాలకోసం కృషి సల్పుతాం.

భారత - పాకిస్తాన్ దేశాల మధ్య ఐక్యత

కాశ్మీర్ ప్రజలకు, మిగతా భారతదేశంలోని ప్రజలకు మధ్య ఏర్పడు యిలాంటి ఐక్యత భారత పాకిస్తాన్ ప్రజల మధ్య అభేద్యమైన స్నేహసంబంధాలేర్పడ్డానికి దోహదమిస్తుంది; ఉభయదేశాల్లో బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసే కుట్రలను భగ్నంచేస్తుంది. ఉభయదేశాల ప్రజల్ని విభజించి బానిసత్వంలో ఉంచడానికి, సోవియట్ యూనియన్, చైనా ప్రజారిపబ్లిక్‌లపై వారు జరుప తలపెడుతున్న నూతన ప్రపంచ యుద్ధంలో భారత-పాకిస్తాన్ దేశాలను యుద్ధస్థావరాలుగా ఉపయోగించుకోడానికి జరిగే కుట్రలను యిలాంటి ఐక్యతే భగ్నంచేయగల్గుతుంది.

(సమాప్తం)

ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టేందుకు మరొక కుట్ర!

హైకోర్టు తీర్మానంపై ఆంధ్ర శాసనసభలో పలువురు ప్రతిపక్షసభ్యుల తీవ్రవిమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, ఫిబ్రవరి 26

గతంలో రాజధాని సమస్యపై కాంగ్రెసు మంత్రులు ప్రజల్లో కావలసినన్ని చీలికలు కల్పించారని, ఇప్పుడీ హైకోర్టు విషయంలోకూడా మరిన్ని చీలికలు కల్పించడానికి ప్రయత్నిస్తున్నారని నేడు ఆంధ్రశాసన సభలో హైకోర్టు తీర్మానంపై ప్రసంగిస్తూ పలువురు సభ్యులు విమర్శించారు.

ప్రకాశం పంతులుగారి తీర్మానానికి సవరణలు ప్రతిపాదించిన మీదట ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ పూసపాటి విజయరామ గజపతిరాజు చర్చను ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రకాశంగారు ఏ కారణాలతో హైకోర్టును విశాఖలో నెలకొల్ప తలపెట్టుకున్నారో తెలియచేయక పోవడం ఆశ్చర్యకరంగా వుందని ఆయన అన్నారు. చర్చకు జవాబు చెప్పేటప్పుడైనా ముఖ్యమంత్రి ఆకారణాలను విపులంగా వివరిస్తారని ఆశిస్తున్నామన్నారు.

ఆయన యింకా ఇలా అన్నారు: నా వుద్దేశంలో యీ ప్రభుత్వానికి ఒక సిద్ధాంతం అంటూ యేమీ లేదు. రాష్ట్ర అవతరణకు ముందు ఆంధ్ర ప్రజానీకం రాజధానిని మధ్యస్థ ప్రదేశంలో నెలకొల్పాలని వాంఛించింది.

యూనివర్సిటీ వున్న విశాఖలో హైకోర్టు ప్రతిపాదనద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీబాగ్ ఒడంబడికనే చించివేసింది. చిత్తూరు జిల్లావారు హైకోర్టు వెళ్ళాలంటే 600 మైళ్ళు 3 రోజులు ప్రయాణం చేయాల్సి వుంటుంది. రాజధాని సమస్యపై యెలా ప్రాంతీయ దురభిమానం రెచ్చగొట్టారో హైకోర్టు సమస్యపై కూడా అలాగే చేస్తున్నారు.

ప్రజలు సహించరు!

తర్వాత కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తమ్మిన పోతరాజుగారు ప్రసంగించుతూ ఆంధ్రప్రజలలో అనైక్యత, చీలికలు కల్పించి తద్వారా బ్రతకాలనిచూస్తున్న ఆంధ్రప్రభుత్వ పక్షాన్ని నిశితంగా విమర్శించారు. ఆయనిలా అన్నారు:

గతంలో ముఖ్యపట్టణం సమస్య మీదనే కాంగ్రెసు మంత్రులు కావలసినన్ని చీలికలు కల్పించి, వాతావరణం విషపూరితం చేశారు. యిప్పుడు హైకోర్టు విషయంలో కూడా మరింత నగ్నంగా చీలికలు రెచ్చగొడుతున్నారు.

విశాఖ శాసన సభ్యులను చీల్చి, రెండు మూడువోట్లు సంపాదించి ఆ స్వల్ప మెజారిటీతో పబ్బం గడుపుకోవాలని ప్రభుత్వమన్నాగం. కాని యిది కొనసాగదు. ప్రభుత్వం చేస్తున్న యీ తప్పుడుపనులనుంచి వెనక్కు గొట్టాలి.

మీమంత్రివర్గం బ్రతుకుకోసం జాతి మొత్తానికి నష్టదాయకమైన నిర్ణయాలు చేస్తే ప్రజలు సహించరు. మీరు శ్రీబాగ్ పేరు ఉచ్చరించే నైతిక బలం కోల్పోయారు. శ్రీబాగ్ ఒడంబడికను మీరే బహిరంగంగా కాలదన్నారు.

మీ ప్రభుత్వం రాయలసీమాభివృద్ధికి ఆంధ్ర ప్రజల అభ్యున్నతికి యేనాడో తిలోదకాలిచ్చింది. మీ నగ్న స్వరూపాన్ని ప్రజలు గుర్తించారు.

తరువాత లోక్‌పార్టీనుండి బహిష్కరించబడిన శ్రీ నీలాద్రిరావు ప్రసంగిస్తూ విశాఖలో వాతావరణం బాగుంటుంటనీ, భవనాలున్నాయనీ అన్నారు. "నేను 650 మైళ్ళనుండి అసెంబ్లీకి ఇచ్చటకు వస్తున్నాను. కర్నూలు మిత్రులు విశాఖకు యెందుకు రాలేరు?" అని ఆయన ప్రశ్నించారు.

రాజకీయ కుట్ర

తరువాత కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కరణం రంగారావుగారిలా ప్రసంగించారు.

హైకోర్టును విశాఖకు కొనిపోయి ఇంకా చీలికలు తెద్దామనుకుంటున్నారు. శ్రీ విశ్వనాథంగారు ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టేందుకు ఈ కుట్ర పన్నారు. ఇది రాజకీయ కుట్ర.

ఈ ప్రభుత్వం తమ మనుగడకోసం సంకుచిత తత్వాలు, ప్రాంతీయ దురభిమానాలపై ఆధారపడుతోంది.

అనంతరం శ్రీ పి. వి. శివయ్య (కమ్యూనిస్టు) మాట్లాడుతూ ముఖ్యమంత్రి, విశాఖ ప్రతిపాదన ఆశ్చర్యకరంగా వుందన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"శ్రీబాగ్ ఒడంబడిక ప్రజలది కాదు. శంకరరెడ్డి లాంటివారు వారి స్వార్థంకోసం [illegible] యీ ఒడంబడిక చేసుకున్నారు.

గాని రాయలసీమ ప్రజలు చైతన్యవంతులు కాకపోలేదు. తమకు వాస్తవంగా కావలసిన దేమిటో తెలుసుకున్నారు.

గతంలో రాజధాని సమస్యపై దుమారం రేగింది. దానికి ప్రతిపక్షం వారు ఏ మాత్రం బాధ్యులు కారు. తిరిగి హైకోర్టు విషయంలో కూడా [illegible] తున్నారు.

తెలుగుదేశం నాలుగు చెరగులను కలిసే ప్రదేశం-గుంటూరులో హైకోర్టు వుండడం అవసరం. ఫైళ్ళు తిరగవేసి చూచినా ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని 25 జిల్లాల్లోను, ఒక్క గుంటూరుజిల్లానుండే హైకోర్టుకు మొత్తం కేసులలో 26% వచ్చేవి."

గుంటూరులో సౌకర్యాలు

అనంతరం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రసంగించుతూ శ్రీబాగ్ ఒడంబడికను త్రోసిరాజని కాంగ్రెసు మంత్రులు విశాఖ, రాయలసీమ సభ్యులను రెచ్చగొట్టి హైకోర్టు - రాజధానులనుగురించి [illegible] న్నారు.

వాంఛూ కూడా హైకోర్టు గుంటూరులోనే వుండాలన్నారని చెబుతూ వాంఛూ నివేదిక భాగాలను చదివివినిపించారు.

కేసులను బట్టి చూచినా గుంటూరు నుండి వచ్చే కేసులే హెచ్చు అని ఆయన లెక్కలు చదివారు. గుంటూరు మధ్యస్థంగా వుందనీ, భవనాల కొరత లేదనీ, పట్టాభిపురంలో వసతిసౌకర్యం కల్పించవచ్చనీ అన్నారు.

ఆ తర్వాత శ్రీ బి. కృష్ణమూర్తిరావు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ అధికార తీర్మానాన్ని సమర్థించారు.

ఇందులో శ్రీబాగు ప్రశక్తిలేదని, కర్నూలు హైదరాబాదుకు దగ్గరగా వుంది కాబట్టి దాన్ని రాజధానిని చేశారు కాని శ్రీబాగు ఒడంబడికను పురస్కరించుకొని కాదని వాదించారు.

శ్రీ కె. వి. వేమారెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ విశాఖ రాయలసీమకు 600 మైళ్ళలో వుందనీ, అధిక వ్యయ ప్రయాసలకు ప్రజలు గురవుతారని అన్నారు. అందువలన రాయలసీమకు ఒక డివిజన్ బెంచి ఏర్పరచాలని, అది అనంతపురంలో నెలకొల్పాలనీ అన్నారు.

శ్రీ జి. నాగభూషణం, జి. రామబ్రహ్మంగారలు (కాంగ్రెసు) తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడిన పిదప సభ రేపు 3 గంటలకు వాయిదాపడింది.

ఆంధ్ర హైకోర్టు

సవరణల వివరాలు

కర్నూలు, ఫిబ్రవరి 27

ప్రత్యేకాంధ్ర హైకోర్టును 1954 జూన్ 26వ తేదీలోగా విశాఖపట్నంలో నెలకొల్పాలని ముఖ్యమంత్రి ప్రకాశంగారు ప్రతిపాదించిన అధికార తీర్మానానికి [illegible] సవరణలు వచ్చాయి.

ఇందులో స్థలం మార్పును సూచించేవి కొన్ని, [illegible] కొన్ని, స్థలనిర్ణయం చేస్తూ ఆ స్థలం తాత్కాలికం మాత్రమేనని [illegible] సవరణలు మూడు వున్నాయి.

కాలనిర్ణయం

కాలనిర్ణయంలో మార్పు సూచిస్తూ ప్రకాశంపంతులుగారి [illegible] కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కరణం రంగారావుగారొకటి సవరణ తెచ్చారు. ప్రకాశంగారి సవరణ 1954 జూలై 26వ తేదీలోగా అని వుంది. కరణం రంగారావుగారి సవరణ 1954 మే ఒకటవ తేదీలోగా అని వుంది.

స్థలనిర్ణయం

స్థలనిర్ణయాన్ని సూచించే 9 సవరణలలో నాలుగు సవరణలు హైకోర్టును గుంటూరులో నెలకొల్పాలని సూచిస్తున్నాయి. వాటిని శ్రీ తరిమెల నాగిరెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, నడింపల్లి నరసింహారావు, కరణం రంగారావుగార్లు ప్రతిపాదించారు.

శాశ్వత ఆంధ్రరాజధాని సమస్య నిర్ణయం అయ్యేవరకు హైకోర్టును తాత్కాలికంగా గుంటూరులో నెలకొల్పాలని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కరణం రంగారావుగార్లు సవరణలు పెట్టారు.

హైకోర్టును విశాఖలో తాత్కాలికంగా మాత్రమే నెలకొల్పాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు సవరణ తెచ్చారు. హైకోర్టు స్థానం "గుంటూరు విజయవాడల్లో" అని, కర్నూలులో అని స్థలనిర్దేశం చేస్తూ ఆయనే మరో రెండు సవరణలు కూడా తెచ్చారు. అందరికన్నా ఎక్కువ సవరణలు అంటే మొత్తం 11 లోనూ 4 సవరణలు ప్రతిపాదించినవారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారే.

(వి. వి)

మద్య నిషేధ చట్టం రద్దుచేయకపోతే సత్యాగ్రహం

లోక్‌పార్టీ తీర్మానం

కర్నూలు, ఫిబ్రవరి 25

ఆంధ్ర ప్రభుత్వం గనుక మద్య నిషేధాన్ని రద్దుచెయ్యని పక్షంలో రాష్ట్రమంతటా కల్లుగీత పనివారల శాంతియుత సత్యాగ్రహాన్ని నడపాలని నిన్నరాత్రి యిక్కడ సమావేశమైన ఆంధ్ర కృషికార్ లోక్‌పార్టీ కార్యవర్గ సభ్యుల శాసనసభ్యుల సంయుక్త సమావేశం తీర్మానించింది. సత్యాగ్రహం నడిపేందుకు పార్టీ నాయకుడైన శ్రీ గౌతు లచ్చన్నగారికి అధికార మివ్వబడింది.

మద్యనిషేధాన్ని వెంటనే రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ పై సంయుక్త సమావేశం తీర్మానించింది. తీర్మానంలో యింకా యిలా పేర్కొనబడింది: మద్యనిషేధం పూర్తిగా విఫలమైందన్న రామమూర్తి సంఘం అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాము. కాని సారాయి అమ్మకానికి లైసెన్సింగు పద్ధతి ప్రవేశపెట్టాలన్న రామమూర్తి సంఘం సిఫార్సు ఆచరణలో ఎంతవరకు సాధ్యమౌతుందనేది అనుమానస్పదమైన విషయం. 20 లక్షల గీతపనివారల నిరుద్యోగానికి కారణమైన మద్యనిషేధాన్ని వెంటనే రద్దు చెయ్యాలని తీర్మానంలో కోరబడింది.

నూతన విద్యావిధానం

నూతన ప్రాథమిక విద్యావిధానం విషయంలో [illegible] ఇప్పటికే ప్రబలంగా వున్న నిరక్షరాస్యతను పెంచుతుందిగనుక ఆంధ్ర ప్రభుత్వం దాన్ని వెంటనే రద్దుచెయ్యాలని యింకో తీర్మానం చేయబడింది. నూతన ప్రాథమిక విద్యావిధానానికి అనుకూలమైన రిపోర్టులు యివ్వవలసిందిగా ఇన్‌స్పెక్టర్లు ప్రాథమికోపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారని లోక్‌పార్టీ తీర్మానంలో విమర్శించింది.

కౌలుదార్ల తొలగింపును నిలుపుదల చేస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఒక చట్టం చేయాలని యింకో తీర్మానం చేయబడింది. మరో తీర్మానంలో ప్రభుత్వం శివాయిజమా భూములను, బంజర్లను స్వాధీనం చేసుకుని భూములు లేని వారికి పంచాలనీ, ఆ భూములను సాగులోకి తెచ్చేందుకు, [illegible] లోక్‌పార్టీ సమావేశం కోరింది.

1954 ఫిబ్రవరి 28 ఆదివారం
విజయ సంవత్సరం
మాఘ బహుళ
దశమి ప. 2-19
మూల ఈ. 9-17

అమెరికాలో పోలిష్ ఉపరాయబార కార్యాలయాలు మూసివేయవలసిందిగా అమెరికా కోరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 25

న్యూయార్కు, చికాగో, డిట్రాయిట్‌లలోని పోలెండ్ ఉపరాయబార కార్యాలయాలను మూసివేయవలసిందిగా అమెరికా ప్రభుత్వం కోరింది.

అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్, పోలిష్ రాయబారికి ఒక లేఖ వ్రాస్తూ ఈ కార్యాలయాలవల్ల ఉభయదేశాల మధ్య ఎట్టి ఉపయోగం ఉండదని అన్నాడు.

ఈ మూడు కార్యాలయాలను మూసివేసి, వాషింగ్టన్‌లోని రాయబార కార్యాలయాన్ని మాత్రమే వుంచాలని, పై కార్యాలయాల ఉద్యోగులను తగు కాలంలో ఉపసంహరించుకోవాలని కూడా డల్లెస్ కోరాడు.

పాక్-అమెరికా సంధికి బ్రిటన్ వత్తాసు

లండన్, ఫిబ్రవరి 25

బ్రిటిష్ ప్రభుత్వపు విదేశాంగశాఖ పాక్-అమెరికా సైనిక సహాయ ఒడంబడికకు హర్షాన్ని తెలిపింది. "మధ్యప్రాచ్యపు భద్రతను ఇది మరింత బలపరుస్తుంద"ని ఆ శాఖ ప్రతినిధి అన్నాడు. "స్వేచ్ఛాప్రపంచపురక్షణకు కామన్వెల్తులోని ఒక సోదరదేశం ఇంకా ఎక్కువగా ఉపయోగపడగల చర్యలు తీసుకుంటే, బ్రిటిష్ ప్రభుత్వం అందుకు సంతోషిస్తుంద"న్నాడతను. పాక్, అమెరికా రాయబారాలను గురించి బ్రిటిష్ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూనే వచ్చారని అన్నాడు.

పాక్-అమెరికా ఒడంబడిక విషయమై భారత ప్రభుత్వం ఆందోళన చెందడం అనవసరమని తేల్చాడు. పాకిస్తాన్ ప్రభుత్వానికిగాని, అమెరికాకుగాని ఏలాంటి దురుద్దేశాలూలేవని బ్రిటిష్ ప్రభుత్వానికి పూర్తిగా నమ్మకం కుదిరిందట.

అమెరికా శాసనసభ వర్గాల ఆమోదం

అమెరికా శాసనసభలోని రిపబ్లికన్, డెమొక్రటిక్ పార్టీ వర్గాలు రెండూ కూడా పాక్-అమెరికా ఒడంబడికను పూర్తిగా ఆమోదిస్తున్నవని వార్త.

పాకిస్తాన్‌ను కలుపుకొని అమెరికా సైనికసహాయం అందజేస్తున్న దేశాల సంఖ్య ఇప్పటికి 28 కి పెరిగింది. ఈ కార్యక్రమం 1949 అక్టోబరునుండి ప్రారంభమయింది. బెల్జియం, లగ్జెంబర్గు, డెన్మార్కు, ఫ్రాన్సు, గ్రీసు, హాలెండ్, నార్వే, పోర్చుగల్, స్పెయిన్, బ్రిటన్, యుగోస్లావియా, అబిసీనియా, ఇరాన్, టర్కీ, ఇండోచైనా మూడు రాజ్యాలు, దక్షిణకొరియా, ఫార్మోజా, ఫిలిప్పీన్, సయాం, బ్రెజిల్, చిలీ, కొలంబియా, క్యూబా, డొమినికన్ రిపబ్లిక్, ఈక్వెడార్, పెరు, ఉరుగ్వే, పాకిస్తాన్ దేశాలు- ఇవీ ఆ 28 దేశాలు.

ఆంధ్రలో మద్యపాన నిషేధ సమస్య

కాంగ్రెస్ వర్కింగు కమిటీ ఏప్రిల్‌లో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

మద్యనిషేధంపై ఆంధ్ర ప్రభుత్వం నియమించిన విచారణ (రామమూర్తి) కమిటీ సూచనలను గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏప్రిల్ 3, 4 వ తేదీలలో చర్చించుతుందని తెలుస్తూంది.

షేక్ అబ్దుల్లా నుండి లేఖ

భారత ప్రభుత్వానికి రాలేదని అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

షేక్ అబ్దుల్లా భారత ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాశాడని పత్రికలలో పడిన వార్తలు అబద్ధమని భారత ప్రభుత్వం నేడు ఖండించింది. షేక్ అబ్దుల్లానుంచి, తమ ప్రభుత్వానికిగాని ప్రధాని నెహ్రూకుగాని ఎట్టి లేఖా రాలేదని ప్రభుత్వం తన ఖండనలో తెలియజేసింది.

గోదాన్

శ్రీ ప్రేమచంద్ సీరియల్ నవల

హోరీ కూతురు సోనాను కట్నం లేకుండా తన కొడుకు మథుర్‌కు చేసుకుందుకు గౌరీరాం అంగీకరించారు. హోరీ పెళ్ళి ప్రయత్నాలలో పడ్డాడు. ఇది యిలా వుండగా, అక్కడ భోలా జీవితం తారుమారైంది. కొడుకు తననూ, తన రెండవ భార్యనూ యింటి నుంచి వెళ్ళగొట్టేడు. జమీందారు ఉద్యోగి నోఖేరాం వాళ్ళకి ఆశ్రయ మిచ్చాడు, భోలా భార్య నోహరి పడుచుపిల్ల. నోఖేరాం మనస్సు చలించింది. నోహరిని గురించి ఊళ్ళో వాళ్ళందరూ గుసగుసలాడుతున్నారు. నోహరిని చూసి ఊళ్ళోమోతుబరి పటేశ్వరీలాల్ బుద్ధి గడ్డి తిన్నది.

20

ఒకనాడు పటేశ్వరీలాల్ గారి బుద్ధి గూడా గడ్డి తిన్నది. [illegible] తోటలో [illegible] నోహరిని [illegible] "యేమండోయ్ [illegible]! [illegible] తీసుకుని [illegible]" అని కేకేశాడు.

తనని గిలి పెడుతున్నాడనుకొంది నోహరి. ఈ మధ్య ఆవిడకి కొత్త గర్వం గూడా వొచ్చింది. అంతకు ముందు తను జమీందారీ అసామీ వాళ్ళని, గౌండ్లని, [illegible] గర్వం వుండే మనిషికి [illegible] దేవాలూ యెక్కువగానే వుంటా [illegible] ఒకటికి పదిసార్లు [illegible] నాతంటి యాది అట్లా ఎవ్వతా వొందుకు? నన్ను చూసి అందరు అట్లా కళ్ళల్లో నిప్పులు పోసుకుంటా రెందుకు? నేనెవర్నీ యేమీ ఇవ్వమని అడుక్కోలేదే. గ్రామంలోకి వచ్చిం తర్వాత, ఎవరికీ తెలియని రహస్యాలు గూడా నోహరికి తెలిసినచిన్నై. ఈ పటేశ్వరీలాల్ సంగతి కూడా తెలుసు; [illegible] తననూ చూసి. [illegible] తాను పెద్ద [illegible]? నోహరి అదే బీద; తక్కువ కులం. అందుచేత అందరూ తేలిక చేస్తారు. అవుచేలో మేస్తూంటే దూడ కట్టున మేస్తుందా? పటేశ్వరీలాల్ కొడుకు సిలియా ఇంటి చుట్టూ చక్కర్లు కొట్టలా? అంటరాని ఆడ వాళ్ళ కొంగులు పట్టుకు తిరుగుతూం టాడు; పైగ మాది అగ్రజాతి అంటూ కబుర్లు చెబుతారు!

"[illegible] బాటూ! ఆళ్ళ నోళ్లూ ఈళ్ల నోళ్లు కొట్టుకుతినే వాడివిగా మా మామిడికాయ లివ్వా ల్చావుగాని యింకోసారి నా జోలి కొచ్చావంటే బాగా వుండదు; ఇప్పుడే చెబుతున్నా!" అన్నది నోహరి అక్కడే నిలబడి.

ఓహో! గొల్లదాన్కూడా యింత గర్వం ఐతే యెట్లా బ్రతికేది. నోఖేరాంని వలలో వేసుకుంది; దేశమంతా యేలుతున్నట్టు మాట్లాడుతూంది. "మా నిక్కు చూపిస్తున్నావే. యింకెక [illegible] వుండనిచ్చేటట్టులేదే! మాట నోరుదగ్గర పెట్టుకుని మాట్లాడు; యింతమిడిసిపాటు పనికిరాదుగాని" అన్నాడు పటేశ్వరీలాల్.

"ఐతే నీయింటి కెవ్వరూ అడుక్కోటానికి రాలేదు?"

"నోఖేరాం గనక ఆ చావిడి నీడ యివ్వకపోతే చచ్చినట్టు అడుక్కు తినేదానివి."

నోహరికి కారం రాసుకున్న ట్లయింది. నోటికొచ్చినట్లు ప్రేలింది. నానాతిట్లూ తిట్టి, ఆ కోపం మీదనే యింటికి వెళ్ళి యింట్లో బోలీ, బొజ్జే తీసి బయటపడెయ్యటం మొదలు పెట్టింది.

ఈ విషయం నోఖేరాంకు తెలిసి గాభరాపడుతూ పరుగెత్తుకొచ్చాడు. "ఇదేమిటి, అన్నీ అట్లా బయటపడే స్తావే. ఎవరన్నా యేమైనా అన్నారా?" అనడిగాడు.

మగవాళ్ళని కనుసైగల్తో ఆడించే కళల్లో ఆరితేరిన చెయ్యి నోహరి. ఆవిడ బ్రతుకంతా ఆ కళాభ్యసనం తోనే తెల్లవారింది. నోఖేరాం చదువు కున్నవాడు. 'లా' గూడా తెలిసిన వాడు. మత గ్రంథాలు గూడ వల్లిం చటం వచ్చును. పెద్ద పెద్ద పదవుల్లో వాళ్ళతోను [illegible] మాట్లాడిన వాడు. ఐతే మాత్రమేం? ఎందుకూ పనికిరాని యీ నోహరి చేతిలో కీలు బొమ్మ అయిపోయాడు. కనుబొమలు ముడిచి, "కాని కాలం వచ్చింది; యీ గడప తొక్కాను అంతమాత్రాన మర్యాదొదిలిపెట్టుకోవా లనెక్కడుంది?" అంది నోహరి.

బ్రాహ్మడికి కోపం వచ్చింది. మీసాలు మెలివేశాడు. "నీవంక కెవడైనా కన్నెత్తి చూశాడా? చెప్పు! వాడి గుడ్లు పీకేస్తా." అన్నాడు.

నోహరి నిప్పులో నెయ్యిపోసింది. "ఆ పటేశ్వరీలాల్ యేదో వొకటంక పెట్టుకుని చాలా [illegible] లాధకా వుంటాడు. నేనేమైనా నీతి తప్పిందాన్నా, డబ్బులకోసం, [illegible] వచ్చటానికి? ఊళ్లో యింతమందుండగా [illegible] న్నారు; వాళ్ల నెవళ్లూ యేమీ అనరేం? అందరూ నా మీదే పడ తారేం?" అన్నది.

నోఖే రాంకు పిచ్చెక్కినట్లయింది. లావాటి కర్ర తీసుకొని, భుజాన పెట్టు కుని, పెనుతుపానులా పరుగెత్తాడు మామిడితోటకేసి వెళ్ళి, పటేశ్వరీలాల్ ని చూచి, "బైటికిరా, మగాడివైతే, [illegible] పాతిపెడతా [illegible] యేంచేసుకున్నావో. ఇంకెప్పుడైనా నోహరిని ఒక్కమాటన్నావా, తెలుసుకో; నీసంతువు వెళ్ళగొడ్తా. నీ పట్వారీ, గిట్వారీ పీకవతల పారే యిస్తా. అసలు నీకెంత గర్వం యెక్కు వుంచాల్సి [illegible]. ఆఁ?" అంటూ గర్జించాడు.

పటేశ్వరీలాల్, కిక్కురుమనకుండా తలవంచుకు కూర్చున్నాడు. జన్మలో జరగలేనంత అవమానం. ఒకసారి వూరవతల తాటి తోపులో పట్టు కుని యెవళ్ళోగాని చితకబాదిచారు గాని, ఆ సంగతి వూళ్ళో ప్రాకలేదు. కాని యివ్వాళ వూరంతా వింటూండగా, చూస్తూండగా జరిగింది యీ అవమానం. నిన్నగాక మొన్న వూళ్ళో అడుక్కోటానికని వచ్చిన ఆడది, యివ్వాళ వూరంతటినీ గడగడ వణికిస్తోంది. ఏకై వచ్చి, మేకై కూర్చుంది. పటేశ్వరీలాల్ అంతటి వాడు తోడు గుడిచి వూరుకున్నాడు!

నోహరి ఆ వూరికి రాణైపోయింది. ఆవిడని చూచి, రైతులు దారి తప్పు కుంటున్నారు. ఆవిడ గారిని కాస పూజించుకోగలిగితే, నోఖేరాంతో పెద్ద పెద్ద పనులు గూడా చిటికెలో చేయించుకోవచ్చునని విషయం బహిరంగ రహస్యమై పోయింది. గ్రామంలో యే చిన్న పని వచ్చినా [illegible] శిస్తు కట్టేందుకు ఆలస్యం కావాలనుకున్నా, గుడిసె వేసుకునేందుకూ దడి కట్టుకునేందుకూ [illegible] నేల కావాలనుకున్నా, నోహరిని పవరదీయ వలసిందే లేకపోతే అనుకున్న పనికాదు. చివరికి జమీందారుగారి యేజంటు గూడ, ఆవిడని చూచి, భయపడవల సిన రోజులు వచ్చినయి.

ఆవిడని ఆశ్రయించుకుని వుండటం, కంటకింపుగా వుంది భోలాకు. ఆడదాని సొమ్ము తినటం కంటే అధమం [illegible] పనిలేదని అతనభిప్రాయం. [illegible] జీతం అక్కరలేదు. ఆ డబ్బు గూడ అతని చేతిలో పడటం లేదు; నోహరే కాజేస్తుండేది. [illegible] కొనుక్కోనేందుకు గూడా కాండబ్బుండేది కాదతని చేతిలో. నోహరి మాత్రం [illegible] రంగుల బట్టలు [illegible] వస్తుండేది. ఎవర్ని చూసినా, అతని మీదనే సవారి చేసేవాళ్లే: కట్టెలు కొట్టమనీ, [illegible] తెమ్మనీ, [illegible] ఇంటికి వస్తూ [illegible] చూచి సిగ్గుతో వాళ్లు గూడా లేరు. ప్రొద్దు పడగా [illegible] అన్నం, [illegible] పుని...

ఎంతకాలమని సహిస్తాడు? పెళ్ళి, కొడుకుతో [illegible] బాధపడుతూ కాలక్షేపం చేసుకున్నాడు. ఎంతకాదనుకున్నా సొంతయింట్లో వుంటుండేదు; [illegible] పంచకంటే [illegible].

"అక్కడకొచ్చి, నే [illegible] దా కిరీటేస్తానూ?" అని రాగాలు తీసింది నోహరి.

"నిన్ను రక్షించాలంటున్నారు? నే వెళ్తానంటున్నా గాని" అన్నాడు భోలా గుండె నిబ్బరం చేసుకుని.

"ఐతే వన్నిక్కడ్రాలిపెట్టేశావా! సిగ్గున్నా లేదూ నీ మొఖానికి?"

"సిగ్గూదాలిపెట్టి చాలా రోజుల య్యిందిలే."

"ఏంచేసుకున్నావో గాని, పంచాయితీ పిలిపించి, గడ్డి పెట్టిస్తా."

అనువాదం:

[illegible]

"ఇప్పుడు మాత్రం తక్కువ గడ్డి తినిపించావంటులే. యింకా యెంత కాలం [illegible] నడుస్తున్నావు ళ్లు?"

"అబ్బో! కల్లుతాగి పగలు దిగేసి నట్టే మాట్లాడతన్నావే. యీ బెదిరింపు లకీ, గాడిపులకీ జడిసి పోతానను కున్నావా?"

భోలా గబగబా లేచి, మంచాన్ని కొంచిన కర్ర పుచ్చుకుని, బయల్దే రాడు. ఒక్క దూకు దూకి, వెళ్ళి అతని మణికట్టు లంకించుకుంది నోహరి. అంత బలంగా, బిగించి పట్టుకు నేస్స టికి, భోలా విడిపించుకోలేకపోయాడు. ఖైదీలాగా అక్కడే కూర్చోబడి పోయాడు. బ్రతికున్న రోజుల్లో భోలాగూడ ఆడవాళ్ళని అరచేతుల్లో ఆడించినవాడే. ఇవ్వాళ వంటే, [illegible] చిక్కుకుపోయాడు; బయటపడే శక్తి లేదు. గింజుకునీ, విదిలించుకునీ [illegible] యింకో పనిమందికి తెలుస్తుంది. అంతే లాభం లేమీ వుండదు. ఐనా భయమెందుకు? 'నువ్వంటే [illegible]' అని అనవచ్చుగా? పంచాయితీ అని బెదిరిస్తుందేం? 'పంచాయితీ అంటే నీకులేని భయం నాకేంటి?' అని అనగూడదూ?

కాని, యీ భావాలను మాటల్లో పెట్టేందుకు కావలసిన సాహసం లేదు అతనిలో; నోహరి యేదో గాని, అద్భుత వశీకరణ శక్తివుండి వుండాలి.

లాలా పటేశ్వరీలాల్ సామాన్యుడు కాడు; మహాపురుషుడు. పట్వారీలలో వుండే సద్గుణాలన్నీ ఆయనలో మూర్తీభవించినయి. [illegible] 'లాలా', అంటే [illegible] మిందుకున్నారే, [illegible] లేదు. ఎవరయినా ఆసామీ [illegible] కివ్వాల్సిన బాకీ చెల్లించేందుకు ఆలస్యం చేస్తే సహించలేడు. గ్రామంలో వున్న [illegible] అక్షరాలా! [illegible] అంతేకాదు [illegible] జీవితం ఎవరింత వుల్లాసంగా గడ [illegible] బహు [illegible] అందులోనూ మంగ్రూ సాహు [illegible] వెళ్ళగానే [illegible] కొచ్చింది కనుక మంగ్రూ సాహు కారు వూళ్ళో కల్లా ధనవంతుడు; ఐనా [illegible] లిగించుకోలేదు కాదు. అధికార గర్వం, పసువు ప్రతిష్ఠలకోసం, ప్రాకు లాడటం మానేశాడు. ఇల్లు గూడా పూరిపంచుకుంట కట్టుకున్నాడు. అక్కడ ఒక చిన్న తోట వేయించుకొని, తులసి ప్రతిష్ఠించుకుని, ఒక చిన్న శివ దేవాలయం గూడా కట్టి దానిని [illegible] సేవ చేస్తున్నాడు. పిల్లా జల్లా యెవరూ లేరు; అందుచేత అప్పారిక్కట గూడ తగ్గించేశాడు. చాలావరకు పూజా పునస్కారాలు చేసుకుంటూ, కాలం వెళ్ళబుచ్చుకుంటున్నాడు. చాలా మంది అసాములు అప్పలిచ్చిన [illegible], [illegible] కోర్టుకు వెళ్ళడం అన్నమాట తలవ కుండా వూరుకున్నాడు. హోరీ గూడ ఏదన్నర వరకూ బాకీ వున్నాడాయనకు; ఐనా యిప్పుడెప్పుడూ [illegible]. అంతేకాదు, [illegible] పోయింది. ఒకటి రెండు సార్లు బెదిరించాడు కాని, హోరీ పరిస్థితి చూచి, లాభం లేదను కుని వూరుకున్నాడు. ఈ సంవత్సరం హోరీ పొలం బాగా ఏపుగా వుంది; రెండు వందలైనా కొట్టొచ్చని మూస్తా దని అనుకుంటున్నారు వూళ్ళోవాళ్లం దరూ. పటేశ్వరీలాల్ మంగ్రూ సాహు కారు దగ్గరకు వెళ్ళాడు, ఇప్పుడుగనక దావా వేశామంటే నీడబ్బంతా వచ్చే ట్టుందని నచ్చచెప్పాడు. మంగ్రూసాహు కారుకి దయాదాక్షిణ్యాలు లేవు, కాని లసిరంత సోమరితనం వుంది. అందుచేత యెందుకులే యీ రభసంతా అనుకు న్నాడు. కాని పటేశ్వరీలాల్ 'నీకేం పని? [illegible] అ [illegible] నా నెత్తిమీదే వేసెయ్యి. నేను చూచుకుంటాగా, నువ్వు కచ్చేరీగ్గూడ రావద్దు' అనంటే [illegible] వాడలేక పోయాడు. కాలం గడవే అకస్మాత్తుగా [illegible] బాకీ వసూ లౌతుంది. సరే! దావా వెయ్యమని పటేశ్వరీలాల్ తో చెప్పి, ఖర్చులకు డబ్బుగూడా యిచ్చేశాడు. హోరీకి యీ గొడవే తెలియదు. దావా వేశారు; డిక్రీ పొందారు. పైరు వేలం వేసేందు కని, అమీనా వచ్చేంతవరకూ యీ సంగతి హోరీకి తెలియలేదు. వూరంతా [illegible] పొలంగట్టుమీద. హోరీ, మంగ్రూ సాహు దగ్గరికి పరిగెత్తాడు. ధనియా, పటేశ్వరీలాల్ ని, పేరుపెట్టి తిట్టడం మొదలుపెట్టింది. ఇదంతా పటేశ్వరీలాల్ కూసుపురాణమే నని, ఆవిడ బుద్ధి యిట్టే పసిగట్టేసింది. మంగ్రూ పూజామందిరంలో వుండటం చేత హోరీ కలిసికొనేందుకు వీలు లేక పోయింది. ధనియా యెన్ని తిట్లు తిట్టినా పటేశ్వరీలాల్ పని పోయేదేముంది? పైరు వందన్నరకు వేలంపాడేశారు. మంగ్రూ సాహుకారు మేనే కొట్టేశారు. ఎవ్వరూ మాట్లాడలేదు. శాస్త్రీగారు [illegible] పాడదా మనుకున్నాడు గాని, ధనియా నోటికి జడిసి వూరుకున్నాడు.

"వూళ్లోవాళ్ళు కొంపలిట్లా నిలువునా ముంచుతుంటే [illegible] పటేశ్వరీలాల్ నడిగిరారాదూ; అట్లా మంచుంటా వెందుకు?" అని హోరీ మీద కేకలేసింది ధనియా.

"నేనడగటానికి పోయినా [illegible] నువ్వు తిట్టేతిట్లు వినకపోతేగా." అన్నాడు హోరీ దీనంగా.

"తక్కువమనుషుల చేసే వాళ్ళకి తిట్టలు తగవా మరి?"

"తిట్టేతర్వాత మనంచెప్పే మాట లెదుకు వింటారుట?"

"నేను చూస్తాగా; నా చేత కట్టేబడను!"

"మిల్లువాళ్ళొచ్చి పట్టి [illegible] మత్కోలేస్తావు? నేనేం చేయగలను. [illegible] కావాలంటే కాలుగు తిట్లుతిట్టి, ఆ కాలికదురద వదిలించుకో."

"నా కడుపులో [illegible] గాని నా చేతు కోసుకెళ్తారు [illegible]?"

"ఆ! నువ్వు నేను బ్రతికుండ గానే కోసుకెళ్తారు వూరంతా ఏమైనా అనలేరు, యివ్వరా పైరు కాదు కాదే పిచ్చిదానా! మంగ్రూ సాహు కారిది."

"మంగ్రూ సాహుకారు కేంకాడా అసాంతా [illegible]?"

"ఎవర్ని చేస్తేనేం, ఇప్పుడదంతా [illegible] భర్తంగా [illegible]"

పైరంతా సాహుకారుపరమైపోయింది దాంతో పాటు మరో క్రొత్త సమస్య వచ్చిపడింది. [illegible] వచ్చింది యీ పైరును చూచే. ఇప్పుడు [illegible] పెట్టుకుని యిస్తుంది అన్నా? ఇదివరకటి బాకీయే వుంది రెండు వం దలదాకా. పైరు తీసుకుంటే, సాతబాకీ [illegible] ఇస్తారన్నడు. ఇప్పుడదేకి? లగ్నం గూడా కుదుర్చుకున్నారు; తిరిగి [illegible] మైపోయింది. ఏటవతలి పెళ్ళివా రన్ని యేర్పాట్లూ చేసే [illegible] పుతారు. వివాహం కాక తప్పదు హోరీకి [illegible] వెత్తినయి; [illegible] కోమటులు [illegible] పిలిచేద్దామ న్నంత కోపం వచ్చింది. పెళ్లి యెన్ని విధాల బ్రతిమలాడుకోవాలో అన్ని విధాలా బ్రతిమాలుకున్నాడు. ఐనా ఆ శాతిబొట్లు మనసు కరగలేదు. 'ఇలారా! నీ డబ్బు నీవుతుని. నేనెక్క డికీ పారిపోను. అంత తొందరగా చచ్చిపోనులే. పొలం వుంది, యిల్లుంది యె గొచ్చిన కొడుకున్నాడు. నీ డబ్బు కొచ్చిం భయమేమీ లేదు. నా మర్యాద కాపాడు; [illegible] ఫుణ్యం వుంటుంది' అని వేడుకున్నాడు. కాని వాళ్ళెవ్వారాన్ని, దయ సిక్కలగావుంగం చేసేందుకు దులారీ అంగీకరించలేదు. వ్యాపారానికి 'దయ' పెట్టి పూత పూస్తే అందు కేమీ అర్థముంటకం లేదు. కాని అమ్మో! 'దయ'తో వ్యాపారం చేసుపెట్టాలంటే! ముమ్మాటికి వీల్లేదు.

ఇంటికొచ్చి, "ఏంచేస్తాను?" అన్నాడు హోరీ ధనియాతో.

"నువ్వు కావాలనుకున్నట్టే అయిం ది." అని దెప్పిపొడిచింది ధనియా.

"అప్పుడంతా నాదేంటావా?" అన్నాడు హోరీ బాధపడుతూ.

"ఎవరు తప్పైతేనేం? నువ్వు కావా లనుకున్నట్టే అయ్యింది."

"పొలం తాకట్టుపెట్టే, తరవాతేం చేస్తాం?"

"[illegible], [illegible]"

కాని పట్టుకట్టు అంటే యిద్దరికీ ప్రేమే. వాళ్ళ బ్రతుకూ, గౌరవమూ అంతా ఆ కడ్డమీదనే ఆధారపడి వుంది. పొలంలేని రైతేమిరైతు? కూలివాడితో సమానం.

"మరేం చెయ్యాలంటావ్?" అన్నాడు హోరీ

"అంటానికేం వుంది? పెళ్ళివాళ్ళకి ఒక పూట అన్నం పెట్టి పంపిద్దాం. లోకం నవ్వితే నవ్వని. మనంకాదు చెప్పెద్దకం తెచ్చిగా వుంటే మనం లేంచేస్తాం?" అన్నది ధనియా.

అప్పుడే నోహరి - భోలా భార్య ఆ దారిన బయల్దేరింది. హోరీని చూచి, కొద్దిగా, 'ముసుగు' వేసింది. తనకంటే వయస్సులోనూ, హోరీ పెద్దవాడు. ధనియాకూ, నోహరికీ, పరిచయం

(మిగతా 6 వ పేజీలో)

సామ్రాజ్యవాద దేశాలలో తీవ్ర ఆర్థిక సంక్షోభం

నానాటికి పెరిగిపోతున్న అంతరంగిక స్పర్ధలు

[ఈ వ్యాసానికి ఆధారం ప్రొఫెసర్ యూజెన్ వార్గా వ్రాసిన "సామ్రాజ్యవాద శిబిరంలోని వైరుధ్యాలూ; అంతరంగిక పోరాటమూ" అనే గ్రంథం. ప్రొఫెసర్ వార్గా, సోవియటు రష్యాకు ముఖ్యమైన ఆర్థిక సలహాదారుడుగా పనిచేస్తున్నాడు. ఒక్క సోవియటు రష్యాలోనేగాక, ప్రపంచమంతటా గూడ ఈయన ఒక ప్రముఖ ఆర్థికవేత్తగా గుర్తింపబడ్డాడు]

అమెరికాలోనూ, పెట్టుబడిదారీ దేశాల్లోనూ గూడ, అధికోత్పత్తి మూలాన కలిగే ఆర్థిక సంక్షోభ లక్షణాలు 1948 నుంచీ బయటపడుతూనేవున్నాయి. 1938లో గూడ యిలాంటి సంక్షోభాన్నే పెట్టుబడిదారీదేశాలు యెదుర్కోవలసి వచ్చింది. ఐతే 1948 లో సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చేస్థితికి వచ్చి 1938 లో లాగానే, యుద్ధకాలపు ఆర్థికవిధానాన్ని అనుసరించేటట్లు చేసింది అమెరికా ప్రభుత్వం.

కాగా, మార్కెట్లు కాస్త విస్తృతం అయ్యాయి. సంక్షోభం పుంజుకుందని చెప్పినట్లే కన్పించింది తాత్కాలికంగా. అమెరికను పెట్టుబడిదారీ విధానాన్ని సమర్థించే ఆర్థికవేత్తలు, "ఇక భయంలేదు; గట్టెక్కాం. మా ఆర్థిక విధానం జయప్రదం పొందింది" అని చంకలెగరేశారు.

కాని, 'ఆయుధోత్పత్తి' మూలాన, వారనుకున్న మార్పు లేమీ రావటం సాధ్యం కాదు. కాకపోతే, కొంత కాలం వరకూ, కొన్ని నిర్ణీతమైన హద్దుల్లో మార్కెట్లు విస్తృతం అవుతాయి.

ఐ. రా. స. వారి పారిశ్రామిక సంఘం లెక్కలు గూడ, యిదే విషయాన్ని ధృవపరుస్తున్నాయి. యుద్ధకాలపు ఆర్థిక విధానాన్ని అనుసరించటం వల్ల యేర్పడిన 'మంచి', 1951 లోనే తన్నుకిల్లాడం ప్రారంభించింది!

1952 నుండీ, పెట్టుబడిదారీ దేశాల ఆర్థిక విధానంలో కలిగే సంక్షోభాన్ని మాస్తుంటే, "యుద్ధకాలపు ఆర్థికవిధానమూ, ఆర్థిక సంక్షోభాన్ని సమూలంగా పరిష్కరించలేదు." అన్న మార్క్సిస్టు సిద్ధాంతమే నిజమైనదని తేలింది. అంటే పెట్టుబడిదారీ ఆర్థిక విధానం మరో తీవ్ర ప్రమాదంలోకి జారిపడేందుకు సిద్ధంగా వున్నదన్నమాట.

1948లో యీసంక్షోభాన్ని పుక్కిలిమింగలేక పరిస్థితులా యిప్పుడు లేవు. వున్న మార్కెట్లు అన్నిటినీ ఇదివరకే పీల్చి, పిప్పిచేసేశారు; వున్న నిలవల్ని పునరుద్ధరించుకోగల తాపాటు గూడా లేదు, పోనీ, అరువుపై అమ్ముకుందామనుకున్నా, ఆ వ్యాపార [illegible] ఎందరికి తెలిసి [illegible]. ఆయుధాల ఫ్యాక్టరీల నిర్మాణంగూడ పూర్తయిందనే చెప్ప వచ్చును.

ఈ సంక్షోభానికి ప్రారంభదశలో పెట్టుబడిదారీ దేశాలమధ్యవున్న అంతరంగిక వైరుధ్యాలు మరింత తీవ్రతరం పోయాయి [illegible] అమెరికా యుద్ధకాలానికి పూర్వం వున్న [illegible] ఉత్పత్తికంటె తక్కువగా పడిపోయింది

రెండవ ప్రపంచ యుద్ధంలో, సామ్రాజ్యవాద దేశాల బలాబలాల్లో విపరీతమైన మార్పులు వచ్చినయి. 1939 పూర్వం ముఖ్యంగా ఆరు సామ్రాజ్యవాద దేశాలు వుండేవి: ఇంగ్లండు, అమెరికా, జర్మనీ, జపాను, ఫ్రాన్సు ఇటలీ. ఇందులో మొదటి నాలుగు దేశాలు చాలావరకు పరిపుష్టిలుగానే వుండేవి.

క్రిందటి ప్రపంచయుద్ధం ముగిసేప్పటికి, పెట్టుబడిదారీ దేశాలలో, అమెరికా [illegible] తాత్కాలికంగా పైచేయి కావటం జరిగింది

ఈ అవకాశాన్ని తీసుకుని, మిగతా పెట్టుబడిదారీ దేశాలమీద, దాడి

ప్రొఫెసర్ యూజెన్ వార్గా

చెయ్యటం ప్రారంభించింది అమెరికా. మొట్టమొదట వాళ్ళ మార్కెట్లను పట్టుకోవటం ప్రారంభించింది; అందులోనూ, ముందుగా, వలసదేశాల మార్కెట్ల మీద కన్నువేసింది. వాళ్ళ లాభాల్లో వాటాలు కొట్టేసింది. సమస్త మీద అన్ని రంగాల్లోనూ, తన బలాన్ని చూపించి, వాళ్ళని [illegible] పెట్టి, స్వంత లాభాలు చూసు కోవడం మొదలుపెట్టింది. అందుచేత, ఇతర సామ్రాజ్యవాద దేశాల స్వార్థం బాగా దెబ్బతిన్నది. సామ్రాజ్యవాద దేశాల శిబిరంలో అంతర్వైరుధ్యాలు యినుమడించాయి.

సామ్రాజ్యవాద శిబిరం రెండుగా చీలిపోయింది. ప్రపంచాధిపత్యం పొందాలని చూసే అమెరికా వొక వైపు; ఇతర సామ్రాజ్య పెట్టుబడి దారీ దేశాలు మరోవైపు. రెండో వైపు నిలబడ్డదేశాల్లో ముఖ్యమైనవి [illegible]. అమెరికా, యింగ్లండు దేశాలమధ్యన్న వైరుధ్యమూ; అమెరికాకూ, యిప్పుడే మళ్లీ తలయెత్తుతున్న పశ్చిమ జర్మనీ, జపానుదేశాల సామ్రాజ్య వాదానికి వున్న వైరుధ్యాలూ తీవ్రరూపందాల్చక తప్పదు. రేపో, మాపో యీవైరుధ్యాలు బలాలు పడక తప్పదు చివరకి పరిస్థితులు ఆయా దేశాలు తమలో తాము యుద్ధాలు చేసుకునేందుకు దారి తీస్తాయి.

ఐతే యింకో విషయాన్ని గూడా మనం మరవిపోగూడదు. అమెరికా తప్ప, మిగతా పెట్టుబడిదారీ దేశాలేవీ, రెండవ ప్రపంచ యుద్ధంవల్ల కలిగిన కష్టాలనుంచీ, బలహీనతలనుంచీ, ఇంకా కోలుకోలేదు. ఈ దేశాలు తమ శక్తుల్ని మళ్ళీ సంపూర్తిగా సమీకరించుకోలేదు; తప్పకుండా మరి కొంతకాలం పడుతుంది. అంతమాత్రాన ఈ దేశాలు అమెరికాతో [illegible] కొనసాగిస్తాయని [illegible] ఇప్పటి నుంచే [illegible] కూడదు. ఇంగ్లండూ, ఫ్రాన్సుదేశాల పరిస్థితి గూడా పైచెప్పిన విధంగానే వుంటుంది.

అమెరికాకూ ఇంగ్లండుకూ పోటీ

ఈ సందర్భంలో, రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో, ఈ రెండు సామ్రాజ్యవాద దేశాలమధ్య వున్న పోటీ గమనించదగ్గది. ఐతే, తర్వాత జర్మను సామ్రాజ్యవాదం మరింత ప్రమాదంగా పరిణమించింది. ఈ ప్రమాదం మొదట్లో, యెక్కువగా, ఇంగ్లండుకు మాత్రమే వ్యతిరేకమై నప్పటికీ, తర్వాత అమెరికను సామ్రాజ్యవాదానికి గూడా ముప్పుతెచ్చేదిగా తయారయ్యింది. ఈ ప్రమాదాన్నెదుర్కొనేందుకని, యీ రెండు పెట్టుబడిదారీ దేశాలూ యేకమైనాయి.

జర్మనీ ప్రమాదం తొలగిపోయిం తర్వాత, యీ రెండు దేశాలమధ్య వున్న పాతపోటీ, మళ్ళీ తలెత్తింది. సామ్రాజ్యవాద దేశాల శిబిరంలో జరిగే యీ పోటీ, వున్న యీ వైరుధ్యం, గమనించ దగ్గది.

యుద్ధకాలానికి పూర్వంలాగేవు యిప్పుడి రెండు దేశాలమధ్య బలాబలాలు. యీ బలాబలాల్లో వ్యత్యాసం యేర్పడింది. ఐనా, ప్రపంచ మార్కెట్ల మీద ఆధిక్యతం వహించటంలో, ఇంగ్లండుకే అమెరికాకంటే యెక్కువ అవకాశాలున్నాయి.

1. [illegible] పుష్కలంగా వున్నాయి. ఇంగ్లండుకు ఆలా గాదు. అందుచేత ముఖ్యంగా వ్యవసాయిక దేశాలయిన ఆసియా దేశాలతో వర్తక వాణిజ్యాలు చేసుకునేందుకు యింగ్లండుకే యెక్కువ అవకాశాలున్నాయి.

2 ఇంగ్లండు [illegible] కేంద్ర స్థానం. [illegible] తక్కువ [illegible] ప్రతి దేశ [illegible], [illegible] వ్యాపారం చేసుకునే [illegible] కాదు. [illegible] 1952 వరకూ, 500 000,000 [illegible]

3. అధీనాలా, అధినివేశ రాజ్యాల లోనూ, వలస దేశాలలోనూ, ఇంగ్లండుకు లాభకరమైనంగానే, వాణిజ్య సుంకాలు నిర్ణయింపబడుతున్నాయి.

ఈ 'సామ్రాజ్య పక్షపాతం' వల్ల ఇంగ్లాండు తన ఎగుమతుల్లో సగానికి పైగా, 'సామ్రాజ్యం'లోని మార్కెట్లకే పంపుతోంది;

ఐతే, బ్రిటను అవలంబించే యీ విధానాన్ని మాత్రం అమెరికా కడుపు మంటగావుంది. వలసదేశాలపోటీ వుండ గూడదనే వుద్దేశంతో, అమెరికా గూడ, [illegible], దిగుమతి సుంకాలని విపరీతంగా పెంచివేస్తూనే వుంది. ఐనా, [illegible] ఇంగ్లండుకు అనుకూలంగావున్న 'సామ్రాజ్య పక్షపాతం' తనకు ప్రమాదంగా పరిణమించిందని అమెరికా భావిస్తోంది. ఇదంతా యింగ్లండువే 'ఆర్థికకూటమైన దాడి'గా చిత్రించుకుంటోంది. ఇంగ్లండు విధానాన్ని మార్చుకోవాలంటూ ఇంగ్లండుమీద వొత్తిడి తీసుకొస్తోంది అమెరికా. కాగా యీరెండు దేశాలమధ్య స్పర్ధ యెక్కువైంది. ఈ స్పర్ధ అనేక రూపాలలో వ్యక్తమౌతూంది.

1. ఇంగ్లండుమీద వొత్తిడి తీసుకొనివచ్చి, పౌను విలువనితగ్గించాలనీ, అధికంగా అంతర్జాతీయంగా [illegible] తగ్గించాలనీ, అమెరికా యెత్తువేసింది. కాని అమెరికా వేసిన యెత్తులు యింతవరకూ విజయవంతం కాలేదు.

2. ప్రజాస్వామ్య దేశాలతో [illegible] వ్యాపార సంబంధా లున్న [illegible] ఇంగ్లండుకూ, అమెరికా [illegible] అభిప్రాయభేదాలు [illegible] (1951 అమెరికా చేసిన '[illegible]' ప్రకారం, కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారం చేసే రాజ్యాలకు అమెరికా 'ఆర్థికసహాయం' చేయదు) ఐనా [illegible] తగ్గిపోతూన్న [illegible], [illegible] తూర్పు యూరోపు దేశాలతో వ్యాపా

(మిగతా 6 వ పేజీలో)



[illegible] పారిశ్రామిక సంక్షోభం [illegible] దారీదేశాలను ప్రమాదంలోకి [illegible]



అంతరంగిక స్పర్ధలవల్ల పెట్టుబడి దారీ దేశాల మధ్య యుద్ధం రాగలదు.

ప్రధాన పెట్టుబడిదారీ దేశాలైన ఇంగ్లండూ, అమెరికాలు [illegible] యుద్ధం చేస్తుంటున్నవి.

[illegible]

[illegible] రాజ్యాలు అధీనంలో వున్న [illegible] దేశాలను తన అధీనంలో పెట్టు [illegible] అమెరికా ఎత్తులు.

తాను చేస్తున్న "సహాయం" వల్ల ఫ్రాన్సు దేశ విధానాలను అమెరికా నిర్దేశించ ప్రయత్నం.

నేడు జర్మనీ సామ్రాజ్యవాదాన్ని [illegible]. ఇది సామ్రాజ్య [illegible] ప్రయత్నమే.

అమెరికా, జపానుతో సాగిస్తున్న పోటీకి వ్యతిరేకంగా జపానులో త్వర లో [illegible] ప్రారంభం కానున్నది.

షాపు గుమాస్తాల చట్టాన్ని వ్యర్థం చేసే కొత్త సవరణలు

లక్షలాది గుమాస్తాలకు అన్యాయం జరిగే ప్రమాదం

షాపు గుమాస్తాలకు పనిగంటలు, సెలవులు, మొదలైన కనీస కోర్కెలను గ్యారంటీ చేస్తూ 1948 లో ప్రభుత్వం చేసిన షాపు గుమాస్తాల చట్టాన్ని సక్రమంగా అమలు జరుపుటకు కృషి జరుగలేదు. కాని ఇటీవల ఈ చట్టానికి సవరణలనే పేరుతో మొదటికే మోసం తెచ్చే ప్రయత్నాలను ప్రభుత్వం తలపెట్టింది.

ప్రస్తుతం అమలులోవున్న షాపు గుమాస్తా చట్టాన్ని మార్పు చేయడంలో గాని లేదా కొత్తచట్టాన్ని ప్రవేశపెట్టడంలోగాని చాల సాధకబాధకాలుంటాయి. ఇలాంటి సందర్భాలలో ప్రభుత్వం అమూలాగ్రంగా పరిశీలన చేయడం, అమలు జరుపబడే చట్టం పక్క మన నిర్వాహణకు తగు యేర్పాట్లు చేయడం, ఎవరి నుద్దేశించైతే చట్టం చేయబడిందో వారికది సహాయకారిగాను, లాభదాయకంగాను వుండేట్లు చూడటం అవసరం. అంతే గాని, అనాలోచితంగా ఆదరాబాదరా కొత్తవిధానాలను 'అమలు జరుపబూనితే' అంతిమంలో అవి అనూహ్యమైన దుష్ఫలితాలకు, ఆశించనదానికి విరుద్ధమైన పరిణామాలకు దారి తీస్తుండం లో సందేహంలేదు. మద్రాసు షేకచట్ట అమలులో జరిగిన అనుభవ ఫలితాలే యిందుకు తార్కాణం.

శ్రీ పిడుగు రామలింగయ్య (బందరు)

శ్రీ మద్దుల శ్రీ వెంకట సత్యనారాయణ (తెనాలి)

(షాపు గుమాస్తాల సంఘ కార్యదర్శులు)

షాపు గుమాస్తాల చట్టంలో ప్రభుత్వం చేయనున్న కొత్తమార్పులు గుమాస్తాలకు సహాయకారిగా వుండక పోగా, వారికి అపకారిగాను యజమానులకు లాభదాయకంగాను వున్నాయి. ఈ సందర్భంలో షాపు గుమాస్తా చట్టాన్ని సూక్ష్మంగా పరిశీలన చేయడం అప్రస్తుతం కాదు. చట్టం అమలు జరుపుటకు కృషి లే

మద్రాసు షాపు పనివారల చట్టం క్రింద ప్రతి ఒక్క గుమాస్తా రోజుకు 8 గంటలు పని చేయాల్సి వుంటుంది. వారానికొకరోజు, సంవత్సరానికి - క్యాజువల్, సిక్ లీవు, సిక్ లీవులు కలుపుకొని మొత్తం 36 రోజులు సెలవు దినాలు అనుభవించవచ్చు. ప్రతినెల 5 వ తేదీలోగా జీతాలు పొందడం, 6 నెలలు పని చేసిన పక్షంలో పనినుండి తొలగింపు లేకపోవడం - ఇత్యాది సదుపాయాలతో షాపు గుమాస్తాల చట్టాన్ని 1948లో సమిష్టి మద్రాసు ప్రభుత్వం అమలు జేసింది. ఆంధ్ర రాష్ట్రము కూడా తీసుకొనవలసినట్లు నిర్ణయించింది. కాని ఆచరణలో యీ చట్టం జరుగుతున్నదానిలో లేబరు యూనియన్లు బలీయంగా వున్న పట్టణాల్లో మాత్రమే కొద్దిగా పనిజరిగింది.

సత్యమిదైతే, ప్రభుత్వం సంవత్సరాంత నివేదికలో యీ చట్టం అమలును గూర్చి అధికంగా చెప్పుకొంది. కాని షాపు గుమాస్తాల చట్టం అమలును గూర్చి విచారణ కమిటీవారి నివేదిక ప్రకటించకుండా యీ బండారం బాహాటం కాకుండా పడింది.

యీ కమిటీ వారు చట్టం సక్రమంగా అమలు జరిగే సూచనలు కొన్ని సూచనలు చేశారు. కాని ప్రభుత్వం వీటిలో అధికభాగాన్ని త్రోసిపుచ్చి మిగిలిన వాటిని ముఖ్యంగా యజమానులకు లాభదాయకంగా వున్నవాటిని అమలు జరిపేందుకు నిశ్చయించుకొంది. ఉదాహరణకు మెమో నెం. 100368/పి/క.క. 52-4 తే 1-8-53 లో ముగ్గురు గుమాస్తాలకు మించిన షాపుల్లో మాత్రమే యీ చట్టం వర్తించకలదని-యింకా ప్రజాభిప్రాయ సేకరణకు గెజెట్ లో ప్రకటించింది. దీనివలన ఓ విషయం స్పష్టమవుతుంది. ప్రతి గుమాస్తా 8 గంటలు పని, వారపు సెలవు కూడా పొందాలన్న దృష్టి ప్రభుత్వానికి లేదన్న మాట. ముగ్గురు గుమాస్తాలున్న షాపు యజమాని యీ చట్టంనుంచి తప్పుకోవడం కోసం ఒక గుమాస్తాను పనినుండి తగ్గిస్తాడు; లేదా షాపును మళ్ళీగా చెప్పి రెండుగా చూపుతాడు. దీనివల్ల గుమాస్తాలకు అతిశ్రమ, నిరుద్యోగం, వైగా యజమానులకు అవినీతిమార్గాన్ని చూపడమే అవుతుంది. ఇలాంటి లేబరు చట్టం అంతర్జాతీయ లేబరు నియమావళికి పూర్తి విరుద్ధం.

గుమాస్తాలకు అన్యాయం

ఇది యిలావుంటే ఆంధ్ర ప్రభుత్వం వారు కొత్త జి. ఓ. నెం 126 తా 22-12-53 న ప్రకటించారు. గుమాస్తాలు లేకుండా స్వంతదారులతో నిర్వహించబడే షాపులకూ అవిభక్త కుటుంబాలతో నడుపబడే షాపులకు చట్టం వర్తించదని అన్నారు. ఇది కూడ గుమాస్తాలకు హాని కలిగించేటట్లు వుంటుంది. ఎందుకంటే యజమానులు యీ ఉత్తర్వు నాకైతే పూర్వం ఏ కొద్దిమంది గుమాస్తాలున్నా వారిని యీ అవకాశంతో తీసివేస్తారు. లేదా లేబరు అధికార్లు విజిట్ చేసినపుడు స్వంతబంధువులుగా నటించమని చెప్పిస్తారు. అప్పుడే యీ తరుణంలో కొన్ని షాపుల్లో ప్రారంభమైంది కూడ. కొందరు పూర్వంవున్న గుమాస్తాలను తగ్గించి యీ మినహాయింపుతో వారిస్థానే తమ దూరపు బంధువులను షాపుల్లో చేర్చుకొంటున్నారు. కార్మిక సంక్షేమం కోసం పాటుపడే ప్రజా ప్రభుత్వం యిలాంటి కార్మిక అభివృద్ధి రోధక చట్టాలను అమలుపరచడం హర్షనీయం కాదు. [illegible] కార్మికులతోడి, బట్ట, బెల్లం వ్యాపారాల్లో కృషిచేసి జీవన ప్రమాణాన్ని అధికం చేయాలనే భావంతో వున్న ప్రభుత్వం వారికి తగినంత విశ్రాంతి కూడ అవసరమని గుర్తించక పోవడం శోచనీయం. యజమానుల నుండి ఆందోళన వస్తుందని భయపడి ప్రభుత్వం యిలాంటి చట్టాలను చేయడం [illegible] అన్యాయం.

బూడిదలో పోసిన పన్నీరు

ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం. ప్రభుత్వం జేసిన ఈ మార్పులవల్ల లేబరు యిన్స్పెక్టరుకు తగినంత పని వుండదు. 1200 షాపులను యింతకు పూర్వం తనిఖీ చేస్తున్న వీరికిపుడు 400 షాపులు మాత్రమే వుంటాయి. ఆంధ్రలో 60 మంది వరకు లేబరు యిన్స్పెక్టర్లు వున్నారు. ప్రతి యిన్స్పెక్టరుకు సిబ్బంది మొదలైనవాటికి జీతాలు కలుపుకొని సుమారు 350/- లు ప్రతి నెల ఖర్చు అవుతుంది అంటే సంవత్సరానికి 2,52000 రూపాయలు వ్యర్థం అవుతుందన్న మాట. ఇదంతా బూడిదలో పోసిన పన్నీరు మాత్రమే. రాష్ట్రం మొత్తంగా విచారిస్తే వీరివల్ల సామాన్య షాపు గుమాస్తాలు, హోటలు [illegible] చట్టం లాభాలు పొందటం లేదు. [illegible] ఏ విధంగా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వం విచారించిన దాఖలాలు లేవు. [illegible] చట్టం సక్రమంగా [illegible] లేనిపోని గొప్పలు చెప్పుకుంటుంది గుమాస్తా సంఘాల విజ్ఞప్తులకు అతి గతి లేదు. కనీసం అవి చేరినట్లు జవాబులు కూడ రావు. కొందరు స్థానిక లేబరు యిన్స్పెక్టర్లు శ్రద్ధతో కృషించి పనిచేయాలనుకున్నా, చట్టంలోని 41 వ సెక్షనులో సరైన మార్పు రానంత వరకు ఏమీ సాధ్యం కాదు.

ప్రభుత్వ కర్తవ్యం

ఇతర తరగతుల కార్మికులు పొందే పండుగ సెలవులు కూడా సరిగా లేవు. రిపబ్లిక్, స్వతంత్ర దినోత్సవం, గాంధీజయంతి, మేడేలాంటి, జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యంగల రోజులకు సెలవులు లేవు. ఈ విధంగా కొంతకాలం జరిగితే షాపు గుమాస్తాలలో అసంతృప్తి, ఆందోళన ప్రబలిపోవడం తథ్యం అనడంలో అతిశయోక్తి లేదు. పరిస్థితులు విషమించకముందే ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకోవాలి.

1. జి. ఓ. నెం 286 తా 22-12-53 ను తక్షణం రద్దు చేసినట్లు ప్రకటించాలి.
2. మెమో నెం 100368/పి/క క/ 52-4 తే 1-8-53 ను ఉపసంహరించినట్లు ప్రకటించాలి.
3. ప్రభుత్వం యీ చట్టం యొక్క నిర్వహణను, ఫలితాలను పరిశీలించుటకు పనివారు - యజమానులు ప్రజా ప్రతినిధులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలి.

ఈ పై విషయాన్ని ఆంధ్ర ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించి తక్షణం చర్యలు తీసుకోగలరని ఆశిస్తాము.

మనదేశంలో సంక్రాంతి

శ్రీ రావు

డబ్బున్న వాళ్ళకే కాదు సంక్రాంతి—
కానుకలు, కొత్తబట్టలూ,
తియ్యతియ్య బూరెలూ, మంచిమంచి గారెలూ,
తోరణాలు, వేడుకలూ,
ఇల్లెగరగొట్టే
పిల్లల ఉల్లాసంతో—
గొప్పవాళ్ళకే కాదు సంక్రాంతి.

పేదలకూ వున్నారు పిల్లలు,
వాళ్ళకీ వుంది సంక్రాంతి,
—అవును భారత దేశంలో
ఎక్కడ చూసినా,
పేదవాళ్ళే ఎక్కువ.

నిజమే పొర్లిపొంగే ప్రేమలాగా
సంక్రాంతి నీకూ నాకూ అందరికీనీ.
తల్లితో చెల్లితో ఆ గుడిసెలో
కళ్ళు విడని ఆపసివాణ్ని అడుగు
ఉత్తుత్త మాటల్లో
వింటారగిస్తున్నారు వాళ్లు,

మృత్యువు సహపంక్తిని సుష్టుగా
సంక్రాంతి విందారగిస్తున్నారు వాళ్లు.
పసికూన యిప్పుడు
నోరువిప్పి నవ్వలేదు
నవ్వితేదగ్గు కలిపికలిపి
చంపుతుంది ఆ కలుసు,
వేళ్ళుతన్నుకుంది మహామారి
కళ్ళనబడే ఆపాడునూతుల్లో.

ఏంటమ్మా నువు విప్పుతున్న మూట ?
ఎంత బావున్నాయి అందులోని బొమ్మలు !
ఎవరు పంచేరమ్మా యీ మూట ?
ఊరుకోండర్రా పిల్లలారా,
మిద్దెల్లో వుండే పెద్దలు
పంచుకొని మనకే బొమ్మలు.
మాకమ్మా నాబొమ్మిది,
ఉయ అని అంటారట దీన్ని !
నీ బొమ్మిటి పెరిగిల్లీ !
నాకు ఉయ, ఉబ్బిన చెల్లికి!
వేడుకమ్మా పెండుకమ్మా ?
నీకు కానుక కన్నీళ్ళా !



గోకుల్ పిక్చర్సువారి "నిజం చెబితే" లో శాంతకుమారి

[illegible]

(WITH CALCIUM & GOLD)

[illegible] మెదడుకు బలము [illegible] నిద్రలేమి, [illegible] శుక్లనష్టము, అతిమూత్రము, అజీర్తి మొదలగు [illegible] బలమును, కాంతిని, [illegible] పుష్టి నిచ్చును. [illegible]
20 రు. వన్నుకు 3-12-0 పోస్టేజి 1-0-0
ఆర్డర్లకు వ్రాయవలెను.
ఇండియన్ మెడిసిన్ హౌస్,
లక్ష్మీటాకీస్ రోడ్డు - విజయవాడ 2.

[illegible]
నూతన ప్రజాతంత్ర ప్రభుత్వం

రుమేనియాలో నవజీవన ఆశాజ్యోతులు :

ప్రహోవాలోయ నూనెగనులు

రుమేనియా దేశపు నూనెగనులకు కేంద్రమైన ప్రహోవాలోయను సందర్శించిన, ప్రఖ్యాత రుమేనియన్ నవలా రచయిత, ఆరెల్ బరంగా నూనె పరిశ్రమ అభ్యుదయాన్ని సమీక్షిస్తూ వ్రాసిన వ్యాసాన్ని 'విశాలాంధ్ర' పాఠకుల కోసం యీ క్రింద పొందుపరుస్తున్నాం.

'ప్రహోవాలోయ'ను గురించి చాలా ప్రాచీనమైన గేయం కొకటుంది నాకు.

"నల్లని బంగారు నూనెల నదులూ" అంటూ ఆలోయలోని సహజ సిద్ధమైన సంపదని కీర్తిస్తూ, 'నల్ల బంగారం' (నూనె)ని బయటికి తీసే కార్మికుల కష్టగాథల్ని మనసు కరిగేట్టు వర్ణిస్తుందా గేయం.

రుమేనియన్ నూనె కొక పెద్ద చరిత్ర వుంది. బుస్టెనారీ అనే గ్రామంలో ఒక ముసలాయనవున్నాడు. ఆయన చిన్నతనంలో నూనెని నూతుల్లో నుంచి బొక్కెనలతో పైకి లాగి, బళ్ళ మీద [illegible] రైతులకి అమ్ముకొనేవారట...

ఈ శతాబ్దం తొలిరోజుల్లో, రాక్ఫెల్లరు (పెద్ద అమెరికన్ పెట్టుబడిదారు) మా దేశంలో వున్న నూనె వాసనని పసిగట్టి, ఒక యేజంటుని పంపించాడు. నూనె గనులున్న 87 వేల యెకరాలనీ, ఒక యాభై సంవత్సరాల పాటు వాళ్ళకి కాంట్రాక్టు క్రింద యిచ్చేస్తే, ఒకకోటి ఫ్రాంకులు అప్పుగా (!) యిస్తాం అంటూ బేరం పెట్టాడు ఆ యేజంటు. అప్పుడున్న ప్రభుత్వం మొట్టమొదట్లో అంగీకరించలేదు. కాని తర్వాత రాజుగారూ, ఆయన [illegible] కలిసి లాలూచీ అయ్యి, 40 లక్షల ఫ్రాంకులు లంచంగా పుచ్చుకొని రాక్ఫెల్లర్ గారి కాంట్రాక్టు మీద సంతకాలు చేశారు. 1904 లో, స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ వారి యేజంటు ఫ్రాంక్లిన్ [illegible] వచ్చి, 'రొమానా-అమెరికానా,' అనే సంస్థని రిజిష్టరు చేయించుకున్నాడు.

ఇక తరువాత తరువాత, కమ్మనిగా రాక్ఫెల్లరుగారి వెనుక చాలామంది [illegible], బ్రిటిషువాళ్ళూ, అమెరికన్లూ ముసురుకున్నారు [illegible] చూచి యీగలు ముసురుకున్నట్లు. వచ్చి, ప్రహోవాలోయని తిరగేయ్యటం మొదలు పెట్టారు నూనెకోసం.

అదంతా కళ్ళారా చూచిన వాళ్ళింకా బ్రతికేవున్నారు మాదేశంలో. [illegible] నూనె గనుల్లో పనిచేసే ముఖ్యోద్యోగి ఇక్స్పాన్ స్టోరే అనే ఆయన్ని అడిగితే తెలుస్తుంది. తలంతా నెరిసి, ముఖం అంతా ముడతలు పడిపోయిన వృద్ధుడు ఆయన. ఆ నూనె గనుల్ని చేయెత్తి చూపిస్తూ, "ఇదంతా ఆ రోజుల్లో రొమానా - అమెరికానా కంపెనీ చేతుల్లోవుండేది. రొమానా అంటే రుమేనియా ప్రజలకొక్కరికీ భాగంవుందని అనుకునేరు. అదేం లేదు. మాపల్లె రాత్రి బగళ్ళు, నడుంవంచి పనిచెయ్యటం మాట్టుకే. నూనె అంతా విదేశాల పీపాల్లోకి, లాభాలన్నీ రాక్ఫెల్లర్ గారి జేబుల్లోకి వెళ్ళేవి. అప్పుడంతా పట్టపగలు దోపిడీ అనుకోండి." అని చెబుతాడాయన...

తర్వాత ప్రథమ ప్రపంచ మహాసంగ్రామం వచ్చింది. అలసిపోయి, ఆకలితోనూ, జబ్బుల్తోనూ బాధపడే రుమేనియన్ సైనికులు వెనక్కి తగ్గారు. థాంసన్, గ్రిఫిత్స్ అనే యిద్దరు బ్రిటిషు సైన్యాధికారులు వచ్చి, మా నూనె గనులకు నిప్పుపెట్టారు. మా నూనె నంతా ధ్వంసం చేసింది చాలక, వర్సయిల్సు సంధిలో నష్టపరిహారం అంటూ, [illegible] ప్రదేశాల్లో వున్న నూనె గనుల్నీ, నూనె బాగుచేసే ఫ్యాక్టరీలనీ (ఆయిల్ రిఫైనరీలని), [illegible] ఆక్రమించుకున్నారు.

మళ్ళీ ప్రహోవాలోయలో నూనె ప్రవహించటం ప్రారంభించింది. రుమేనియన్ ప్రజలు రాత్రింబగళ్ళు పని చేసి, నూనె బయటికి తోడేవారు; అమెరికన్ బ్రిటిషు దోపిడీ గాళ్ళు జేబులు నింపుకొనే వారు......

ఊళ్ళు పంచుకొనేందుకు పోట్లాడుకున్న దొంగల్లా, మా నూనె గనుల్ని దోపిడీ చేసిన సామ్రాజ్యవాదులు కూడా [illegible] కీచులాడుకోవటం మొదలెట్టారు. ఈ పోట్లాటలు యెంతవరకూ వెళ్ళిందంటే - అమెరికన్ యేజంట్లు [illegible] బ్రిటిషు గనుల్లోకి కన్నాలు కొట్టాలని చూసి, లాభం లేకపోయేటప్పటికి వాళ్ళ నూనెబావులకి నిప్పుకూడా పెట్టారు. అప్పుడే 'మోరెని' అగ్ని ప్రమాదం సంభవించింది. మా ప్రజలెన్నో జీవితాలు ఆ అగ్ని ప్రమాదంలో ఆహుతై పోయ్యారు. ఎంతో విలువ చేసే నూనె బావులు సర్వ నాశనం ఐపొయ్యాయి. వాళ్ళల్లో వాళ్ళు పోట్లాడుకున్నా చివరికి నష్టానికి గురైంది మాత్రం మేమే...

1933 లో మళ్లీ సామ్రాజ్యవాదులు యేకమైయ్యారు. ఉత్పత్తి తగ్గిస్తేనే గాని, నూనె ఖరీదు హెచ్చించేందుకు వీలుండదు కాబట్టి, ఉత్పత్తిని తగ్గించివెయ్యాలని తీర్మానించుకున్నారు. ఈ విధానం కార్మికుల జీవితాలకు మరోపెద్ద గొడ్డలి పెట్టు ఐపోయింది. అంతకు పూర్వం పనిచేసే కార్మికుల్లో నాలుగోవంతు మందిని వుద్యోగాల్లో నుంచి తొలగించి వేశారు. మిగిలిన కార్మికుల జీతాలు కూడా 10 / 85 వంతులు కోతలు కోసేశారు.

పరిస్థితులు దుస్సహనీయమై పోయాయి. కార్మిక లోకంలో పెద్ద ఆందోళన గొప్ప సంచలనం కలిగాయి. 1933 ఫిబ్రవరి ఒకటిన రొమానా - అమెరికానా కంపెనీ కార్మికులు బ్రహ్మాండమైన సమ్మె చేశారు. మిగతా కంపెనీల కార్మికులు కూడా సోదర కార్మికులకు అండగా సమ్మెచేసి తమ సానుభూతినీ, శక్తిని ప్రదర్శించారు.

అప్పటి ప్రధానమంత్రి వైదా యేది యేమైనా కానసరే, శాంతి భద్రతల్ని కాపాడాల్సిందే అన్నాడు. సమ్మెల్ని భగ్నం చెయ్యటానికి సేనల్ని పంపాడు. ఘోరమైన రక్తపాతం జరిగింది. కార్మికులు వేలకొద్దీ గాయపడ్డారు. చాలమంది చనిపోయారు. కార్మిక ప్రతినిధులందరూ అరెస్టు చేయబడ్డారు. ఐనా కార్మికులు భయపడలేదు. సమ్మె కొనసాగింది. కార్మికుల సమిష్టి శక్తిని చూసి, ప్రభుత్వం క్రిందికి దిగివచ్చింది; కార్మిక ప్రతినిధులందరినీ విడుదల చేసింది...

తరువాత ప్లోయెస్టీ నగరంలో వారి బ్రహ్మాండమైన మహాసభ జరిగింది. ఆ మహాసభలో సామ్రాజ్యవాదుల దోపిడీ విధానాన్నీ, వాళ్ళని సహాయించేసే రుమేనియా పెట్టుబడిదారుల్నీ దుయ్యబట్టారు ప్రజలు. ఇక యీ దోపిడీని, బీదరికాన్నీ, విదేశీయుల అధికారాన్నీ సహించబోం అని యెలుగెత్తి చాటారు. ఇది రుమేనియన్ ప్రజల చరిత్రలో ఒక చారిత్రకఘట్టం; కార్మికుల తగ్గని సాహసానికీ, ఐక్యశక్తి ప్రదర్శనకీ ప్రబల నిదర్శనం...

రెండవ ప్రపంచ యుద్ధం వచ్చింది. 1939 సంవత్సరంనుండి రొమానా-అమెరికానా కంపెనీ లాభాలమీద లాభాలు సంపాదించటం మొదలుపెట్టింది. నూనెను హిట్లరు జర్మనీకి అమ్మి 6 కోట్ల 'లీ' (రుమేనియన్ నాణెం)లు సంపాదించింది. రుమేనియా ప్రభుత్వం [illegible] ఆ కంపెనీ సంపాదన.

సామ్రాజ్యవాదులికి 'మాతృదేశం,' అన్నా, 'గౌరవం' అన్నా అర్థం తెలియదు. వాళ్ళకు తెలిసిన మాటూ, అర్థమయ్యే మాటూ ఒక్కటే వుంది: వ్యాపారం! లాభాలంటే చాలు యేం చెయ్యమన్నా చేస్తారు. ఒకవైపు అమెరికా హిట్లరుతో యుద్ధం చేస్తూ వుంటే, మరోవైపున రొమానా - అమెరికానా కంపెనీ హిట్లరుకి మా నూనె సరఫరా చేస్తూంది. అంతే కాదు; జర్మనీ పెట్టుబడిదారుల్ని కొంతమందిని తమ కంపెనీలో భాగస్వాముల్నిగా కూడ చేసుకుంది. [illegible] మా నూనె పరిశ్రమని, మా దేశాన్ని [illegible]

ఇటువంటి మా దేశ చరిత్రలో పేజీ పేజీ తిరగేసినా ఒకటే గాథ: రక్తదాహాలూ, బాధలూ, బానిసత్వమూ, బీదరికమూ. ఆపేజీల నిప్పుడు చూస్తుంటే ఇది మా దేశ చరిత్రేనా అని ఆశ్చర్యం వేస్తుంది.

◆ ◆ ◆

ప్రహోవా లోయలో మళ్లీ క్రొత్త పుట ప్రారంభం అయింది. చీకటిరాత్రులు గడిచాయి. శుభోదయం అయింది. మా నూనె బావులు మా ప్రజల చేతుల్లోకి వచ్చాయి. మా భవిష్యత్తును రూపొందించుకునే అధికారాన్ని సంపాయించుకున్నాం మేం.

కొద్దికాలంలోనే మా నూనె పరిశ్రమ అంతా గుర్తించేందుకు కూడా వీల్లేకుండా మారిపోయింది. నూనె బావుల్లో నూనె నిండుకున్నదనీ, అందుచేత వుత్పత్తిని తగ్గించెయ్యాలనీ సామ్రాజ్యవాదులు చేసిన ప్రచారం వట్టి అబద్ధమనీ, వారి తప్పుల తడక అనీ తేలిపోయింది. మా కార్మికులూ, ఇంజనీయర్లూ క్రొత్త క్రొత్త బావుల్ని కనిపెడుతున్నారు. ఇప్పుడు 'నల్లని ప్రవహించే నూనెల నదులన్నీ' ఒక్క ప్రహోవా లోయలోనే గాదు, మాల్దోవాలోనూ, వోల్టెనీ, పిటెస్టిల లోనూ కూడా నూనె బావులు పని చేస్తున్నాయి.

రుమేనియన్ కార్మికసంఘ కేంద్ర కమిటీ కార్యదర్శి, [illegible] ఇచ్చిన నివేదికను చూస్తే తెలుస్తుంది మా నూనె పరిశ్రమ యెట్లా దినదినాభివృద్ధి పొందుతుందో. 1947లో, యింకా అప్పటికి నూనె పరిశ్రమ జాతీయం చేయబడలేదు 40 లక్షల టన్నుల నూనె మాత్రమే వుత్పత్తయ్యేది. అట్లాంటిది 1953 లో 90½ లక్షల టన్నుల ఉత్పత్తి చేశాం. సామ్రాజ్యవాదులు అత్యధికంగా వుత్పత్తి చేసినప్పుడు కూడా 80½ లక్షల టన్నులకంటె యెక్కువ చెయ్యలేకపోయారు. 1955 నాటికి నూనె వుత్పత్తి ఒక కోటి పదిలక్షల టన్నులౌతుందని మా కార్యదర్శి అంచనా.

ఇవన్నీ వొట్టి అంకెలు గాదు. మా కార్మికుల అనంత దేశభక్తికీ, నైపుణ్యాన్విత శ్రమశక్తికి నిదర్శనాలు యీ అంకెలు. మా దేశంలో సామ్యవాదాన్ని శక్తివంతం చేయడానికి, కర్తవ్యశక్తిని కేంద్రీకరించి, కార్మిక వర్గాన్నంతా సమీకరించి, దేశాభ్యుదయానికి, అభివృద్ధికి గట్టిగా కట్టుబడి కృషి చేస్తున్న మా రుమేనియన్ కార్మిక సంఘ నైశిత్యానికి ప్రబల నిదర్శనాలీ అంకెలు. ఇంతేకాదు; స్వార్థరహితంగా, మా కన్ని విధాలా సహాయం చేస్తూ, ఆదుకుంటూన్న సోవియటు రష్యా సౌజన్యానికి కూడా యీ అంకెలు నిదర్శనంగా నిలబడుతున్నాయి.

నూనెను బయటకు తీసేందుకూ, బాగు చేసేందుకూ కావలసిన యంత్ర పరికరాలన్నీ వున్నాయి యిప్పుడు మా దేశంలో. [illegible] స్వయం సంపూర్ణంగా నిలబడగలగటానికి మా మిత్రదేశం సోవియట్ రష్యాయే కారణం. మా బావుల్ని తొలిచేందుకు వుపయోగించే అత్యుత్తమమైన యంత్రాలున్నాయి మా దేశంలో. మా నూనె పరిశ్రమ భవిష్యత్తంతా యీ 'తొలిచే యంత్రాల' మీదనే ఆధారపడి వున్నదంటే యేమాత్రం అతిశయోక్తి లేదు.

అంగలు వేసుకుంటూ ముందుకు సాగిపోతూన్న యీ వుత్పత్తి కంటేనూ అత్యుత్తమమైన యంత్ర పరికరాల సహాయం కంటేనూ మిన్న అయిన విషయం మరొకటి వుంది. అది మా కార్మికుల చైతన్యం, నైపుణ్యం, శ్రమ శిక్షణ. పని చురుకుగా సాగేందుకూ, తక్కువ కష్టంతో యెక్కువ పని చేయగలిగిన నూతన విధానాలను ఆశ్రయించుకుని అమలు పరచటంలో మా కార్మికులు చూపే శ్రద్ధ, పట్టుదల మా దేశాభివృద్ధికి పెట్టని కోటలుగా తయారైనై.

ఇదే విషయాన్ని గురించి యెంతో ఉత్సాహంతో చెప్పాడు నాతో [illegible] అనే కార్మికుడు "[illegible] మేం పాత పద్ధతుల్లోనే [illegible] నూతన [illegible] కొత్త యంత్రాలతో [illegible] పని గూడా [illegible] కొత్త విషయాలెన్నో నేర్చుకొంటున్నాం [illegible] [illegible] ఒక చిన్న [illegible] ఇచ్చాడు నాకు. అతని పాటలు వింటున్నప్పుడు, [illegible]

ఏ కార్మికుడిని కలిసికొన్నా ఒకటే విషయం చెబుతాడు. [illegible] సరిగ్గా పురోగమించటంవల్లా, శ్రమశిక్షణవల్లా వాళ్ళెంత యెక్కువ పని చెయ్యగలిగారో, దీనికంతటికీ వాళ్ళ సంఘం యెంత కృషిచేస్తుందో తెలియజెప్పుతాడు.

ఇక్కడ ప్రహోవాలో యే కార్మికుడిని కలిసినా బీదరికాన్ని గురించి యేకరువు పెట్టడు.

ప్రహోవాలోని కార్మికులే కాదు మారింది. ఆలోయ వాతావరణం అంతా మారిపోయింది. నేను [illegible] అనే కార్మికుడి యింటికి కూడా వెళ్ళాను. ఆ యింట్లో విద్యుచ్ఛక్తితోపాటు ఆధునిక పరికరాలన్నీ వున్నాయి. బల్ల మీద పుస్తకాలు, [illegible] వున్నాయి. వంటగది ప్రత్యేకం. స్నానాలగది ప్రత్యేకం. [illegible]

[illegible] యింటికి సమీపంలోనే కార్మికుల వసతి గృహం కొకటి వుంది. బయటికి తెల్లగా, పరిశుభ్రంగా కళకళలాడుతూ వుంది. లోపల కన్నులకు విందుకొలిపే చిత్రాలూ, కుర్చీలూ బల్లలూ ముచ్చటైనవి వున్నాయి.

మేం వెళ్ళేటప్పటికి భోజనగృహం అంతా హడావుడిగావుంది. [illegible] కార్మికులు వచ్చారు. 7 గంటలకు వాళ్ళ ప్రదర్శనం ప్రారంభం కాబోతోంది. అందరూ ఆ ప్రదర్శన కెళ్ళాలనే వుత్సాహంతో, ఆదుర్దాపడుతున్నారు.

అందులో కొందరితో కలిసి నేను కూడా వెళ్ళాను ఆ ప్రదర్శనాలు [illegible] ప్రదర్శనాలు జరిగే హాలు చాల చక్కగా అలంకరించబడి వుంది. ఆధునాతన రంగస్థలాలన్నీ వున్నాయి ఆ హాల్లో.

ఈ వసతులన్నీ ఒక్క ప్రహోవాలోయలోనే గాదు వున్నది. ప్రజా ప్రభుత్వం వచ్చిన కొద్ది కాలంలోనే 21 థియేటర్లూ, 120 కార్మిక భోజన గృహాలూ, 60 వసతి గృహాలూ, 4000 ఆధునాతన భవనాలూ నిర్మించారు కార్మికుల కోసం. కార్మికుల కోసం ప్రత్యేకంగా 38 క్లబ్బులూ, 40 ఆటస్థలాలూ, 50 హాస్పిటల్సూ, 4 ఆరోగ్యకేంద్రాలూ, 800 వేల పుస్తకాలున్న 70 గ్రంథాలయాలూ నిర్మించింది ప్రజాప్రభుత్వం..

సెలవులు తీసుకొని హాయిగా కాలం గడిపేందుకని వెళ్ళే కార్మికుల్ని కూడా కొందర్ని చూశాను. 'సెలవులు' అనే మాటనే విని యెరుగరు అంతకు పూర్వం మా దేశంలో వున్న కార్మికులు!

మా నూనెగనుల కార్మికసంఘ కమిటీ సభ్యుడు ఇవాన్ [illegible] "క్రితటి సంవత్సరం [illegible] కార్మికులు [illegible] లాంటి [illegible] ప్రదేశాలకు, చారిత్రక స్థానాలకూ వెళ్ళి సెలవుల్ని గడిపి వచ్చారు" అని చెప్పాడు...

రాత్రి పూట ప్రహోవాలోయ అంతా విద్యుద్దీపాలతో వెలుగుతూ, ప్రకాశిస్తూవుంటుంది. అవి చీకటిని పారద్రోలే దీపాలు మాత్రమేకాదు. ఆ దీపాలు మా జీవితాలకు ఆశాజ్యోతులు. అవి మా నూతన జీవితానికి [illegible] త్రోవ.

మనవి

'విశాలాంధ్ర' పత్రికకు వ్యాసాలను, గేయాలను పంపించేటప్పుడు పోస్టేజి జతపరచనిదే ప్రచురించబడని రచనలను త్రిప్పి పంపడం సాధ్యంకాదు. రచయితలు యీ విషయం గమనించ ప్రార్థన.

నూలురేట్ల హెచ్చింపు, మజూరీల తగ్గింపు
చేనేతసమస్యా పరిష్కారానికి ప్రభుత్వపథకాల బండారం

పారిశ్రామికుల రక్షణకు ప్రభుత్వం అవలంబించాల్సిన విధానం

చేనేత సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రకటించిన పథకాలేవీ పారిశ్రామికులకు రక్షణ యివ్వడంలేదనీ, పెరిగిన నూలు రేట్లను తగ్గించి, మజూరీలను హెచ్చించి, బట్ట విడుదలకు మార్గమాలోచించాలనీ రచయిత ఈ వ్యాసంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ తాతిక సత్యనారాయణ

(శ్రీకాకుళంజిల్లా చేనేతసంఘ కార్యదర్శి)

ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతవారి సహాయార్థమై కొన్ని ప్రణాళికలు ప్రకటించాయి. సెస్సు నిధి ద్వారా కొత్త, పాతసొసైటీల్లో కొత్తగా మెంబర్లు చేరుటకు, కొత్త సొసయిటీలు స్థాపించుటకు అప్పు యివ్వడంద్వారా కొంత సహాయం ఉద్దేశించబడింది. దీనితో చేనేతవారిసమస్య పరిష్కారమవుతుందని ప్రభుత్వం చెబుతోంది.

ప్రభుత్వ ప్రణాళికలు ఎన్ని ప్రకటింపబడినా చేనేతవారి దుస్థితి యథాప్రకారంగానే ఉన్నదనటంలో సందేహంలేదు.

చేనేతసంఘాలు చేనేతవారికి చీరలు ధోవతులు కేటాయించాలని, నూలు ధరలు తగ్గించాలని ఎంతోకాలంగా ఆందోళనచేస్తూ వచ్చాయి. చీరలు - ధోవతులు కేటాయింపుమాట అటుంచి నూలు ధరలు తగ్గించేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా అంటే లేదనే చెప్పాలి. పైగా ప్రస్తుతమున్న నూలురేట్లను మిల్లుయజమానులు పెంచారు. ప్రభుత్వ విధానం మిల్లు యజమానులు నూలు రేట్లను పెంచడానికి, ఆవిధంగా మరింత లాభాలు గుంజడానికి పనికివచ్చింది. యింతేగాదు; నూలు ధరలు పెరగడంవల్ల గుడ్డవిడుదల పడిపోయి బట్టలరేట్లు తగ్గడానికి, చేనేత పారిశ్రామికుని మజూరీ మరింత కోతకు గురి అవడానికి కారణభూతమైంది. యీక్రింది వివరాలు చూస్తే యిది బోధపడుతుంది.

నూలు ధరల పెరుగుదల

1953 డిసెంబరులో నెం. 26, 28, 32, 36, 40 పది పౌన్ల నూలుకట్ట 19-8-0, 21-0-0, 21-8 0, 23-8-0, 24-0-0 రూపాయల ధరకు వరుసగా అమ్ముతుంటే, 1954 జనవరి వచ్చేసరికి అదే నెంబర్లు, అదే రకాలు 22-0-0, 23-8-0, 25-0-0, 26-0-0, 27-8-0 అమ్ముతున్నాయి. యింకా పెరిగే సూచనలు కానవస్తున్నాయి.

ఈవిధంగా నూలు ధరలు పెరిగిపోతుంటే మరోవేపు బట్టల ధరలు ఏవిధంగా తరుగుతున్నాయో, మజూరీలు ఏవిధంగా కోతలు పడ్డాయో చూద్దాం.

బట్టల ధరలు, మజూరీ

		(1953 డిసెంబరులో)		(1954 జనవరిలో)	
నెం	పో. క.	చీర లేక చాపు 1కి ధర	కూలిగింటికి మజూరీ	చాపు1కిధర	మజూరీ
26	6×42	4-0-0	5 0-0	3-0-0	2-12-0
32	7½×48	5-12-0	8-0-0	4-12-0	4-0-0
40	7×50	6-4-0	9 0-0	5-4-0	5-0-0

యింకా బట్టలధరలు పడిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వవిధానంలో నూలుధరకు, బట్టధరకు, మజూరీలకు ఒక నిర్దిష్టమైన సమన్వయం లేకపోవడంవల్ల యీ దుస్థితి తాండవిస్తోంది

సెస్సునిధి వినియోగం

సెస్సు నిధిని కో - ఆపరేటివ్ సొసైటీలకు పరిమితం చేయడంవలన స్వతంత్రంగా జీవించే చేనేత వారికి, మాస్టర్ వీవర్లవద్ద కూలికి నేయువారికి ఏమాత్రం సహాయపడదు. పోనీ కో - ఆపరేటివ్ సొసయిటీలకు ఎంతవరకు సహాయపడుతుందో చూడాలి. ప్రభుత్వం యీ డబ్బును రాష్ట్ర చేనేత సహకార సంఘ అజమాయిషీ క్రింద (1) చేనేత బట్ట ప్రదర్శనలు, ప్రచారం ద్వారా (2) కో - ఆపరేటివ్ సొసైటీల్లో వచ్చిన నష్టం పూడ్చడ ద్వారా ఖర్చుచేస్తానంది. ఇవి ఎంతవరకు ఆచరణ సాధ్యం? మొదటి సూచన అమలు చేయుటలో ఎట్టి బాధ జరుగదు కాని రెండో సూచన కాగితం మీద ఉండిపోయే ప్రమాదం ఉంది. యీ విషయంలో రాష్ట్ర చేనేత సహకార సంఘం వారు ప్రాథమిక సంఘాలకు పంపిన సర్క్యులర్లు చూస్తే ప్రభుత్వ ఊగిసలాట, ఒక రోజు అవునన్నది రెండోరోజు కాదనడం మొదలైన విషయాలు బోధపడతాయి. ఈ మధ్య వచ్చిన మొదటిసర్క్యులర్‌లో సంఘంలోని నిల్వబట్ట కొంటామని చెప్పారు. రెండవదానిలో సెస్సుఫండులో కొంత భాగం సంఘంలో బట్టల నిల్వలకుగాను వచ్చే నష్టానికి వ్యయపరచడమగుననీ, రూపాయి 1కి 0-1-6 చొ॥ 31-3-54 తేదీలోగా అమ్మకంచేయు సరకులకు వర్తించుననీ తెలియజేశారు. మూడవదానిలో ఇదివరకు సెస్సు ఫండును నష్టాన్ని పూడ్చడమగునని తెలియజేశారనీ అదిపొరపాటని, ఆవిషయంపై ఢిల్లీ గవర్నమెంటుకు వ్రాశామని, అది ఇప్పుడు తేలేసమస్యకాదని తెలియజేశారు. దీన్నిబట్టి ప్రణాళికను ఏవిధంగా ఎగనామంపెట్టే చర్యకు పూనుకున్నారో స్పష్టంగా తెలియుటంలేదా ?

ప్రచారం పేరుతో దుబారాఖర్చు

పోనీ మొదటి సూచనవల్ల చేనేత వారికి ఏమైనా ఉపకారం జరుగుతుందా? 'చేనేత బట్టనే కొనండి' అని ప్రచారం చేయడానికి కొన్ని వ్యాన్లు కొంటారని తెలియవచ్చింది. వీటిలో సంచార దుకాణాలు ఏర్పాటుచేస్తారు. వీటిని నిర్వహించడానికి కొంత సిబ్బంది అవసరం. సరిగ్గా ప్రచారం సాగుతున్నదో లేదో చూడ్డానికి యింకొంత సిబ్బంది ఏర్పాటు చేయవలసి యుంటుంది. అంటే యీ సెస్సు నిధి వ్యాన్ల పెట్రోలు క్రింద, ఉద్యోగుల జీతపు రాళ్ళక్రింద మింగుడవుతుంది. యీ విధంగా చేనేత పారిశ్రామికుల ఉద్ధరణకోసం ఉద్దేశింపబడిన నిధి హారతి కర్పూరంలా హరించి పోతుందనుటలో ఎట్టి సందేహంలేదు.

సహకార సంఘాలకు అప్పులు; రెవెన్యూశాఖ పెత్తనం

కొత్తగా సొసయిటీల్లో చేరిన వారికి 25/- రూపాయలు అప్పు యిస్తామంటున్నారు. మూడు సంవత్సరాల వాయిదామీద తీర్చాలి. యిది పైకి ఎంతగానో బాగుంది. కాని యీ అప్పు పుచ్చుకున్న దగ్గర నుండి వచ్చే ప్రమాదాలేమిటో ఆలోచించాలి. యీ డబ్బు వసూలు చేసే బాధ్యత రెవెన్యూడిపార్టుమెంటుకు అప్పగించబడింది. దీనివల్ల నిత్యమూ కలక్టరుదగ్గర నుండి రెవెన్యూ ఇనస్పెక్టరు వరకు అప్పు యిచ్చిన దగ్గర నుండి వసూలు అయిపోయే వరకూ సొసయిటీల పీకమీద కూర్చునే ప్రమాదం ఉంది. ఇదివరకే నష్టాలలో ఉన్న సొసయిటీలు యీ అప్పు తెచ్చుకోవడమంటే కొరివితో తల గోక్కున్నట్టవుతుంది అప్పుడే సిక్కోలు జిల్లాలో కొన్ని సొసయిటీలు యీ అప్పు తెచ్చుకొని [illegible] పడ్డాయనే వార్త తెలుస్తోంది. పాతబాకీలే మెంబర్ల వద్దనుండి వసూలు చేయలేక నానా అవస్థలు పడుతున్న సొసయిటీలకు యీ కొత్త అప్పు తేవడానికి ఏమంత ఉత్సాహం ఉంటుంది? అందుచేతనే జిల్లాలో ఏ సొసయిటీ కూడా అప్పు తీసుకోడానికి ముందుకు రావడంలేదు. నేడు జిల్లాలో సొసైటీలన్నీ దాదాపు పని చేయడంలేదనే చెప్పాలి. శ్రీకాకుళం జిల్లాలోని 27 సొసైటీలలో నాలుగో అయిదో పనిచేస్తున్నాయంటే (అవీ పూర్తిగా కాదు) అతిశయోక్తి కాదు.

కొత్త సొసైటీల స్థాపన అసాధ్యం

ఇక కొత్తగా సంఘాలు స్థాపిస్తామంటూ ప్రభుత్వం దగ్గరనుంచీ ఉద్యోగుల వరకు ప్రచారం ప్రారంభించారు. ఇప్పటి స్కీమువల్ల కొత్త సొసైటీలు స్థాపించుట సాధ్యమా? కొత్తసొసైటీ స్థాపించుకోవాలంటే ముందుగా 6-4-0 చొ॥ 100 షేర్లు చేనేతవారు వసూలుచేసి సెంట్రల్ బ్యాంకులో జమకట్టాలి. ఆ తరువాతనే ప్రభుత్వం షేరు 1కి 18-12-0 లు చొప్పున అప్పు యిస్తుంది. అసలే వృత్తి లేక తిండిలేక నానా అవస్థలు పడుతున్న చేనేత పారిశ్రామికులు 6-4-0 కాదు కదా చిల్లిగవ్వకూడా భరించలేరు. ప్రభుత్వంయొక్క యీ విధానం పైకి ఎంతఘనంగా కనిపించినా ఆచరణలో ప్రభుత్వ డబ్బు ప్రభుత్వం దగ్గరే వుంటుంది. ప్రభుత్వానికి ప్రచారవిలువ దక్కుతుంది. చేనేత పారిశ్రామికునికి చిప్పచేతికొస్తుంది. అందుచేత కొత్త సొసైటీల స్థాపన ఊహాజనితం తప్ప వేరుగాదు.

చేనేతవారికి ప్రభుత్వ విరాళం

కొన్ని రాష్ట్రాల్లో (యు. పి. లో) చేనేతవారికి విరాళరూపంలో కొంత డబ్బు ప్రభుత్వం యిస్తానంటుంది. దీనివల్ల సమస్య పరిష్కారమై పోతుందని ఎవరైనా అనుకుంటే సాహసమే అవుతుంది. మన రాష్ట్రంలో 2 లక్షల 90 వేల మగ్గాలుంటాయి. అంటే 15 లక్షల జనాభావుందన్న మాట. 1 కోటి రూపాయలు విరాళమిచ్చినా ఈ సమస్య పరిష్కారంకాదు. తల 1కి 7-0-0లు దాదాపు గిడుతుంది. యీ 7రూపాయిలతో చేనేతపారిశ్రామికుని కుటుంబం జీవించగలదా ? కుటుంబానికి 35-0-0 లు యిచ్చినాఏమౌను? కొను వారంలో ఏమితింటారు ? ఏమి పెట్టుబడిపెట్టి వృత్తి కొనసాగిస్తారు ? ఏడ్చే పిల్లలకు బెల్లపుముక్క యిచ్చినట్లు చేనేత ప్రజల్ని బుజ్జగింపచూస్తోంది ప్రభుత్వం.

పరిష్కార మార్గం

అసలు చేనేత వృత్తి నశిస్తూండటానికి కారణం ఏమిటి ? ఒక రోజు నూలుధర పెరగడం, రెండో రోజు గుడ్డ విడుదల కాకపోవడం, మూడో రోజున మజూరీలు కిట్టకపోవడం యివన్నీ ఎల్లకాలం వుండవలసిందేనా ? మిల్లు పోటీ నుండి చేనేతను రక్షించలేమా? అనే ప్రశ్నలు నేడు మన ముందున్నాయి.

మిల్లు పోటీనుండి చేనేతకు రక్షణ

మన దేశ వస్త్ర పరిశ్రమ శాఖలో రెండు ప్రధానమైన అనుమాన శాఖలున్నాయి. (1) మిల్లుబట్టల పరిశ్రమ (2) చేనేత పరిశ్రమ. మిల్లుపరిశ్రమ పెద్దదగుటచేతను, ప్రభుత్వం పెట్టుబడిదారులదగుటచేతను చేనేత పరిశ్రమను నిర్లక్ష్యంచేసి మిల్లుపరిశ్రమకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి-ప్రభుత్వం ఆ పరిశ్రమకే ఎక్కువ సహాయం చేస్తోంది. మన దేశంలోని బట్టలవుత్పత్తి 2/3 మిల్లులలోనూ 1/3 చేనేతలద్వారాను జరుగుతున్నది. చేనేత పరిశ్రమ మీద రెండు కోట్ల జనం జీవిస్తున్నారు. వ్యవసాయం తరువాత యీ పరిశ్రమ మీదనే ఎక్కువ మంది ఆధారపడుతున్నారు. అందుచేత ప్రస్తుత పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయరాని పరిశ్రమ అనుటలో సందేహం లేదు. అందుచేత ప్రభుత్వం ఈ పరిశ్రమను మిల్లు పోటీనుండి రక్షించే బాధ్యత ఎంతైనావుంది. మనదేశ అవసరాలను, మన ప్రజల మోజునుబట్టి మిల్లులకు, చేనేతకు కొన్నిరకాల కేటాయింపు స్పష్టంగా జరగాలి. ఆ విధంగా ప్లానుప్రకారం కేటాయింపులు జరిగినపుడే మిల్లు పరిశ్రమనుండి చేనేత పరిశ్రమ రక్షింపబడగలదు. యింకో విధంగా పనిజరగదు. దీనితో పాటు యీ విధానం సరిగ్గా మిల్లులు అమలు జరుపుతున్నదీ లేనిదీ ప్రభుత్వం తనిఖీ చేస్తుండాలి అప్పుడే యీ విధానం ఆదరణకొస్తుంది.

నూలురేట్లు తగ్గించాలి నూలుమిల్లును కట్టాలి

ప్రస్తుతం చేనేతకు సప్లయిచేస్తున్న నూలుమిల్లులకు సప్లయిచేయబడే రేట్ల కంటె 15-20% వరకూ హెచ్చుగా వుంటున్నవి. దీన్ని అరికట్టాలంటే ప్రస్తుతం సెస్సునిధిలో కేటాయించిన ఆంధ్రరాష్ట్ర భాగంతో ప్రభుత్వమే నూలుమిల్లును నిర్మించాలి. ఆవిధంగా ప్రభుత్వ మిల్లులో తయారయే నూలు చాలా చౌకగా గిడుతుంది. ఈనూలు చేనేత వారి వినియోగం కోసం మార్కెట్టులో పెడితే, మిల్లు యజమానులు, ప్రభుత్వ మిల్లులో తయారైన చౌకనూలు పోటీని తట్టుకోలేక వారు తయారుచేసిన నూలు అదే రేట్లకు అమ్మక విధిలేదు. ఇంతేకాక యీ ఆంధ్రమిల్లులో నిరుద్యోగులుగా ఉన్న వారికి కొంతవరకు పని కల్పించవచ్చు. చేనేత వారు మిల్లుబట్టల పోటీకి దాదాపు నిలబడనూ వచ్చు. సెస్సు నిధిని ఈవిధంగా వినియోగించినపుడే చేనేతవారికి మేలు కలుగుతుంది.

దీనితోనే సరిపోదు. చేనేతబట్టపై సేల్సుటాక్సు తీసివేయటం, విదేశవర్తకవ్యాపారంలో ఎగుమతికి చేనేతబట్టను కూడా కలపడం ప్రభుత్వం అవసరాలకు కొనడం, రంగులు రసాయనములపై దిగుమతిసుంకాన్ని తగ్గించడం మొదలగు సదుపాయాలు కల్పించడం ద్వారాను, కో-ఆపరేటివు రంగంలో యిదివరకే బకాయిపడి సొసైటీ మొగం చూడడానికే నోచుకోలేని వేలాది చేనేత పారిశ్రామికుల బకాయీలనూ ప్రభుత్వం విరాళరూపంలో సొసైటీలకు యివ్వడంద్వారానూ చేనేతవారి సమస్య పరిష్కరింపబడగలదు.

రోజెంబర్గ్ దంపతులకై ప్రాణాలువిడిచిన లాయర్

'ఎమాన్యుయెల్ బ్లాచ్' ని పాములా వెన్నంటి పొట్టబెట్టుకున్న అమెరికన్ ప్రభుత్వం

రోజెన్‌బర్గ్ దంపతులనుగురించి తెలిసికున్నవారందరికీ ఆ దంపతుల తరపున వాదించిన లాయరు ఎమాన్యుయల్ బ్లాచ్ సుపరిచితుడే. రోజెన్‌బర్గు దంపతుల ప్రాణాల్ని బలితీసుకున్న అమెరికన్ ప్రభుత్వం ఆకలి అంతటితో తీరలేదు. క్రూరమృగంలా బ్లాచ్‌ని వేటాడింది. వేటాడి, వెంటాడి, ఆయన్ని మృత్యుగహ్వరంలోకి పడత్రోసింది.

బ్లాచ్‌ని వేటాడటంలో, అమెరికన్ సి. ఐ. డి. శాఖా, పెట్టుబడిదారీ పత్రికలూ, అమానుషంగా ప్రవర్తించినై.

న్యాయవాదుల్లో వున్న ఆయన స్వంతభవనంలో, బ్లాచ్ మృతకళేబరాన్ని చూచిన వారంతా కళ్లనీళ్లు పెట్టుకున్నారు.

బ్లాచ్ స్నేహితుడూ, జార్జిహ్వాలర్ అనే ఆయన, 'డైలీ వర్కర్' పత్రిక విలేఖరి, ఫిల్లిస్ రోజ్నర్‌తో యీక్రింది విధంగా చెప్పాడు :

"ఎమాన్యుయల్ బ్లాచ్ చాలా మంచివాడు; పెద్ద మనిషి; జాలిగుండెగలవాడు; న్యాయం కోసమూ, శాంతి కోసమూ, ప్రాణాలొడ్డి పోట్లాడే ధీరుడు.

"అమెరికన్ ప్రభుత్వం రోజెన్‌బర్గ దంపతులమీద, లేనిపోని నేరాలు ఆరోపిస్తూ, కేసు పెట్టింది. ఎప్పుడూ న్యాయంకోసం పోట్లాడే బ్లాచ్ ఆ దంపతుల పక్షం వహించాడు; లాయరుగా వారితరపున వాదించాడు. ప్రభుత్వం పెట్టినకేసును చిన్నాభిన్నంచేశాడు; ఆ కేసుకు ఆధారాలు లేవనీ, ఆ కేసు వట్టి కల్పితం అనీ న్యాయస్థానంలో ఋజువుచేశాడు. ఈ కల్పితమైన కేసుకు వ్యతిరేకంగా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సమీకరించాడు. ప్రపంచమంతా అట్టుడికినట్టుడికిపోయింది నేలనాలుగు చెరగులనించీ. ఆ దంపతులని ఉరికంబాలు ఎక్కించకూడదంటూ, ఉత్తరాలు నిరసనలు, వాషింగ్టన్‌కు చేరాయి. న్యాయం పక్షాన నిలబడి, అవిశ్రాంతంగా పోట్లాడే యీ న్యాయవాదిని చూస్తే అమెరికన్ ప్రభుత్వానికి కారం రాసుకున్నట్లయ్యింది.

"బ్లాచ్ చాలా సమర్థుడైన లాయర్; న్యాయవాది. న్యాయంకోసం పోట్లాడడంతోనే ఆయన జీవితం అంతా గడచింది. తలంతా నెరసింది. స్నేహితుల్ని చూచి, ఆ పనిచేసే మందహాసంలో అపరిమితమైనఆత్మీయత కక్కబరిచేవాడు. [illegible] 'గార్బ్స్' [illegible] పని చేసేటందుకు [illegible] డబ్బు [illegible] సుఖంగానూ, హాయిగానూ బ్రతికగలిగే వాడుగా కానూ.

"కాని, ప్రభుత్వ న్యాయస్థానాల్లో న్యాయానికీ, వాస్తవానికీ జరిగే ఘోర అన్యాయాన్ని చూస్తూ ఊరుకోలేకపోయాడు. దినదిన గండంగా పనిమించే అమెరికన్ ప్రభుత్వం నిరపరాధులైన యీ యూదు దంపతుల్ని-రోజెన్‌బర్గ దంపతుల్ని- బలి తీసుకోవాలని ప్రయత్నిస్తూంటే, బ్లాచ్ వచ్చి అడ్డుపడ్డాడు.

"ఎథెల్, జూలియస్ రోజెంబర్గుల ప్రాణాల్ని కాపాడేందుకు, తన సర్వశక్తుల్నీ ధారపోశాడు; వారి పక్షం వహించి, యెంతో నేర్పుగా వాదించాడు.

"కాగా ఆ దంపతులకి, బ్లాచ్ అంటేనూ, అతని న్యాయమైన నిష్పక్షపాత బుద్ధంటేనూ, గాఢమయిన విశ్వాసమూ, స్నేహమూ కలిగాయి. అమెరికన్ ప్రభుత్వం యెట్లాగూ తమ ప్రాణాల్ని బలితీసుకోబోతుందని ధృవపడింత తర్వాత, తమ బిడ్డలిద్దరినీ-మైఖేల్, రాబర్టులని - బ్లాచ్‌చేతులకు అప్పగించారు రోజెన్‌బర్గదంపతులు.

"ఆ పిల్లల్ని పెంచి, పెద్దవాళ్ళని చేసేందుకు చేయూతనివ్వమని, ఆవిధంగా రోజెన్‌బర్గదంపతులంటే తమకున్న ఆదరాభిమానాల్ని ప్రదర్శించవలసిందనీ, అమెరికను ప్రజలకొక విజ్ఞప్తి చేశాడు బ్లాచ్.

"ఇదీ బ్లాచ్ చేసిన నేరం! ఇంకేం! వెంటనే అమెరికన్ ప్రభుత్వపు సి. ఐ. డి. శాఖ ఆయన్ని [illegible] వేటాడటం మొదలు పెట్టింది. పగపట్టిన పాముల్లా, అతనెక్కడికి వెళ్తే అక్కడికి తయారయ్యేవారు సి ఐ డి. ఆ రోజెన్‌బర్గ దంపతుల బిడ్డల్ని వకీలు వెయ్యటం అనేకవిధాల వొత్తిడి పెట్టారు. చివరకు, ఆయన తన న్యాయవాద వృత్తికూడా సాగించేందుకు వీలు లేదని కేసుపెట్టారు; జీవనభృతికూడా సంపాదించుకొనేందుకు వీలు లేకుండా చేశారు [illegible] పత్రికలు [illegible] అనేకవిధాలుగా [illegible] బ్లాచ్ [illegible] ప్రచారం ప్రారంభించాయి.

"అమెరికాలో వున్న యిలాంటి దుష్టశక్తులన్నీ కలిసి, బ్లాచ్‌ని రాని, కంటూనె పెట్టినై; బ్లాచ్ అకాలమరణానికి దారితీసినై. న్యాయం కోసం, శాంతి స్వాతంత్ర్యాలకోసం ప్రజలు సాగించే పోరాటంలో, రోజెన్‌బర్గ దంపతుల ప్రక్కన నిలబడి, పోరాడుతూ, వారితోపాటు ప్రాణాలు విడిచాడు బ్లాచ్. బ్లాచ్ ఒక అమరజీవుడు!"

పిల్లల కథలు:

ఇంత చక్కని ఉదయం!

ఫెంగ్ పన్యా - ఫెంగ్

తూర్పున యిలా తెలతెల వారడం తరవాయి, అడవిలోని పిట్టలన్నీ గూళ్ళలోంచి బిలబిల లేచి, రెక్కలు తపతప కొట్టుకుంటూ బయటకు వచ్చేవి. ఆ అడవినిండా అన్నీ పెద్దపెద్ద చెట్లే! చెట్లనిండా గూళ్ళే. గూళ్లలో ఎన్నోపిట్టలు.

కలువ పువ్వులాగ ఆకాశం తెల్లబడేది. చీకటిపోయి వెలుతురు వచ్చేసరికి పిట్టలన్నీ కిలకిల కిచకిచకిచ మని అరుస్తూ రెక్కలు విసనికర్రలవలె విప్పుకునేవి. చెట్ల కొమ్మలమీంచి దాట్లు వేస్తూ గెంతులువేస్తూ ఆకాశంలోకి గాలిపటాలలాగ రివ్వురివ్వున ఎగిరిపోయేవి. మరి కొన్ని పిట్టలు చెట్లకొమ్మల మీద కూచుని పాటలు; ఇంచక్కనిపాటలు పాడేవి. వడ్రంగి పిట్ట పొడుగాటి ముక్కుతో చెట్ల మానుల్ని మద్దెలగా వాయించేది. పిచికలు కిచకిచమనేవి. కోయిల కుహూకుహూ మనేది. తీయతీయని గొంతులతో ఎర్రని నోళ్ళను తెరచి, కమ్మనిపాటలు పాడుతుంటే పిట్టలు ఎంతబావుంటాయనుకున్నారు! గులకరాళ్ళమీద చిన్న సెలయేరు ప్రవహిస్తున్నట్టు, పిట్టల సంగీతం, వసుగత్తేది. చిక్కని అడివి. చక్కనిఆకాశం. ఆకాశంనిండా తెల్లని కాంతి. నల్లని చీకటిపోయి, తెల్లని వెలుగు కనిపించేసరికి పిట్టల ఆనందం చెప్పనేలేము. ఇక పిట్టల హుషారు అడిగేరా ! వోః! చెప్పలేనంత సరదా వేసి, "ఏమర్రోయ్ ! ఏమర్రోయ్ ! తెలవారి పోయింది. సూర్యుడదిగోనర్రా! ఎర్రగా! రండర్రా రండి !" అంటూ సంతోషంతో వొకర్నొకరు పిలుచుకుంటూ కేరింతాలాడేవి.

ఉదయిస్తున్న సూర్య బింబం; పసిపాప చేతులవంటి చక్కని నున్నని గాలులు; గాలులకు ఊగేచెట్ల రెమ్మలు; రెమ్మల ఆకులమధ్య దోబుచులాడే పూలూ, పిందెలు, కాయలూ, ...ఉదయం ఎంతో బావుంది. ఉదయం ఎప్పుడూ బావుంటుంది !

పిట్టలు ఊరికే పాటలు పాడుకుంటున్నాయి. ఆటలు ఆడుకుంటున్నాయి. పెళ్ళివారి విడిదిలాగ అడవి అంతా సందడే ! పిట్టలు చేసే యీ అలికిడి విని ఇంత సేపూ నిద్రపోతున్న ఉడతకి మెలుకువ వచ్చేసింది. రాత్రి సరిగా నిద్రపట్టనేలేదట ! ఉడత ముండకి కోపం వచ్చేసింది.

కోపంవచ్చి "హాత్తేరీ! నా నిద్ర పాడు చేస్తారటర్రా ! పొండి పొండి ! దిక్కుమాలిన గోలా అని ! వసపోసిన పిట్టల్లా యిందాకట్నుంచీ ఒకటేఅల్లరి!" అంటూ పిట్టల్ని హుంకరించింది

"ఏమిటమ్మో! ధాంధూం మంటున్నావ్ ! మేం, నీకు గులాముల మనుకున్నావా ! " అని గద్దించింది పిట్టంత. "బాగుంది, బాగుంది...... ఝాము పొద్దెక్కినా పక్కమీంచి లేవకుండా పడుకుందుకు, నీలాగ మేం కుంభకర్ణులంకాం !" అంది పిచిక.

"చూడుచూడుమరి. అప్పుడే కరకర పొద్దు పొడిచింది. సూర్యుడు ఉదయిస్తున్నాడు !" అంది కోయిల.

"ఉదయించడం, ఉదయించడం ! రోజూ సూర్యుడు వస్తూనే వుంటాడు ! ఇందులో ఏముంది గొప్ప ? రోజూవచ్చే సూర్యుడికీ, రోజూవచ్చే పొద్దున్నకీ విసిగి విసిగి చచ్చిపోతున్నాను !" అంది ఉడతముండ. ఉడతకింకా నిద్రమత్తు వదల్లేదు మరి !

ఉడతమాటలు పిట్టలు వినలేదు. పాటలు పాడడం మానలేదు. ఉడత వినుక్కుంటూనే వుంది: "పొద్దున్న బాగుంటుందిట. ఉదయం అందంగా వుంటుందిట ! సూర్యబింబం సొగసట ! నయం, నయం ! ఈ పిట్ట ముండలకి మతిపోయింది ! రోజూవచ్చే పొద్దున్నే! రోజువచ్చేఉదయమే! రోజూ కనిపించే సూర్యబింబమే! ఇందులో ఏముంది గెంతడానికి? ఛ ఛ... పిట్టలగోల!" అంటూ పైకి కసురుకుంటూ ఉడత బిగ్గరగా అరిచింది. "పొండిపొండి! గూళ్ళలోకి పోయి పడుకోండి" అని కూకలేసింది ; కేకలేసింది.

ఉడత కేకలు విని, అడవిలోని పెద్దచెట్టు అందికదా: "ఉడతా! ఉడతా ! ఉదయాన్నెందుకేడిస్తావ్ ? అవునవును.ఉదయం ఇంచక్కావుంటుంది! రోజూవచ్చినా సరే, ఉదయం బావుంటుంది!"

"బావుంటుందేం ! రోజూ వచ్చేదేకదా?'' అని అడిగింది ఉడత.

"మరి నాకు అయిదొందల ఏళ్ళు వచ్చాయి. ఇన్నేళ్ళనుంచీ చూస్తున్నాను. నాకు ఉదయం ఎప్పుడూ ఇంచక్కావుంది! నాకే కాదు, అందరికీఅంతే! ఉదయం బావుండదని ఇన్నాళ్ళకి నువ్వొక్కత్తెవే అంటున్నావు. ఇంతవరకూ ఎవరూ అనలేదులే!'' అంది చెట్టు.

చెట్టుకవతల కొంచెం దూరంలో కొలను వుంది. కొలనులో వికసించిన తెల్లని ఎర్రని కలువలు! కొలనులో ఇంతసేపూ ఈదుతున్న బాతులు ఉడత అంటున్న మాటలువిని వొడ్డుకివచ్చాయి. "నిజం నిజం; చెట్టుచెప్పింది అక్షరాలా నిజం. ఉదయంమాకెప్పుడూ అందంగా ఆనందంగా వుంటుంది. ఇంచక్కని ఉదయం !" అన్నాయి బాతులు. ఒడ్డునవున్న కప్పలు సైతం "ఉడతమాటలతో మనకేంపని? ఉదయం యెంతబావుందో! రండర్రా రండిరండి! నీళ్ళల్లో ఆడుకుందాం !" అన్నాయి.

"ఉడత ముండ యింకా బుజ్జిది! రండర్రా రండి! దాని మాటలకేం మెచ్చు? చూడండర్రా చూడండటు! ఎంతబావుందో ఆకాశం!'' అంటూ పాలపిట్ట గాలిలోకి తుర్రున ఎగిరి పోయింది.

ఆకాశం నలుమూలలకు సన్నాయి వాయించినట్లు పిట్టలన్నీ పాటలు పాడుతుంటూ, రివ్వురివ్వున ఎగిరిపోతున్నాయి. సంతోషం పట్టలేక గాలిలో గిర్రుగిర్రున రింగటాలు కొడుతున్నాయి. చిన్నిచిన్ని బుల్లిబుల్లి మబ్బుల్ని తోసుకుంటూ సూర్యబింబం ఉదయించింది. ఆకాశంలో పేదరాసి పెద్దమ్మ కుంకుమ ఆరబోసుకుంది. ఆకాశమంతా ఎర్రన; గులాబిపూవ్వులాగ, దానిమ్మ పువ్వులాగ, ఆకాశం యెంత బావుందో! ఆకాశం ఎరుపుకు అడవిఅడవి అంతా ధగధగ ప్రకాశిస్తోంది. అడవేకాదు. అడవిలో కొలను; కొలనులో తామరలు. సూర్యరశ్మిసోకిన ప్రతిఅంగుళం జాగా, మెరిసిపోతోంది ! మబ్బులు. మబ్బుల మధ్య సూర్యబింబం. మబ్బులు. మబ్బుల యివతల సూర్యబింబం.

ఆకుపచ్చని, ఎర్రని, పసుపుపచ్చని, నీలినీలిపిట్టలు జట్టులు జట్టులుగా గుంపులు గుంపులుగా ఈలలు వేస్తూ గాలులతో ఎగురుతు పోతూ, పాటలు పాడుతూ ఆకాశంలో గిర్రు గిర్రున చక్రీలు కొడుతూ ఎంత ఆనందంగా వున్నాయనీ ! కిలకిలకిల కిచకిచకిచ మని పాటలు ! బోలెడన్ని పాటలు !

తూర్పున సూర్యబింబం ఉదయించింది. ఎర్రని సూర్యబింబం. అమ్మ నుదుటనున్న కుంకుమ బొట్టువంటి గుండ్రని సూర్యబింబం !

పిట్టల పాటలు, ఎర్రని ఉదయమూ చూసి ఉడతపిల్లకూడా కళ్లు నులుపుకుంటూ లేచింది. లేచి ఎర్ర గులాబిలా వున్న సూర్య బింబాన్ని చూసి "అహోయ్ ! ఎంత బావుందో ఈ ఉదయం ! ఇంచక్కటి ఉదయం!" అంది ! "ఉదయం ఎపుడూ బావుంటుంది ! ఉదయ కాంతి శరీరానికీ మనసుకూ మహామంచిది !" అంది చెట్టు.

"నిజం ! నిజం ! రోజూ పొద్దున్నే లేచి, ఉదయాన్ని చూస్తాను ! ......ఇంచక్కటి ఉదయం !" అంది ఉడత !

సినిమా

వార్తలు

'నిరుపేదలు'

గోకుల్ పిక్చర్సువారు "నిరుపేదలు" అనే చిత్రాన్ని చాల త్వరలో పూర్తిచేసి మార్చి నెల 2వ తేదీన ఆంధ్ర ప్రజలకందించనున్నారు. ప్రముఖ పాత్రలుగా నాగేశ్వరరావు, జమున, సురభి బాలసరస్వతి, చదలవాడ కుటుంబరావు మొ॥ నటించిన చిత్రం. పల్లెటూరు, పిచ్చిపుల్లయ్య చిత్రాలను జయప్రదంగా నిర్వహించిన తాతినేని ప్రకాశరావుగారి దర్శకత్వం. చమ్రియావారి విడుదల.

"పెద్దమనుష్యులు"

ఆంధ్ర సినిమా రంగంలో ఉత్తమ చిత్రాలకు పేరుగాంచిన వాహినీవారు "పెద్ద మనుష్యులు" అనే చిత్రాన్ని పూర్తిచేశారు. మార్చి 11వ తేదీన ఆంధ్రలో విడుదల చేస్తున్నట్లు తెలుస్తుంది. లింగమూర్తి, రామచంద్ర కాశ్యప, గౌరీనాథశాస్త్రి, రేలంగి, జూనియర్ శ్రీరంజని మొ॥ నటించినారు.

చక్రపాణి

భరణీ పిక్చర్స్‌వారి నవ చిత్రము "చక్రపాణి". భానుమతి, నాగేశ్వరరావు నాయికా నాయకులుగా నటించారు. డైరక్టర్, రామకృష్ణ. మార్చి 19 లేక 26 తేదీలోపల నవయుగ ఫిలిమ్స్‌వారు విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

బూట్‌పాలిష్

రాజకపూర్ ఫిలింస్‌వారి "బూట్ పాలిష్" చిత్రం త్వరలో ఆంధ్రలో విడుదల కానున్నది.

గోల్కొండ ఖైదీ

"గోల్కొండ ఖైదీ" గేవాకలర్ చిత్రం. ప్రేమనాథ్, బీనారాయ్, [illegible] నటించారు. [illegible] ప్రొడ్యూసర్ అండ్ డైరక్టర్. 1942 స్వాతంత్ర్య పోరాటంలోని ఒక ఘట్టాన్ని చిత్రించిన కథ. ఆంధ్రలో నవయుగ ఫిలింస్ వారిచే విడుదల కానున్నది.



సులేఖా

కొనుటకే మేలు ఇంకీ

లోకములో ప్రఖ్యాతిగాంచి వ్రాయుటకు తగిన ఇంకీ

(అన్ని షాపులలోను దొరుకును) S 100

SULEKHA WORKS LTD. SULEKHA PARK, CALCUTTA

PHONE: PARK 4267

ప్రేమచంద్ : గోదాన్

(3 వ పేజీ తరువాయి)

యిదివరకే ఏర్పడింది. "ఎక్కడికి బయల్దేరాయమ్మ యిలా ! నా కూతుర్ని" అని పిలిచింది ధనియా.

నోహారి కేలాగో విస్మయం కలిగింది కాబట్టి, ప్రణామప్రాయాన్ని తన కనుకూలంగా మాటల్లో వాళ్ళని చూస్తోంది. వచ్చి, నిలబడింది.

ఆ పాతపుస్తకం వొకసారి పరీక్షగా చూసి, "యేం ? యిట్లా దారి తప్పొచ్చావు ?" అనడిగింది ధనియా.

"ఆఁ యేఁమీలేదు. మిమ్మల్నే చూడటానికొచ్చా. అమ్మా యెట్లావున్నావు ?"

"యేఁవోఁనమ్మా. దేవుడి దయవల్ల." అని సందిగ్ధంగా మాట్లాడింది ధనియా.

"అదిగూడా జరిగిందనిన్నానే."

"ఆఁ, జరిగినట్టేలే."

"నన్నుగూడా పిలుస్తారా పెళ్ళానికి ?"

"నాబిడ్డ నీబిడ్డగాదూ ? యింకా నిన్నుగూడా పిలవాలి !"

"యేంటేం పెడతానన్నారు ? నన్నుగూడా చూడనివ్వు"

ఏమని చెప్పాలో తోచలేదు ధనియా. హోరీ కలిపించుకున్నా, దేంట లోకే, 'యింకా యేఁమీ సామాను తెప్పించలేదు. ఏనా కుదిరినన్నా దానంగ తేగా. సామానందుకులే' అంటూ.

నోహారి నమ్మలేకపోయింది. "ఎంత లేదన్నా పెద్దమ్మాయిగా. బాగానే చేస్తారేమో చెప్పి" అన్నది.

వున్నవాళ్ళకేం తెచ్చిపెడతాయి లేని వాళ్ళే కష్టాలు అన్నట్లు నవ్వాడు హోరీ.

"నీకు మాత్రం తెలుసుంటేఁవుంది ? డబ్బుంటేగా బాగా చెయ్యటానికి?"

"నువ్వు, నీ కొడుకూ. ఎంతమంది సంపాదించాలేంటి ? చెబితే నమ్మేట్టుండాలి."

"కొడుకంత మంచాడైతే యిలాంటి టాలన్నీ యెందుకు ? ఒక వుత్తరం ముక్కగూడా రాసి పడేయట్లేదు; యింకా డబ్బేం పంపిస్తాడు ? రెండేళ్లవుతున్నాయి; వొక్క ఉత్తరం ముక్కగూడా రాసిన పాపానపోలేదు."

ఇంతలోనే సోనా గూడా ఎడ్లని తోలుకు వచ్చింది. నెత్తిమీద పచ్చని గడ్డిమోపెత్తుకుని యౌవనం తొణికిసలాడుతూన్నా, బాలికలా అమాయకంగా వుంది. వచ్చి గడ్డిమోపక్కడ పడేసి, యింట్లోకెళ్ళింది.

"పిల్ల బాగానే పెరిగింది" అన్నది నోహారి.

"ఆడపిల్లలు పెరగటానికేంతే. పోట కూర కాళ్ళకి మల్లె పూరికినే పెరిగిపోతారు" అన్నది ధనియా.

"పెళ్ళికొడుకు మంచాడేనా ?"

"మంచాడే మరి. డబ్బుగూడా తీసుకొస్తే యీ నెల్లోనే ముహూర్తం పెట్టుకుందామనుకుంది"

నోహారి లోతైన మనిషిగాదు. ఈ పెళ్ళికెంత డబ్బుగూడా మాట కట్టింది; అంత డబ్బు తన దగ్గరుంటది అందరికీ తెలియాలి; సోనా పెండ్లికయ్యే దక్షిణ కీర్తి గూడ దక్కుతుంది. ఊరంతా చెప్పుకుంటారు. నోహారి దగ్గర యింత డబ్బు ఎట్లా వచ్చిందా అని అందరూ ఆశ్చర్యపోతారు. చాలా మంచిదని కూడా చెప్పుకుంటారు. ధనియా, హోరీ కలిసి, ఇంటింటికీ వెళ్లి తన మంచి తనాన్ని వర్ణించి, వర్ణించి చెప్పుకుంటారు. ఊళ్లో తన గౌరవం ఇనుమడించుతుంది. ఇపుడంటే ఊరంతా వ్యతిరేకంగా వుందిగాని, తను సహాయం చేసిన సంగతి తెలిస్తే, నోళ్లు పడుతుంది. ఈ ఆలోచనతో పుల్కితురాలైపోయింది నోహారి.

"ఏదో కొద్దిగా కావాలంటే, నా దగ్గిర పుచ్చుకొని పనిజరిపేసుకోండి. తర్వాత వున్నప్పుడే యిద్దురుగాని" అన్నది నోహారి.

భార్యా భర్తలిద్దరూ తమ చెవుల్ని తామే నమ్మలేకపోయారు; నోహారికేసి చూశారు. లేదు; నోహారి పరాచికం ఆడటంలేదు. ఆ ఇద్దరి కన్నుల్లోనూ ఆశ్చర్యమూ, కృతజ్ఞతా సందేహమూ, కిగ్గా మిళితమైపోయినై ఎంత చెప్పినా, లోకులనుకున్నంత చెడ్డది గాదు నోహారి.

"మీ గౌరవం పోయినా నా గౌరవం పోయినా ఒకటే. మిమ్మల్ని నవ్వితే నన్ను నవ్వినట్టు గాదూ ? యింతకాలందాకా యిట్లాపరాళ్ళచుట్టరికమాయెరి !" అని అన్నది మళ్ళీ నోహారి.

"నీ యింట్లో డబ్బుంటే నా యింట్లో వున్నట్లేగా. ఇంకెక్కడైనా దొరుకుతయ్యేమో చూస్తాను. పైట దొరికితే యింట్లోవి కదిలించటం దేనికులే." అన్నాడు హోరీ సంకోచిస్తూ.

"అంత గాకపోతే... ..." అంటూ సమర్థించింది ధనియా.

"అదికాదూ. యింట్లో డబ్బుంటే పిధినపడి యెవరిస్తారేమ్స్తారని, తిరగటం దేనికు ? పైట అప్పు తెచ్చుకుంటుంటే మాటలా. వడ్డీ యివ్వాలి. నోటువిల్లు కాసుక్కోవాలి; సాక్ష్యులు తేవాలి. రానినాడికివ్వాలి. యిస్తానన్నవాడి కాళ్ళు పట్టుకోవాలి. ఎందుకొచ్చిన బాధయిదంతా. ఆఁ నా డబ్బు పట్టుకోకూడదనుకుంటే, ఆ మాటేను" అని, నేనూ మీరు కావలసినవాళ్ళగా అన్నట్లు మాట్లాడింది నోహారి.

"ఛా ఛా ! అదికాదు నోహారి ! నువ్వు చెప్పేది నిజమేననుకో. ఇట్లా వుంటే, యింకొకళ్ళదగ్గర చెయ్యి చాచటం దేనికు ? ఏనా మనిషి మాట: యీ వ్యవసాయాన్నిట్లా నమ్ముకొని నీకేదన్నా అవసరం వొస్తుందనుకో, నా దగ్గర డబ్బులేకపోతే నీకూ కష్టమే వస్తుంది; సిగ్గుతో తలదించుకోవాలి. అందుకనిగానీ, లేకపోతే నీ దగ్గర పుచ్చుకోటానికేం" అని, సర్ది చెప్పాడు హోరీ.

"ఇప్పుడు నాకేఁమీ తొందర్లేదులే"

"ఐతే నీదగ్గరే తీసుకుంటాం. కన్యాదానం పుణ్యంగూడా, బయటివాళ్ళకి పోకుండా నీకే దక్కుతుంది !"

"ఏమాత్రం కావాలి ?"

"నీ దగ్గరెంతుంటేమిటి ?"

"వందుంటే చాలా ?"

హోరీ ఆశపడ్డాడు. దేవుడి దయుంటే యిట్లావుండాలి; గుంజగలిగినంతా గుంజుకోవటమే మంచిది.

"వందేవుంటే వందలో కలిసిపోతుంది; ఐదువందలుంటే ఐదువందల్లో పోతుంది. పిండికొద్దీ రొట్టె" అన్నాడు.

"నాదగ్గర రెండొందలున్నై. అంత పట్టుకెళ్ళొస్తా నేను."

"ఇంకేఁ! చిత్రంగా జరిపోతుంది. యింట్లో బియ్యంగూడా వున్నయి. నరేగానమ్మా నువ్వింత మంచిదానివని తెలిదూ అనుకోలేదమ్మా. ఊరోళ్లల్లో యెవళ్ళు నవ్వుకొంటున్నారు. ఆదుకోవాలంటే మాత్రం ఒక్కత్తువుండి వచ్చింది? చల్లటికళ్ళ తలచుకోవాల్సి వుమ్మా నీపేను."

దీపాలు పెట్టే వేళయింది. కొద్దిగా చలిగా గూడవుంది. ధనియా లోపలికి వెళ్ళి, కుంపటి తీసుకొచ్చి, దీపం వెలిగించింది. ఆ దీపం వెలుతురులో ఆకులు లాడి నోహారి, సాక్షాత్తూ లక్ష్మీ దేవిలా కూర్చుని వుంది. ఆ ఆనంద కళ్ళల్లో సన్న దయత మెరిసిపోయింది; బుగ్గలమీద సిగ్గు దొంతరలు గూడ కట్టుకున్నాయి; పెదవులమీద సుత్రోణ నృత్యం చేసింది.

ఇంకాసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్న తర్వాత, ఇక వెళ్ళొస్తానంటూ లేచి నుంచొంది నోహారి. "ఇవ్వాళ లోగా పొద్దుగూకిపోయింది గానీ. రేపొచ్చి, పట్టికెళ్ళండి డబ్బు" అంటూ యింటిముఖం పట్టింది.

"పద. నేనుగూడా వచ్చి పంపిస్తా యింటిదాకా" అన్నాడు హోరీ.

"వద్దులే, కూర్చో, నే వెళ్ళగల్ను లే."

"అదేంటన్న మాట. నిన్ను భుజాలమీదెక్కించుకెళ్ళి దింపి రావాలనిపిస్తాంటే"

నోఖేరాంగారి చావడి, పూరి బయట, పెడగా వుంది. అందుకే పూరి బయట దారంటే వెళ్ళవచ్చు; ఇద్దరూ కలిసి ఆదారినే బయల్దేరారు. నాలుగువైపులా నిశ్శబ్దంగా వుంది.

"శాస్త్రి ఆయిన్తో మాట్లాడి మంచి పెద్దా చెప్పాడూ. పలుగుర్లో వుంటూ నవ్వాడు తంతో నాలిక్కిమల్లె వుండ పోతే బద్ధలుగుడుతుంటారా? చేసి, యెవళ్ళో చూసినా వొకటే పోట్లాట. సుఖ్యాన్ని నన్నింట్లో కూర్చోబెట్టి, తిండి పెట్టలేవాడు; కోపంతో కూలి కెళ్ళి నాలుగుడబ్బులు తేగ తప్పగాయ బయటికెళ్ళి తరవాత యెవరితోనూ మాట్లాడకుండానూ, నవ్వకుండానూ వుంటే జరుగుతుందా ? అదికాదు; నాకంకాళ్ళమాదిగా కిల్లి నవ్వగానే యేగంచేస్తానట? చేసేదన్నా రాజీనామం చేస్తున్నా నా యెవళ్ళూ నన్ను చూడకుండా వుండటానికి? ఏయెండకా కొడుకు కట్టాలి; తప్పతుందా? యీ కాళ్ళు నేతుల్లా గారంటే యేమిటీ లాభం? ఈనాడు నెలకు 8 రూపాయిలిచ్చుకుని, పాలేరుతనం చేస్తానన్నానా లేదా ? వెనక్కి యెవళ్ళో పాగాళ్ళు కోల్పోయాలి. అందరి బయట షెడ్డులో అన్నాడట! పెనిమిటితోడం పెడతాడా? యెవళ్ళనూ ఈడ్చే సాగం చేసినా యింటలో; అందుకని ఇప్పుడు కూలి చెయ్యడమంటే నవ్వుతున్నారా? ఆ పనికేపోయే సన్నటి కాస్తేపు కొడుకులు దగ్గరికెళ్ళి కూచోవాలి సొంతానికి మళ్ళీ తిరిగెళ్ళుతానంటాడు. నా గుండె తెగ్గోస్తున్నాడనుకో" అన్నది నోహారి.

"ఆఁ, భోలా ఎప్పుడూ అంతేలే. యింత వసితనమైతే యెట్లా ? నరేలే నే చెబుతాలే." అని సద్దిచాడు హోరీ.

"రేపొద్దున్నే వస్తావుగా డబ్బు పట్టికెళ్ళడానికి ?

"మరిరాకేంకోతలు..."

"ఆఁ సిగ్గిడెప్పుఁ జీలక్రానూ! నాకు తెలవదులే; డబ్బు తీసుకుని యెగేసే మనిషిని కాదని"

ఇంతలో నోఖేరాంగారి చావడి వచ్చింది. నోహారి లోపలికి వెళ్లి పోయింది. హోరీ యింటికి మళ్లాడు.

భారత్ క్రాస్ వర్డ్స్, 75 హారిస్‌రోడ్, మద్రాసు - 2
81 వ వార ఫలితం 122222111121
అడ్జుడికేషన్ కమిటీ సభ్యులు: (1) శ్రీ యస్. కె. ఛటర్జీ, M.A. (హిస్టరీ ఇంగ్లీషు) అత్తువంపట్టి, కొడైకెనాల్. (2) శ్రీ కె. శ్రీనివాస రెడ్డి బి. ఎ., బి యల్., అడ్వొకేట్, కొండూర్పూర్. (3) శ్రీ కె. మహమ్మదాలీ, బి. ఏ., యల్. టి. హెడ్మాస్టర్, బి యమ్ యస్. సైదాపేట్ (4) శ్రీ బి. నరసింహారావు, బి. ఏ., బి యల్., అడ్వొకేట్, నెల్లూరు (5) శ్రీ కె. శివరామ పువ్వులు, డైరెక్టర్, T. U. C. S. మద్రాస్-2
ఈ నెల బంపర్ బహుమతి రు. 20 000 మద్రాస్, ముగింపు తేది 5-3-54
ప్రతివారం క్రొత్తదనం, దీనిని ఏవిధంగానూ కాదనలేరు.

సామ్రాజ్యవాద దేశాల అంతరంగిక స్పర్ధలు

[3 వ పేజీ తరువాయి]

రాలు జరుగుతూనే వున్నాయి. అమెరికనుల బెదిరింపులు ఆర్థికవిధానాన్ని మార్చలేవనీ, ఆర్థిక అవసరాల్నిబట్టే ప్రతిదేశమూ తన ఆర్థికవిధానాన్ని రూపొందించుకొంటుందని మరొకసారి బుజువైంది.

3. నెరు ఓనర్షిగా, ప్రపంచంలో వున్న పెట్టుబడిదారీ మార్కెట్లలో యింగ్లండుకు స్థానంలేకుండా చేస్తోంది అమెరికా. 1946 నుండి 51 వరకూ జరిగిన అమెరికను ఎగుమతులు, దిగుమతుల కంటే, రెండింతలు అయినవి. దీనితో పోల్చిచూస్తే, బ్రిటనుకు విదేశాలలో వున్న పెట్టుబడులు, యుద్ధానికి పూర్వంవున్నవాటికంటె చాలా తక్కువగా వున్నయి. (1949 లెక్కలు)

4. అత్యవసర వస్తువులపట్ల అవలంబించే విధానంలో, యీ రెండు దేశాల మధ్యనున్న స్పర్ధ మరింత తీవ్ర రూపంలో ప్రస్ఫుటమౌతూంది. ఉదాహరణకి, తగరం, వుక్కు, నికెల్, పెట్రోలియం లాంటి తీసుకోండి. అందులో మొదటి మూడువస్తువుల్నీ ఇంగ్లండే ప్రపంచం మొత్తానికి సుత్తవ్యాపారం చేస్తోంది. సామాన్యంగా, యీ మూడు వస్తువుల్నీ, అవసరమైన నిలవలుగా కొంటూండే అమెరికా, అకస్మాత్తుగా యీ వస్తువుల్ని కొనటం మానేసింది. దాంతో యీ వస్తువుల ధరలు, వొక్కసారిగా పడిపోయినయి. ఫలితం 1951 లో స్టెర్లింగు ప్రాంతం అంతటిలోనూ మరో క్రొత్త సంక్షోభం కలిగింది.

అమెరికనులు చేసే యీ తంత్రాల్నన్నిటినీ చూసి, యీ 'మిత్రకేళం' నుంచి యెంతదూరంగా వుంటే అంత మంచిదని ఇంగ్లండు కోరిక. అందుచేతనే, మిగతా అధినివేశ రాజ్యాలతోనూ, పాశ్చాత్య యూరపుతోనూ వున్న వ్యాపార సంబంధాలను దృఢతరం చేసుకుంటూ, తన సంబంధాల్ని విస్తరించుకోవాలని, బ్రిటిషు రాజకీయవేత్తలు ప్రయత్నిస్తున్నారు.

వలసరాజ్యాల కోసం బహిరంగపోరాటం

వలసరాజ్యాల కోసం సామ్రాజ్యవాద దేశాలలో వున్న స్పర్థలు ఇంకా యుద్ధరూపాన్నైతే దాల్చలేదు. కాని ఆర్థికంగాను, రాజకీయంగాను, చివరికి సైనికంగానూ గూడ, అమెరికా, చాలా వలసదేశాల్లో కాలూనటం ప్రారంభించింది. అందుచేత ఆయా వలస దేశాల్లో రాజకీయాధికారం వున్న సామ్రాజ్యవాద దేశాలకు నిప్పులు తొక్కినట్లుగా వుంది.

వలసదేశాల్లో సామ్రాజ్యవాద దేశాలకున్న రాజకీయాధికారం, ఆ వలస దేశాలను ఆర్థికంగా దోపిడీ చేసేందుకు చాలావరకు వుపకరిస్తుంది. కాని, యీ దోపిడీ విధానం సాగేందుకు, రాజకీయాధికారం తప్పకుండా వుండవలసిన అగత్యంయేమీ లేదని లెనిన్ యిదివరకే నొక్కి చెప్పాడు. అట్లాగే అమెరికాకూడ, పేరుకు అమెరికా వలసదేశమన్నది వొక్కటీగూడా లేకపోయినా, ప్రపంచంలోకెల్లా పెద్దదైన వలస సామ్రాజ్యానికి అధిపతి అయింది.

వలసదేశాల మార్కెట్లకోసం జరిగే పోరాటం, యిప్పుడు, యింకొక నూతన రూపం దాల్చింది. వలసదేశాన్ని పాలిస్తున్న సామ్రాజ్యవాద దేశాలు, మా స్వామ్యం మా స్వామ్యం అని అమెరికా ఆస్వామ్యాన్ని అంగీకరించటంలేదు. కాగా అమెరికా వొక కొత్త యెత్తు వేస్తుంది. రాజకీయాధికారాన్ని మాత్రం ఆ సామ్రాజ్యవాద దేశాల చేతుల్లోవుంచి, ఆర్థిక పెత్తనాన్ని మాత్రం తనగుప్పిట్లో వుంచుకుంటోంది. ఇట్లా, నెమ్మదిగా, వలస రాజ్యాలలో యీ సామ్రాజ్యవాద దేశాలకున్న స్థానాన్ని అమెరికా గుంజేసుకుంటోంది.

'యూరపు కూటమి' నినాదం వెనుక వున్న 'బండారం'

'స్వేచ్ఛా వ్యాపారం' కావాలనీ, 'విస్తృత ఉత్పత్తికి అవకాశం' కావాలనీ అంటూ, ఇంగ్లండునూ, తదితర యూరపు సామ్రాజ్యవాద దేశాలనూ, అమెరికా వత్తిడి చేస్తోంది. అట్లా ఐతే, ఆయా దేశాలలో స్థానికులకున్న అవకాశాలే తమకు గూడ కలుగుతాయని అమెరికా యెత్తు వేస్తోంది.

ఈ వుద్దేశంతోనే యూరపులోని సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ దేశాలన్నీ కలిసి, వొక 'ఐక్య ఆర్థికవ్యవస్థ'ని ఏర్పరచుకోవాలని, అమెరికా కోరింది. ఈ యెత్తు పారినట్లయితే, సుంకాలు విధించటంలో వున్న పక్షపాతం పోతుంది. దాంతోపాటు, ఆయా పెట్టుబడిదారీ దేశాల్లోనూ, ఆయా దేశాల వలసరాజ్యాల్లోనూ గూడ, అమెరికా ఆర్థిక పెత్తనం వహించేందుకు వీలు కలుగుతుంది. ఈ యెత్తును గ్రహించబట్టే, ఇంగ్లండు, ఆ 'వ్యవస్థ'లో చేరేందుకు అంగీకరించలేదు.

ఫ్రాన్సు, అమెరికాలమధ్య వైషమ్యం

ఫ్రాన్సు, అమెరికను దేశాలమధ్య గూడ స్పర్ధ నానాటికీ యెక్కువౌతోంది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసేటప్పటికి ఫ్రాన్సు దేశం బలహీనం ఐపోయింది. ఈ అదను చూచి అమెరికా తాను 'సహాయం' చేస్తానంటూ వచ్చి ఫ్రాన్సుకున్న వలస రాజ్యాల నిర్వహణలోనూ, అంతరంగిక విధానంలోనూ, జోక్యం కలగచేసుకోవడం ప్రారంభించింది.

దేశం ఆర్థికంగా చాలా బలహీనంగా వుండడంచేత, తన వలసరాజ్యాలను కాపాడుకునేటందుకైతేనేమి, అట్లాంటిక్ ప్రాంతంలో జరిగే ఆయుధోత్పత్తి పోటీలో సరిసమ్జీగా వుండగలందుకైతేనేమి, ఫ్రాన్సుదేశం అమెరికా సహాయాన్ని అంగీకరించింది.

ప్రస్తుతం ఫ్రాన్సుదేశంలో ఆర్థిక పెత్తనం అంతా అమెరికా చేతుల్లోనే వుంది. టునీషియా, మొరాకో, సూడానుక్, ఇండోచైనా మొదలైన ఫ్రాంసు దేశపు వలస రాజ్యాలలో అమెరికా స్వంతస్థావరాలని నిర్మించుకోవాలని చూస్తోంది. ఫ్రెంచి వుత్తర ఆఫ్రికాలో సైనిక స్థావరాలనీ వైమానిక, నావికా కేంద్రాల్నీ అమెరికనులు తమ చేతుల్లో పెట్టుకొంటున్నారు.

ఆర్థికంగా బలహీనం ఐపోవటంవల్ల, మొదట్లో అమెరికా 'సహాయాన్ని' అంగీకరించినా, తర్వాత్తరవాత అమెరికనులు చేసే పెత్తనాన్నీ, అవమానాన్నీ చూచి, ఫ్రెంచి దేశీయులు అసంతృప్తి చెందుతున్నారు. అసహ్యించుకొంటున్నారు. ఇందువల్లనే 1952 లో, యూరోపియన్ సైన్యంలో చేరేందుకు ఫ్రాంసు దేశం అంగీకరించలేదు. 1952 అక్టోబరు 10 వ తేదీన 'ప్లీనో' నాయకత్వం క్రిందవున్న ఫ్రెంచి ప్రభుత్వం, సైనిక సమృద్ధి కోసం యెక్కువ డబ్బు ఖర్చుచేయమంటూ అమెరికనులిచ్చిన సాకీదుని వ్యతిరేకించిందికూడాను.

జర్మను సామ్రాజ్యవాదం మళ్ళీ తలెత్తుతుంది

అమెరికా యిచ్చే వత్తాసుతో జర్మను పెట్టుబడిదారులు మళ్ళీ తమ కాళ్ళమీద తాము నిలబడగల స్థితికి వచ్చారు. పెట్టుబడిదారీ దేశాల్లో అమెరికన్ల తరువాత, ఇంగ్లండు తరువాత, మూడో స్థానాన్ని ఆక్రమిస్తోంది పశ్చిమ జర్మనీ. కొద్దికాలంలో బ్రిటనుతో సరితూగగలదుగూడాను.

1952 నాటికి, సామ్రాజ్య వాదానికి వుండవలసిన హంగులు నన్నిటినీ — ఒక్క సైనికశక్తి మినహా — సమకూర్చుకుంది పశ్చిమ జర్మనీ. అయితే, యీనాటివరకూ, జర్మను పెట్టుబడిదారులు అమెరికా అజమాయిషీ క్రిందే వుంటున్నారు. వాళ్ళని తమ గుప్పిట్లో వుంచుకోవాలని అమెరికనులు ప్రయత్నిస్తున్నారు; అమెరికన్లని తమ స్వార్థంకోసం వినియోగించుకోవాలని పశ్చిమ జర్మనీ చూస్తోంది. పశ్చిమ జర్మనీని పునరాయుధం చేయాలని అమెరికా ఆలోచిస్తోంది. అలాచేయటంతో, తాను భవిష్యత్తులో ఎదుర్కోవలసిన శత్రువుని తానే తయారు చేసుకుంటూందేమో అమెరికా అనిపిస్తోంది.

జపానులో

అమెరికా ఆక్రమణవల్ల జపాను దేశ ఆర్థిక పరిస్థితిగూడా దెబ్బతిన్నది. జపానులో అమెరికా మూడు సూత్రాల్ని అనుసరించుతోంది.

1. ఆదేశపు శాంతికాలపు ఆర్థిక విధానాన్ని దెబ్బకొట్టి, ప్రపంచ మార్కెట్టులో పోటీకి నిలబడగల స్థితి జపానుకు లేకుండా చెయ్యటం.
2. దూరప్రాచ్యంలో ఒక బలవత్తరమైన సైనిక స్థావరంగా జపానును తయారు చేయటం.
3. ముఖ్యమైన జపాను పరిశ్రమలలో పెట్టుబడులుపెట్టి, వాటి అజమాయిషీ, అంతా తమచేతుల్లోకే లాక్కోవటం.

ఈ రెండు సామ్రాజ్య వాదాలకూ వున్న వైరం యుద్ధరూపంలో బహిర్గతం కావచ్చు. కాని అమెరికను సామ్రాజ్యవాదానికీ, ఆ సామ్రాజ్య వాదానికి బలంయిచ్చే కొన్ని పెట్టుబడిదారీవర్గాలకూ వ్యతిరేకంగా, జాతీయ స్వాతంత్ర్యంకోసం ప్రజాస్వామిక విప్లవం జరిగేందుకు యెక్కువ అవకాశాలున్నట్లు కన్పిస్తోంది.

సోవియట్ యూనియన్ పంథా

పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలు బలహీనమయ్యేందుకు ఒక ప్రపంచయుద్ధం జరగవలసిన అగత్యం యేమీ లేదు. పెట్టుబడిదారీ విధానంలో వుండే వైరుధ్యాలే ఆ విధాన పతనానికి తప్పకుండా దారి తీస్తాయి.

అందుచేతనే సోవియటు యూనియన్, పశ్చిమ పెట్టుబడిదారీదేశాలతో, శాంతియుత సంబంధాలను నెలకొల్పుకొనేందుకు సిద్ధంగావున్నదని, అదే సోవియటు విధానమనీ, సోవియటు కమ్యూనిస్టుపార్టీ నాయకులు, ప్రభుత్వ అధినేతలూ మళ్ళీ మళ్ళీ చెబుతున్నారు.

ఇదే విషయాన్ని నొక్కి చెబుతూ, మాలెంకోవ్ "ప్రభుత్వాలన్నీ ప్రజల సేవకోసం యేర్పడ్డాయి. ప్రజలు శాంతి కావాలని కోరుతున్నారు; యుద్ధం అంటే అసహ్యించుకుంటున్నారు. ప్రజల విధానమే మా ప్రభుత్వవిధానం అని చెప్పారు. (1953 మార్చి 10 ప్రవదా పత్రిక).

యూరపు ఖండానికున్న శక్తుల్నన్నిటినీ కేంద్రీకరించుకుని దండెత్తిన హిట్లరును ఓడించింది సోవియటు దేశమే అన్న విషయాన్ని యీ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవటం అవసరం అని చెబుతూ,

"ప్రజలందరూ కోరుతూన్న 'శాంతి కాంక్ష'ని తృణీకరించి, సామ్రాజ్యవాద దేశాలు సోవియటురష్యామీద దాడి చేస్తే, అంతిమ విజయం సోవియటు రష్యాదే. ఎందుకనంటే, ప్రపంచంలోని అత్యధిక ప్రజానీకమూ, నూతన ప్రజాస్వామిక దేశాలూ, చైనా దేశమూ, తూర్పు జర్మనీ, స్వాతంత్ర్యం కోసం పోరాడే వలస దేశాల ప్రజలూ, సోవియటు యూనియను పక్కనే నిలబడతాయి".



జయంతీ ప్రొడ్యూసర్సు వారి "బంగారు భూమి" లో ఒక దృశ్యం

మార్చి 8వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం

జయప్రదం చేయాలని విజ్ఞప్తి

అఖిలభారత జాతీయ మహిళా సమన్వయ సంఘ ప్రకటన

కోపెన్‌హాగన్‌లో 1910 వ సంవత్సరంలో అంతర్జాతీయ మహిళాసభ జరిగింది. ఆ మహాసభలో జర్మన్ ప్రతినిధి శ్రీమతి క్లారాజెట్కిన్ ఒక తీర్మానం ప్రతిపాదించింది. ఆమె ప్రతిపాదించిన తీర్మానానుసారం ప్రతిసంవత్సరం మార్చి 8 వ తేదీ మహిళా హక్కుల, శాంతి రక్షక దినోత్సవంగా జరిగించబడుతూ వచ్చింది. ప్రపంచదేశాల మహిళలు మార్చి 8 వ తేదీన తమ హక్కుల దినంగా నాటినుంచి జరిగిస్తూ వస్తున్నారు.

మార్చి 8 వ తేదీ: మహిళల హక్కుల దినోత్సవం

ప్రపంచమంతటా వివిధ దేశాలలోని స్త్రీలు అనేక ఆర్థిక, సాంఘిక రాజకీయ నిర్బంధాలకు గురి అవుతున్నారని, కొన్ని అవధులతో బంధింపబడి కొన్ని విధాల నిర్బంధాలలో క్రుంగుతున్నారని నాటి అంతర్జాతీయ మహాసభ కరుదెంచిన మహిళలు తమ సమస్యలను చర్చించారు. మహిళలు తాము ఎట్టి జీవితవిధానాన్ని కోరుతున్నారో, దానిని పొందే స్వేచ్ఛ కోరవలెనని, పురుషులతో పాటు మహిళలకు సమానహక్కులు ముఖ్యమైనవనీ, నాటి అంతర్జాతీయ మహాసభ కరుదెంచిన మహిళలు తెలిపారు. పవిత్రమైన మాతృత్వం, మహిళలకు ఆనందానికి బదులు కష్టాలనే తెచ్చిపెడుతోంది. కుటుంబపోషణ నేడు వారికి భారం కాసాగింది. మహిళల కష్టాలుకొన్నిటినైనా తీర్చేటందుకు యిటు సమాజం కాని, లేదా ప్రభుత్వాలు కాని పూనుకోవడంలేదు.

ఈ చైతన్యంతో మహిళలు తమ హక్కుల దినోత్సవంగా మార్చి 8 వ తేదీని నిర్ణయించారు. అన్ని దేశాల మహిళలకు, వారేతరగతికి చెందినవారైనప్పటికీ, ఏవృత్తి వారైనప్పటికీ, అందరికీ సాధారణమైన కొన్నిముఖ్య సమస్యలు కలవు. ఈ సాధారణ హక్కులను సాధించేందుకు అంతర్జాతీయ మహిళా మహాసభ అన్ని దేశాలమహిళలకు మార్చి 8వ తేదీన తమ హక్కుల దినోత్సవంగా ప్రకటించి జరిగించవలసిందని విజ్ఞప్తి చేసింది. అంతర్జాతీయ మహిళా ఉద్యమం నిర్మించేందుకు యిది ముఖ్యమైన ప్రాతిపదిక.

యుద్ధ ప్రమాదం: మన కర్తవ్యం

మార్చి 8 వ తేదీ మహిళల హక్కుల దినోత్సవమే కాదు. నాడు శాంతిరక్షణకోసం మహిళలు శపథం తీసుకుంటారు. ఈ నిర్ణయం జరిగిననాటినుంచీ, వివిధ దేశాల మహిళలు మార్చి 8 వ తేదీన మహిళా హక్కుల శాంతిరక్షణదినోత్సవం జరుపుతున్నారు. ఈ ఉద్యమం దినదిన ప్రవర్ధమానమై, వివిధదేశాల మహిళలందరినీ ఏకోదరులుగా చేస్తూ విస్తరిస్తోంది. యిది స్వేచ్ఛాపిపాస; శాంతిరక్షణాపిపాస. 1910 నుంచీ నేటివరకూ ఈ ఉద్యమం ప్రపంచ దేశాల మహిళలను ఒక వేదిక పైకి తీసుకురాగలిగింది. 1910 తరువాత 43 సంవత్సరాల అనంతరం, అంతర్జాతీయ మహిళాసభ తిరిగి యింకొకసారి కోపెన్ హాగన్‌లో జరిగింది. ఈ 48 సంవత్సరములలోను వైజ్ఞానిక, విద్యా, కళారంగాలలో మహిళలు ఎంతో పురోగమించారు. వివిధ దేశాలలో అనేక మహిళలు శాసన సభ్యురాండ్రుగా, మంత్రిణులుగా, రాయబారిణులుగా ప్రఖ్యాతిచెంది దేశసేవను సల్పారు. తమతమ దేశస్వాతంత్ర్య రక్షణకు, శాంతి సాధనకు వివిధ దేశాల మహిళలు ఎంతో కృషి సల్పారు. అయితే సాధించవలసిన కార్యం యింకెంతో వుంది. కొన్ని లక్షలమంది మహిళలకు సమాన ప్రతిపత్తి సమాజంలో ఇంకా ఒసంగబడలేదు. సమాన అవకాశాలు వారికింకా లభించలేదు. కోట్లాది ప్రజలు సాధించిన జయాల ఫలితంగా సిద్ధించిన సత్ఫలితాలను యుద్ధం అనే పెనుభూతం తన పొట్టను పెట్టుకొనేందుకు ప్రయత్నిస్తోంది. యుద్ధ సన్నాహాలు మానవ కృషికి హానికరం.

బెంగాల్‌లో సన్నాహం

మార్చి 8 వ తేదీన మహిళా హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయటానికై బెంగాల్ మహిళా ఆత్మ రక్షణ సమితి సన్నాహాలను చేస్తోంది. అంతర్జాతీయ మహిళామహాసభ రూపొందించిన మహిళల హక్కుల పత్రంపై బెంగాల్ అంతటా సంతకాలు సేకరించబడుతున్నాయి. సమావేశాలు, సభలు రాష్ట్రం నలుమూలల జరుగుతున్నాయి. మార్చి 8 వ తేదీన పెద్ద ఊరేగింపు జరపడానికై మహిళలను పెద్దఎత్తున సమీకరించదలచారు. అందుకోసం ప్రచారం సాగుతోంది.

మహిళలకు సంపూర్ణ హక్కులు

భారతరాజ్యాంగంలో ప్రకటించబడిన హక్కులను మన భారత నారీమణులు సాధించుకోవలసివుంటుంది. ఆకలి, నిరుద్యోగం, దారిద్ర్యాలవలన మన దేశ ప్రజలు కుమిలిపోతున్నారు. నిరక్షరాస్యతా నిర్మూలనంకోసం, విద్యా సముపార్జనకోసం, నిరుద్యోగ నిర్మూలనంకోసం, ఉద్యోగాలకోసం మన మింకా తీవ్రంగా పోరాడవలసివుంది. వివాహ విధానాలలో సంస్కరణలకోసం, వివాహచట్టంలో మార్పుకోసం తల్లి బిడ్డల సంరక్షణకోసం మహిళలు, అతిదీక్షతో పోరాడవలసిన అవసరం వచ్చింది.

ఇదివరకటివలె గాక ఈ మార్చి 8వ తేదీన మనముందు ఎన్నో కొత్త సమస్యలు వుంటున్నవి. యుద్ధప్రమాదాన్ని తీవ్రం చేసే ప్రయత్నాలు ఒకవంకనూ, మరొక వంక పాక్ - అమెరికన్ సైనిక ఒడంబడిక వలన కలుగబోయే ప్రమాదాలు, మనలను ఎదుర్కొంటున్నాయి. పాక్-అమెరికా సైనికసంధి ఒక్క భారతీయులకే గాక పాకిస్తాన్ ప్రజలకుకూడ ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నది; ఇటు మనదేశంలో పాకిస్తాన్‌లో పరిస్థితులు ప్రమాదం యిలా వుండగా అటు వియత్నాం, మలయా, కెన్యా ప్రజలపై హింసజరుగుతున్నది. మలయా, కెన్యా, వియత్నాం ప్రజలు శాంతి, స్వాతంత్ర్యాలకోసం ఆక్రోశిస్తున్నారు.

ఈ జటిల సమస్యలు మనముందు వున్నా, మనం మన గురుతర బాధ్యతను జయప్రదంగా నిర్వహించగలం. ప్రపంచ మహిళా మహాసభా సన్నాహంకోసం గతమార్చిలో కేంద్రం ఒక కార్యాచరణ సంఘాన్ని నెలకొల్పాం. జాతీయ సమన్వయ సంఘ నిర్ణయానుసారం ఈ మార్చి 8 వ తేదీన ఒక్క బొంబాయి, కలకత్తా, పంజాబ్ రాష్ట్రాలలోనే కాక భారతదేశ మంతటా మహిళల హక్కుల దినోత్సవం జయప్రదంగా జరుపబడగలదు.

శాంతి, స్వాతంత్ర్యాలకై జరిగే యీ పోరాటంలో మహిళలు ఎంతో పురోగమిస్తున్నారు. ఈ పోరాటంలో మహిళలు ఏకాకులుకారు; మన ఉద్యమాన్ని ప్రపంచ దేశాల ప్రజలు బలపరుస్తున్నారు; సోషలిస్టు సోవియట్ [illegible], [illegible] తరగతి, [illegible] మహిళ అందరూ [illegible] అన్నిటినీ విస్మరించి మార్చి 8 వ తేదీ తమ హక్కుల దినోత్సవంగా జరిపి జయప్రదంగా జరుపవలెను.

మహిళా ఉద్యమాన్ని యింకా విస్తృతం చేయడంకోసం, కలకత్తాను, ప్రతి మహిళనూ మేము ఆహ్వానిస్తున్నాం. ప్రథమ జాతీయ మహిళా సభను వే సవిలో జరపుటకై సర్వ సన్నాహాలను చేస్తున్నాం. అన్ని రాష్ట్రాల నుంచి మహిళా సంస్థల ప్రతినిధులను ఆహ్వానించడమేకాక వివిధ వృత్తులను నిర్వహిస్తున్న మహిళామణులను ఆ మహాసభలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాం. పొలాల్లో కృషిచేసే రైతు మహిళలు, మిల్లులలో కష్టించే కార్మిక స్త్రీలు, చేనేత వృత్తులను స్వీకరించినవారు, వివిధ వృత్తుల స్త్రీలు ఈ మహాసభలో పాల్గొనబోతున్నారు.

మహిళా ఉద్యమాన్ని అన్నివిధాల ముందుకు తీసుకు పోవాలంటే మార్చి 8 వ తేదీన జరుగబోయే మహిళా హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలి. మన ఉద్యమ విజయానికి ఆరోజు నాంది కాగలదు. మహిళలందరి ముఖ్య ప్రేమ, సహకార సహృద్భావాలతో ప్రారంభించి స్త్రీల హక్కులను సాధించేందుకు, నిరుద్యోగనిర్మూలనకు, దారిద్ర్యనిర్మూలనకు, విద్యాభివృద్ధికి మనం బలవత్తర ఉద్యమాన్ని నెలకొల్పాలి. వివిధ జీవిత రంగాలలో కృషిచేస్తున్న అన్ని తరగతుల మహిళలను మనం సమీకరించి ఉద్యమాన్ని నడపాలి. అందుకుగాను మార్చి 8 వ తేదీన మహిళాహక్కుల దినోత్సవంగా జరిగించి దానిని జయప్రదంచేయాలి.

స్వీకారం

శిక్ష
ఎస్. ఆర్. చందూర్.
వెల: రు. 2-8-0
ప్రచురణ:
కుబేరా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్
కుబేరా బిల్డింగ్స్,
21 సుంకురామచెట్టి వీధి
మద్రాసు - 1,

అనార్కలి
(పద్యకావ్యం)
వెల: 1—4—0

అథర్వణాచార్యుడు
(పద్యకావ్యం)
వెల: 1—0—0
కవి:
దురిశేటి వేంకటరామాచార్యులు
ప్రకాశకులు:
ఎర్రోజు మాధవాచార్యులు ఎం. ఏ.
అప్పారాయ గ్రంథమాల
నూజవీడు

ఆంధ్ర సంజ్ఞాలిపి స్వబోధిని
వెల: 10 రూ॥లు
ఆంధ్ర సంజ్ఞాలిపి స్వబోధినీ

కీలకము
(తెలుగు సంక్షిప్త లేఖన గ్రంథాలు)
వెల: 2 రూ॥లు
రచయిత:
పాలుపూడి సత్యనారాయణ
పత్రికా రచయిత - కాకినాడ.

సూర్యుని వేడి కిరణముల నుండి రక్షించుకొనుడు
మావద్ద చలువ కంటి అద్దాల సరికొత్త స్టాకు క్రొత్త క్రొత్త డిజైన్లు కలవు

మేనేజర్ పోగుం మరియు కార్ఖానా
డాక్టర్ యస్. ఎం. లుఖ్ఖాన్
కంటిరోగ నిపుణుడు మరియు సులోచనాల వ్యాపారస్తులు
సుల్తాన్ బజార్ హైదరాబాద్.ద.
పోన్ నెం. 5277.

రైల్వే పనివారి కష్టాలు

రాజ్యసభలో సత్యేన్ మజుందార్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

రైల్వేరంగంలో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు ఎక్కువ సౌకర్యాలను ఒనగూర్చేందుకు, తలసరి ప్రయాణీకులకు ఎక్కువ వసతులను కల్పించడం మూలంగానే రైల్వేలలో ప్రభుత్వ ఖర్చు అధికమవుతున్నదన్న రైల్వే మంత్రి ప్రకటన బూటకాన్ని నేడు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సత్యేన్ మజుందార్ వివరాలతో కూడిన లెక్కలతో బట్టబయలు చేశారు.

రైల్వే బడ్జెటుపై సాధారణ చర్చ రాజ్యసభలో నేడు కూడా కొనసాగింది. రేపు అనధికార తీర్మానాలదినం కాబట్టి శనివారంనాడు చర్చకు రైల్వే మంత్రి సమాధానం చెపుతారని తెలుస్తున్నది.

ఈవేళ జరిగిన చర్చ సందర్భంలో శ్రీ సత్యేన్ మజుందార్ ప్రసంగిస్తూ రైల్వే బడ్జెటు ప్రభుత్వ విధానాలను చక్కగా ప్రతిబింబిస్తున్నదంటూ ఇలా అన్నారు.

రైల్వే పనివారలకు ప్రభుత్వం చేస్తున్న సదుపాయాలను పరిశీలిస్తే దాని బూటకత్వం బయటపడుతుంది. రైల్వే పనివారు ఎక్కువ సౌకర్యాలను కోరడం వలన డబ్బంతా ఖర్చు అయిపోతున్నదనీ, ప్రయాణీకుల వసతులకు ఖర్చు పెట్టడానికి అవకాశం లేకుండా పోతున్నదనీ ఉభయుల మధ్య తగాదా పెట్టేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూ ఉంటుంది.

దేశంలో రైల్వే పనివారల ప్రాముఖ్యత

ఈ సందర్భంలో సభవారి దృష్టికి ఒక విషయాన్ని నేను తీసుకొని రాదలచాను. ఇండియాలో వున్న ప్రతి ఒక్క 400 మందికి ఒక రైల్వే పనివాడున్నాడు. అలాగే ఇండియాలో ప్రతిఒక్క వంద కుటుంబాలకు ఒక కుటుంబం తన జీవనానికి రైల్వేలపై ఆధారపడుతున్నది. ఈ లెక్కలనుబట్టే మనదేశ జవాబులో రైల్వే పనివారల ప్రాముఖ్యత విశదమవుతున్నది. రైల్వే కార్మికులు తమ సంఘటితశక్తి ద్వారానే, ఐక్యపోరాటాలవల్లనే ఇప్పటివరకూ తమ న్యాయమైన కోర్కెలు సాధించుకొన్నారు. ప్రభుత్వం తనంతటతానుగా ముందుకు వచ్చి ఒక్క సౌకర్యం చేసిన ఉదాహరణ లేదంటే అతిశయోక్తి కాదేమో. బ్రిటిష్ పరిపాలనా కాలంలో ఏ కోర్కెలకోసం రైల్వే పనివారు ఆందోళన చేయవలసి వచ్చిందో ఇప్పటికీ వాటికోసమే ఆందోళన చేయవలసి వస్తోంది.

ఉదాహరణకు ఒక రైల్వే ఆసుపత్రిలో 4 వేల ఉద్యోగులకుగాను 40 మంచాలు మాత్రమే ఉన్నాయి. ఇతమందికీ ఒక డాక్టర్ మాత్రమే ఉన్నాడు. ఈ పరిస్థితివలన ఎవరికీ సంతృప్తి లేకపోగా రోగులకు డాక్టర్ కు మధ్య అనవసర తగాదాలు, వైమనస్యాలు పెరగడం సంభవిస్తున్నది. ఇక గృహవసతి విషయం మరీ అధ్వాన్నంగా ఉంది.

తరవాత శ్రీ మజుమ్దార్ వివిధ రైల్వే లైన్లలో కార్మికులకున్న కష్టాలను వివరించి, ప్రభుత్వ ఉపేక్షాభావాన్ని విమర్శించారు.

శ్రీ యస్. బి. దేశముఖ్ (హైదరాబాద్) మాట్లాడుతూ హైదరాబాద్ ను సెంట్రల్ రైల్వేకు ముఖ్యస్థానం చేయమని కోరారు.

డాక్టర్ రాధాకుముద్ ముఖర్జీ (నామినేటెడ్) ప్రసంగిస్తూ రైల్వేలు నేటికి అయిదో వంతు చోర్వాన ఆదాయాన్ని సంపాదిస్తున్నాయనీ, ఈరంగంలో ఏ యితర వ్యాపారసంస్థ సంపాదించడంలేదని వ్యాఖ్యానించారు.

శ్రీ బాలచంద్రగుప్త (కాంగ్రెసు-బొంబాయి) మాట్లాడుతూ మూడో తరగతి, ఇంటర్ తరగతి ప్రయాణీకుల సౌకర్యాలకోసం మరింత కొంత డబ్బు ఖర్చుపెట్టాలని కోరారు.

రైల్వే శాఖా ఉపమంత్రి శ్రీ అళగేశన్ మరొక ఆరుగురు కాంగ్రెసు సభ్యులూ మాట్లాడిన తరువాత నేటికి సభ వాయిదా పడింది.

బాపట్ల

బాపట్ల వ్యవసాయ కళాశాల 9వ వార్షికోత్సవ సందర్భంలో కళాశాల పాత విద్యార్థి సంఘమును శ్రీ బి. విశ్వనాథ్ గారు ప్రారంభోత్సవం జరిపారు. స్థానిక కళాశాలలో [illegible] తరగతులను [illegible] సౌకర్యాలు కలుగజేయవలసిందిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిని కోరుతూ సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

రైల్వే అనుబంధపు పద్దులు

ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

నేడు ప్రజాసభలో 1953-54 రైల్వే అనుబంధపు పద్దుల క్రింద 33 కోట్ల 17 లక్షల 68 వేల రూపాయల ఖర్చు ఆమోదించబడింది.

ఈ పద్దుపై జరిగిన చర్చలో సభ్యులు ప్రధానంగా తమ విమర్శనను రైల్వే పరిపాలనా వ్యవస్థపైనా, మరమ్మతులపైనా కేంద్రీకరించబడింది.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆనంద నంబియార్ మాట్లాడుతూ రైల్వే సర్వీసు కమిషన్ సభ్యులుగా చిత్తశుద్ధిగల పెద్దమనుష్యులను నియమించాలని కోరారు. రిటైర్డు రైల్వే ఆఫీసర్లను ఎంతమాత్రం నియమించరాదన్నారు.

ఢిల్లీకి చైనా కార్మిక ప్రతినిధివర్గం రాక

75 కార్మిక సంస్థల తరపున ఘనస్వాగతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

ఇండియాకు విచ్చేసిన ట్రేడ్ యూనియన్ ప్రతినిధివర్గానికి ఢిల్లీలోని 75 ట్రేడ్ యూనియన్ సంస్థల తరఫున సన్మానించి గౌరవించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కె. పి. శంకర్, యమ్. యల్. ఏ. చైనా ప్రతినిధి వర్గానికి స్వాగతం చెపుతూ భారత-చైనాల కార్మికుల మధ్య సౌహార్ద స్నేహ సంబంధాలు ఇతోధికంగా వృద్ధికాగలవనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

చైనా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ చి-పో సన్మానపత్రానికి సమాధానం చెప్తూ చైనా ప్రతినిధులు ఇండియాకు వచ్చి ఎన్నో విషయాలను తెలుసుకోగలిగారన్నారు. ఈరకంగా ఒక దేశాన్నుండి మరో దేశానికి ప్రతినిధి వర్గాలు రావడంవలన ఒకరినొకరు సహృదయంతో అర్థం చేసుకొని స్నేహ సంబంధాలను వృద్ధి చేసుకోడానికి అవకాశం లభించగలదన్నారు.

చైనా ప్రతినిధివర్గంలో ఐదుగురు సభ్యులున్నారు. అఖిల చైనా ట్రేడ్ యూనియన్ల మహాఖ్య కార్యదర్శి ఈ ప్రతినిధివర్గానికి నాయకుడుగా ఉన్నారు. ప్రతినిధివర్గం ఫిబ్రవరి 23వ తేదీన మద్రాసునుండి ఢిల్లీ చేరుకొన్నది. ఢిల్లీలో వారు రాజఘాట్ ను, కార్మిక పేటలను, కార్మిక సంస్థల కార్యాలయాలను దర్శించారు.

కొలంబోలో జరిగిన ఒక అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ సభకు హాజరయ్యేందుకు వారు వచ్చారు. తిరిగి చైనాకు వెళుతూ ఇండియాలో మద్రాసు, ఢిల్లీ, బొంబాయిలను దర్శించుతున్నారు. ప్రతినిధివర్గం రేపు ఉదయం బొంబాయి పయనమై వెడుతున్నది.

భోపాల్ లో పదిమంది కాంగ్రెస్ శాసన సభ్యుల రాజీనామా

భోపాల్, ఫిబ్రవరి 25

మాజీ ఆర్థికమంత్రి శ్రీ కమతా ప్రసాద్ మరి తొమ్మిదిమంది కాంగ్రెస్ శాసనసభ్యులూ కాంగ్రెస్ నుండి నేడు రాజీనామా చేశారు. నిన్న శాసనసభ కాంగ్రెస్ పక్షానికి రాజీనామా యిచ్చినట్లు వీరు తెలియజేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూకు ఇవాళ ఉదయం తమ రాజీనామా పత్రాన్ని పంపినట్లు కమతా ప్రసాద్ తెలియజేశారు. తమ భవిష్యత్ కార్యక్రమాన్ని త్వరలోనే ప్రజలకు తెలియజేస్తామని ఆయన అన్నారు.

ఫిబ్రవరి 11వ తేదీన శాసనసభ కాంగ్రెసు పక్ష సమావేశంనుండి వాకౌట్ జేసినందుకు వ్రాత పూర్వకంగా పశ్చాత్తాపాన్ని తెలియజేయవలసిందని నిన్న కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అగర్వాల్, కమతా ప్రసాద్ ను కోరాడట. దానికి ఆయన అంగీకరించలేదట.

గులాబ్ చంద్ [illegible] అనే సభ్యుని శాసన సభా కాంగ్రెసు పక్షం నుండి, కొంతకాలంపాటు తొలగించినందుకు ఈ వాకౌట్ జరిగింది. శాసన సభా కాంగ్రెసు పార్టీ నాయకుడు [illegible] ఎన్నో ఫిర్యాదులు చేసినా అధ్యక్ష [illegible] ఈ విషయాన్ని చర్చకు తీసుకోలేదని శ్రీ కమతాప్రసాద్ తెలియజేశారు. నవాబు భోపాల్ తోను, ప్రతిఘాతుక శక్తులతోను తనకు సంబంధం వున్నదని ఆరోపణను ఆయన ఖండించారు.

విజయవాడ వ్యాయామ పోటీలలో పోల్ జంప్ దృశ్యం

హైదరాబాద్ లేఖ

లాండ్ కమిషన్ ఎన్నికల్లో మంత్రివర్గపు ఓటమి

శ్రీ బూర్గుల ప్రభుత్వం "లేస్తే మనిషిని కానన్న" బులాయింపు తప్ప నిజానికి ఏమాత్రం బలంగాలేదని 24వ తేదీన జరిగిన 'ల్యాండ్ కమిషన్' ఎన్నికలు రుజువు పరిచాయి. కౌలుదారీ చట్టం ప్రకారం ఏ ప్రాంతాలలో ఏయే పరిమితి భూములు కనిష్ట, గరిష్ట కుటుంబ కమతాలనుగా నిర్ణయించాలో ప్రభుత్వానికి సలహాలివ్వడానికే ఈ కమిషన్ ను నిర్మిస్తున్నారు. దీనిలో ఏడుగురు సభ్యులుంటారు. బూర్గులవారి ప్రజాతంత్ర సంస్థలన్నింటిలోలాగే దీనిలో కూడా నామినేటెడ్ సభ్యులదే సంఖ్య ఎక్కువ. ముగ్గుర్ని మాత్రమే అసెంబ్లీ ఎన్నుకోవాలి.

శ్రీ రామకృష్ణరావుగారు ఈ మూడింటినీ [illegible] తమ ప్రభుత్వాన్ని సమర్థించేవారికే ప్రాముఖ్యతయిచ్చి, తమ స్థానాన్ని బలపరచుకోవాలనుకొన్నారు.

ప్రతిపక్షంలోని వేర్వేరు పార్టీలు కమిషన్ సభ్యుల విషయంలో తమలోతాము ఒక ఒడంబడికకు రాలేకపోయినా కాంగ్రెసు వ్యతిరేకంగా నిలబడడంలో దృఢమైన ఐక్యతను చూపారు. ప్రతిపక్షాలవారి 72 వోట్లూ వారి అభ్యర్థులు ముగ్గురికీ సమానంగా పడ్డాయి. చివరికి చీలికలు కాంగ్రెసు పార్టీలోనే వచ్చాయి. వారిలో కొంతమంది ప్రతిపక్షాభ్యర్థులకు వోటు చేశారు. ఫలితంగా కాంగ్రెసు ఒక్క స్థానాన్నే సంపాదించగలిగింది. ప్రతిపక్షానికి రెండు స్థానాలు వచ్చాయి.

కోర్టులలో తెలుగు భాష

ఈమధ్య హైదరాబాద్ ప్రభుత్వం కోర్టులలో ఆయా ప్రాంతాల మాతృభాషలద్వారా వ్యవహారాలు జరపాలని ఆదేశించింది. మార్చి 1 నుంచే యిది అమలుజరగాలని ఉత్తరువు.

కాని, దానిని అమలుపరచగల శక్తి ఈ ప్రభుత్వానికున్నదాయనేది ఓ పెద్ద సమస్య. హైదరాబాద్ చీఫ్ జస్టిస్ శ్రీ మిశ్రా ఈ ఆజ్ఞను ఆమోదించడంలేదని నమ్మకంగా తెలుస్తోంది. జడ్జీలకు, వకీళ్ళకు, వ్యాపారులకు ఎవ్వరికీ ప్రాంతీయ భాషలు రావుగనుక ఉర్దూయే కోర్టులలో వుండాలని శ్రీ మిశ్రా అభిప్రాయమట. కోర్టులలో పనులున్న ప్రజల అవసరం వారికి పట్టలేదు.

స్థానిక ఉర్దూ పత్రికా ప్రపంచం కూడా ఈ విషయంలో ప్రజావ్యతిరేక విధానాన్నే చేపట్టింది. అల్పసంఖ్యాకుల కన్యాయం జరుగుతుందనే "మహదాశయాన్ని" వెలిబుచ్చుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజల నెత్తినా ఉర్దూభాషను రుద్దడానికి మార్గం కోరుతున్నారు.

ప్రభుత్వ వర్గాలలో కూడా కొందరు, ముఖ్యంగా హోం మంత్రి శ్రీ [illegible] వారు ఈ మార్పునకు అనుకూలంగా లేరనీ, ప్రభుత్వాధికారులలో ప్రాంతీయ భాషలు తెలిసిన వారు దొరకరనే మిషతో ఈ సంస్కరణను వాయిదా వేయించే ప్రయత్నంలో వున్నారని తెలుస్తోంది.

ఇంతవరకు కోర్టు భాషలో మార్పులను గురించి చీఫ్ జస్టిసు నుంచి దిగువ కోర్టులకు ఆజ్ఞలు జారీకాలేదు.

నందికొండ స్కీము

నందికొండ ప్రాజెక్టు నిర్మాణం విషయమై ఆంధ్ర, హైదరాబాదు ఇంజనీర్లు ఒక సమష్టి నిర్ణయానికి రాలేదనీ, నందికొండకు బదులు ఏలేశ్వరం వద్ద రిజర్వాయరు నిర్మించడం గురించి వివరాలు సేకరించడానికై హైదరాబాద్ చీఫ్ ఇంజనీరు నగరం వదిలారనీ తెలుస్తోంది. నందికొండవద్ద 540 అడుగుల డాము కడితేనే తెలంగాణా భూములకు నీరు పారుతుందిగనుక ఆస్థాయి వరకూ అయ్యే ఖర్చులో మాత్రమే వాటా భరిస్తామని హైదరాబాద్ ప్రభుత్వం అంటూంది. 590 అడుగుల డాము అక్కడ కట్టవలసి వుంది గనక మొత్తంలో వాటా భరించాలని ఆంధ్ర ప్రభుత్వం అంటూంది. ఇద్దరూ తగువులాడి అసలు సమస్యనే వదిలేలా వున్నారని వదంతిగా ఉంది.

శ్రీ నెహ్రూ నిజామును రాజప్రముఖునిచేసి ఆయన అధికారాన్ని రక్షించాడు. ఆయనపార్టీవారు నిజాంయొక్క పూర్వ బిరుదావళిని 'రాజప్రముఖ' శబ్దానికి అనువాదాలనుగా చెప్పి హోదాలు, బిరుదులు కాపాడుతున్నారు.

నిన్న అసెంబ్లీలో సప్లిమెంటరీ బడ్జెటు డిమాండ్లను వివరిస్తూ ఆర్థిక మంత్రి నిజామును "ఆలా హజరత్" అని పేర్కొన్నారు. దాని అర్థం "సర్వమాన్యుడు". ఇది నిజాం బిరుదాలలో ఒకటి. ఏకైకటి నిజామే, ఏకటి సామాజిక వ్యవస్థే ఉన్నప్పుడు ఏకటి దాసత్వం కూడా అంటు వదలడంలేదంటే ఆశ్చర్యంలేదు. కాని, ఆ బిరుదు "రాజప్రముఖ్" అనే శబ్దానికి అనువాదం అని ఆయన చెప్పినప్పుడు సభ అంతా గొల్లుమంది. అది తన చమత్కారానికి ఫలితం అని కూడా ఆ మంత్రి గారు సంతృప్తి పడ్డారు.

నేడు అసెంబ్లీలో కాంగ్రెసు పక్షీయుల ఉపన్యాసాలలో మరాఠ్వాడా ఎడల, మహారాష్ట్ర ప్రజలఎడల అమితమైన సానుభూతి పొంగి పొర్లింది. ఒకరు తెలంగాణాకు సౌకర్యాలు కలిగాయనీ, మహారాష్ట్రకు అన్యాయం జరిగిందనీ లెక్కలు చదువుతే, వేరే ఉపన్యాసకులు మహారాష్ట్రమీద దుఃఖాశ్రువులు రాల్చారు. మూడేళ్ళుగా కాంగ్రెసు అధికారంలోవున్నా మరాఠ్వాడా ప్రజలు తింటున్నారో, చస్తున్నారో ఎన్నడూ అడిగిన పాపానపోలేదు.

ఈ మహాశయులకు ఈ హఠాత్తు [illegible] ఎందుకు? ప్రతిపక్షం కేవలమూ తెలంగాణాను గురించే ఆలోచిస్తుంటదనీ మరాఠ్వాడా పట్ల చింతతో పోరాడి అతలాకుతలం అవుతున్నామనీ చెప్పుకోడానికే ప్రజల్ని మధ్య పెట్టడానికేను. మరాఠ్వాడా తెలంగాణా ప్రజలమధ్య కలహాలు పెట్టడం కూడా దాని ఫలితమే.

భూములనుండి రైతుల తొలగింపుటకు మద్దతు

పరకాల తాలూకాలో ప్రభుత్వోద్యోగుల నిరంకుశ చర్యలు

పరకాల, ఫిబ్రవరి 20

వరంగల్ జిల్లా పరకాల తాలూకా గ్రామాలలో భూస్వాములకు ప్రభుత్వోద్యోగులు బాహాటంగా మద్దతు యిచ్చి రైతులపై యిష్టంవచ్చినట్లు దౌర్జన్యాలు చేస్తున్నారు. రైతులను భూములనుండి తొలగించుటకు పూర్తి తోడ్పాటు యిస్తున్నారు.

ఈనెల 8వ తేదీని కొనరావుపేట, జమ్షేడ్పురం గ్రామాల రైతుల కవులన్నీ ప్రభుత్వాధికారులు తొలగించి వేశారు. అజింగోరీ అనే మక్తేదారుకు రైతులు రూ. 12 వేల బకాయిలు చెల్లించాలని తహశీల్దార్ యిచ్చిన డిక్రీ అమలు జరుపబడిన సందర్భంలో యీ ఘటన జరిగింది. అజింగోరీ పేరు పొందిన రజాకార్ నాయకుడు.

రైతులు పెండింగ్ పెట్టుకొన్న మీదట 16వ తేదీన కలెక్టరు 15 రోజులు గడువు యిచ్చాడు. కాని ఈ ఉత్తరువును తహశీల్దార్ శ్రీ అజీజుద్దీన్ తొక్కిపట్టి, కవులను విడుదల చేయుటలో ఆలస్యం చేశాడు.

అసలు రైతాంగం భూమి శిస్తులను సక్రమంగా చెల్లించి వేశారు. మక్తేదారు అజింగోరీ తన తమ్ముని వాటాలో సహా రూ. 24 వేలు రైతులనుండి వసూలు చేసుకున్నాడు. కాని తమ్ముని వాటా బకాయిపడినట్లు కాగితాలు పుట్టించాడు. చివరకు ఆ బకాయి తన కొడుకు పేర వేలంపాటద్వారా పెట్టించాడు. ఈ 12 వేలకు రైతాంగంపై దావా వేయించాడు.

ఈ కట్టుకథటి దోపిడీకి తహశీల్దార్ అజీజుద్దీన్ పూర్తిగా మద్దతు యిచ్చాడు. కవుల జప్తి విషయంలో కలెక్టరు వుత్తరువును కూడా తోసిరాజనటంలో తహశీల్దార్ మక్తేదారుకు ప్రత్యక్షంగా తోడ్పడుతున్న విషయం నగ్నంగా బైటపడింది.

శాయంపేటలో

తహశీల్దార్ అజీజుద్దీన్ రావడంతోనే శాయంపేట కొల్లారు భూముల నుండి తొలగాలని తీర్పు యిచ్చాడు. కాకర్లపల్లిలో 12 రైతుకుటుంబాల వారిని భూములనుండి తొలగించుటకు తీర్పు చేశాడు. భూములనుండి తొలగకపోతే తుపాకితో కాలుస్తానని బెదిరించాడు. గూడెప్పుపల్లి రైతులు భూములనుండి తొలగాలని అజింగోరీ బంటు అయిన కోదూరామ్ కు అనుకూలంగా ఉత్తరువు చేశాడు.

తహశీల్దారు చర్యలిలా ఉండగా, సర్కిల్ ఇన్స్పెక్టరు, రైతులను భూములనుండి తొలగించుటలో మొనగాడుగా బయలుదేరి రైతాంగంపై దాడి చేస్తున్నాడు. రైతు సంఘ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నాడు.

డిసెంబరు నెలలో యూనివర్సిటీ విద్యార్థి ఫజాజుద్దీన్ అహమద్ పై తహశీల్దార్ చేసిన దౌర్జన్యం, అందుపై విద్యార్థులలో కలిగిన తీవ్ర అలజడితో ఈ తహశీల్దార్ దారుణ నిరంకుశత్వం పట్ల ప్రజలలో తీవ్రనిరసన చెలరేగింది.

ప్రభుత్వం వెంటనే ఒక విచారణ సంఘం నియమించి కొత్తపల్లి, కొనరావుపేట, నిజాంపల్లి, రంగాపురం, గూడెప్పుపల్లి గ్రామాల రైతులను భూములనుండి తొలగించకుండా రక్షణ యివ్వాలని రైతాంగం కోరుతున్నారు. తహశీల్దార్ నిరంకుశచర్యలపట్ల తీవ్ర నిరసను తెలుపుతున్నారు.

ప్రజాబలంముందు భూస్వామి ఆటకట్టు

తాడేపల్లిగూడెం తాలూకా బోడవరంలో 4 వేల మందితో బహిరంగసభ

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 20

తాడేపల్లిగూడెం తాలూకా బోడవరం గ్రామంలో ఈనెల 19వ తేదీన జరిగిన కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభను భగ్నం చేయుటకు స్థానిక భూస్వామి శ్రీ కొల్లూరి కృష్ణారావు చేసిన ప్రయత్నాలన్నిటిని ప్రజలు ఎదుర్కొని సభను జయప్రదం చేశారు.

సభ జరపడానికి వచ్చిన వారికి పరాభవం జరుగుతుందని ఆ భూస్వామి వారి ఏజంట్లు పెద్దపెట్టున పుకార్లు పుట్టించారు. అంతేకాక గ్రామాన్నంతా రౌడీలతో, పోలీసులతో నింపి వేస్తామని సభకు వచ్చిన వారందరి పని పట్టిస్తామని పనికట్టుకుని ప్రచారం చేశారు.

పరిసరగ్రామాలలో తమ వర్గాలను సమావేశపరచి బహిరంగసభ జరపటానికి వస్తున్న కమ్యూనిస్టులకు హానికల్గించుటకు కూడా ఎన్నో పన్నాగాలు పన్నినట్లు వినికిడి. ఇలా పరిస్థితిని ఉద్రిక్తపరచి గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆదరాభిమానాలు చూపే యువకులను, విద్యార్థులను, వ్యవసాయ కూలీలను తీవ్ర నిర్బంధాలకు గురిచేశారు. అనేకమంది యువకుల్ని తలిదండ్రులు తిండి పెట్టమని బెదిరించటం, కొందరిని ఇళ్ళలో పెట్టి తలుపులు బిగించటంవంటి ఘటనలు కూడా జరిగినాయంటే పై భూస్వామి ఎంత భీతావహం కలిగించాడో తెలుస్తుంది.

సామాన్య పౌరహక్కులు కూడా కబళించి ఈ భూస్వామి గ్రామంలో నిరంకుశంగా పరిపాలన సాగిస్తున్నాడనే, బహిరంగసభ జరిగితే తనపునాదులు ఎక్కడ కదలిపోతాయోనన్న భయంతో చేసిన పై ప్రయత్నాలన్నిటికి ప్రభుత్వ ఉద్యోగులు తోడ్పడ్డారు.

కాని ప్రజలు మాత్రం మొక్కవోని ధైర్యంతో నిలబడి సుమారు 200 మంది ఎర్రజెండాలతో ఊరంతా ఊరేగింపు జరిపి బహిరంగ సభను జయప్రదం చేశారు. చుట్టుప్రక్కల గ్రామాలలో సృష్టింపబడిన భీభత్స వాతావరణాన్ని లెక్కచేయక వేలాదిప్రజలు సభకు వచ్చి పాల్గొన్నారు.

ఆంధ్ర శాసనసభా సభ్యులు శ్రీ చిన్నమనేని రామచంద్రరావు గారు, తాడేపల్లిగూడెం తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజుగార్లు మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ అసెంబ్లీలోను బయట సాగిస్తున్న కృషిని విపులంగా వివరించారు.

ఉపన్యాసాల అనంతరం పెంటపాడు దళంవారు 'ప్రజాశక్తి' బుర్రకథను హృద్యంగా చెప్పారు.

(వి వి)

కమ్యూనిస్టు కమిటీ కార్యాలయం సోదా

ప.గో.జిల్లా కార్యదర్శి నిరసన

ఏలూరు, ఫిబ్రవరి 25

ఉత్తరువు లేకుండా తమ కార్యాలయాన్ని పోలీసులు సోదాచేయ ప్రయత్నించినందుకు నిరసించుతూ పశ్చిమగోదావరిజిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ సంకు అప్పారావుగారు ఒక ప్రకటన చేశారు. పోలీసులు పేర్కొన్న కేసుకు కమ్యూనిస్టుపార్టీకి ఎట్టి సంబంధం లేదని ఆయా తాలూకా కమిటీలు ఇదివరకే ప్రకటించినట్లు స్పష్టంచేశారు. బస్ యజమానులు చేస్తున్న ఓవర్ లోడింగ్ తదితర చట్టవిరుద్ధ చర్యలను వ్యతిరేకించుటవలన కమ్యూనిస్టుపార్టీని ఈ కేసులలో ఇరికించుటకు బస్ యజమానులు చూస్తున్నారని కమ్యూనిస్టు వ్యతిరేకులతో కాంగ్రెసు ప్రజాసోషలిస్టు పార్టీలవారు ఇందుకు ప్రోత్సహించుతున్నారని అప్పారావుగారు తెలిపారు. వీరికి అనుగుణ్యంగా పోలీసు అధికారులు ప్రవర్తించుతున్నారనీ, ఉత్తరువు లేకుండా ప్రభుత్వ ప్రతికూలపక్షంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాన్ని సోదా చేయుటకు రావడమే ఇందుకు తార్కాణమని వారు నిరసన తెలిపారు.

144వ సెక్షన్ రద్దు చేయాలని టెలిగ్రాములు

తణుకు, ఫిబ్రవరి 25

మోటారు కార్మికుల వివాదం సందర్భంలో అమలు జరుపబడిన 144వ సె॥ రద్దు చేయాలని కోరుతూ పెరవలిలోని మునాదారులు జిల్లా కలెక్టరుకు, డి. యస్. పి. కి, హైవేస్ యింజనీయరుకు మొదలైన వారికి టెలిగ్రాములిచ్చారు. ఈ నిషేధాజ్ఞవలన పెరవలి బస్ స్టాండును ప్రొద్దున [illegible] తీసివేసి ఎక్కడో దూరంగా పెట్టినందున ప్రయాణీకులందరూ ఎంతో నష్ట పడుతున్నారు. (వి. వి.)

జనశక్తి ప్రొడక్షన్స్ వారి "బంగారు భూమి" లో ఒక దృశ్యం

గ్రంథపరిచయం

మహాకవి గురజాడ వ్యాస చంద్రిక

సంకలితము: అవసరాల సూర్యారావు
పుటలు 170 - వెల: రూపాయిన్నర.
ప్రాప్తిస్థానం: విశాలాంధ్ర ప్రచురణాలయం; బకింగ్ హాంపేట పోస్టు,
విజయవాడ.

"కాంగ్రెసు సమావేశం ముగియగానే ప్రతినిధుల్లో చాలామంది ఎవరి పనుల్లో వారు, మామూలు జీవితంలోని స్వార్థం తప్ప యిక ఏమీలేని సాధారణ నిత్యకృత్యాల్లోకి ప్రవేశిస్తారు. ఆహ్వానసంఘం వచ్చిన సొమ్మును లెక్కచూసుకుంటుంది"

మహాకవి గురజాడ 1908 లో రాసిన మాటలివి. ఇవి ఆనాడెంత నిజమో ఈనాడు కూడా అంతే నిజం.

ఒక కొద్దిపాటి [illegible], మెరుగు పున్నంత మాత్రాన, లోపాలను కప్పిపుచ్చి అంతనీ పొగడడం అప్పారావుగారికి కిట్టదు. ఏమాట కామాటే. మంచిని ఆయన నిర్భయంగా మంచి అని చెపుతారు. చెడ్డను అంత కన్నా నిర్భయంగా వేలెత్తిచూపుతారు.

కందుకూరి వీరేశలింగం పంతులు, బంకించంద్రఛటర్జీ, చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు, కొమర్రాజు లక్ష్మణరావు పంతులు వీరంతా మన నవ్య సాహిత్యానికి వైతాళికులు. జాతీయోద్యమానికి వేగు చుక్కలు. అయితేనేం ఆటువంటి వారి రచనల్లోనైనా సరే అశ్లీలాలు - అసంగతాలు, అసంబద్ధ విషయాలు వుంటే అప్పారావుగారు ఊరుకోలేదు వాటిని నిశితంగా విమర్శించారు. నిర్మొహమాటంగా ఉన్నది ఉన్నట్లు చెప్పారు.

ఇలాంటివిమర్శనా వ్యాసాలను పుట్టే ఈ వ్యాస చంద్రిక. ఇందులో 16 వ్యాసాలున్నాయి. ఇందులో కొన్ని అప్పారావుగారు రాసినవి రాసినట్లున్నాయి. మరికొన్నిటిని సంకలనకర్త అనువదించారు.

విమర్శన సాహిత్యానికి ప్రాణం. ఈ విమర్శన కొంచెం ఘాటుగావుంటే రచయిత నిరాశతో రాయడం ఎక్కడ మానేస్తాడో అనే భయంతో కొందరు విమర్శ మొక్కుబడి తీర్చుకుంటారు. ఈ మొక్కుబడిలోనే [illegible] మెరుగుల్ని పొగిడి రచయిత [illegible] చదుస్తారుకూడా.

"ఇప్పుడు మన పత్రికలలో రెండు విమర్శన మార్గములు కనపడుతున్నవి. ఇష్టులైన కవులను పొగిడి వారి గ్రంథములందు తప్పు లెన్నకపోవడము అయిష్టులైన కవుల గ్రంథములందు ఉన్నవి లేనివి తప్పులే యెన్ని గుణములను [illegible] భావము కీడు మూడబోదు"

—అని అప్పారావుగారు దాదాపు అరశతాబ్దం కిందట మన విమర్శన పద్ధతిపైన చేసిన విమర్శ నేటికీ అలా అన్వయిస్తోంది.

అప్పారావుగారు నేటి తెలుగు మాటల్లో సూటిగా కవిత్వం చెప్పడం నేర్పారు. నాటకం అంటే ఇది అని చూపారు. ఇప్పుడు విమర్శ అంటే ఏమిటో ఈ వ్యాసాలలో తెలుపుతున్నారు.

ఇది సాహితీ వాఙ్మయరంగంలో వున్నవారే కాకుండా ఆసాహిత్యం బాగు కోరుకుంటూ [illegible] ప్రతి తెలుగు యువకుడూ, చదవవలసిన పుస్తకం.

— కృష్ణమూర్తి.

[illegible]

కరీంనగర్ జిల్లా [illegible] మహాసభ కరీంనగర్ లో మార్చి 6, 7 తేదీలలో జరుగుతుంది.

ప్రభాత ప్రెస్ నెల్లూరు
అట్టపెట్టెలు - రబ్బరు స్టాంపులు
లిథో ప్రింటింగ్ - కలర్ ప్రింటింగ్
పుస్తకములు - పెండ్లి పత్రికలు

నేటి చైనా

రచన: వై. విజయకుమార్
వెల రూ. 1-4-0
విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ-2

కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన చైనాలో 1949 లో ఏర్పడిన ప్రజాతంత్ర ప్రభుత్వం అతి స్వల్పకాలంలో ఎట్టి మహత్తర అభివృద్ధిని సాధించిందో "నేటి చైనా"లో శ్రీ విజయకుమార్ వివరించారు.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సాధించిన విజయాలు ప్రజల కొనుగోలు శక్తిలో వచ్చిన పెరుగుదల, వర్తక వ్యాపారాలలో వచ్చిన అభివృద్ధి ఉదాహరణపూర్వకంగా "నేటి చైనా"లో చిత్రించబడినవి.

మన కాంగ్రెసు పరిపాలకులు 6 సంవత్సరాల పరిపాలనలో ప్రణాళికలెన్నో ఉత్పత్తి చేశారుగాని ప్రజల జీవిత స్థాయిని మాత్రం పెంచలేక పోయారు. కరవు కాటకాలు, ఆకలి చావులు, అధికధరలు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయి కాని తగ్గటంలేదు. మన పరిపాలకులు ఇందుకు ఎన్నైనా కారణాలు చెబుతారు. కాని ఎవరికి జాతీయతైనా ఆచరణే గీటురాయి. కాని ఉపన్యాసాలు వాగ్దానాలు మాత్రం కాదు. 4 సంవత్సరాలకాలములో నవచైనా అన్ని రంగాల్లోను పురోభివృద్ధి సాధించడానికి, భారతదేశంలో నానాటికి తీసికట్టుగా పరిస్థితులు తయారవడానికి రెండు "[illegible]"న్నాయి. నవచైనా, విదేశీ పెట్టుబడిదారుల దోపిడీని ఆర్థిక పెత్తనాన్ని సమూలంగా పెకలించింది. భూస్వామ్య విధానాన్ని రద్దుచేసి దున్నేవానికి భూమి పంచింది. నెహ్రూ ప్రభుత్వం ఈ రెండు వ్యవస్థలను యథాతథంగా ఉంచి వాటిని రక్షించడానికి కంకణం కట్టుకుంది. బూటకపు ప్రణాళికలతో ప్రజలను మోసగించుకొంది. కమ్యూనిస్టు నాయకత్వాన చైనా ప్రజలు ఎంతమహోత్సాహంతో పురోగమించుతున్నారో, తెలుసుకోగోరే వారందరూ "నేటి చైనా" తప్పక చదవాలి. భారతదేశం నేటిదుర్భర పరిస్థితులనుండి బైటపడేమార్గాలు ఏమిటో తెలుసుకోగోరేవారుకూడా తప్పక చదవాలి.

పరకాలా పట్టాభిరామారావు.

రేడియో

ఆంధ్రదేశ ప్రఖ్యాత నటవర్గం పాల్గొన్న 'పాండవ విజయం' 1-3-54 రాత్రి 8 గంటలకు విజయవాడ నుండి ప్రసారం అవుతుంది.

ఫిబ్రవరి : 28 ఆదివారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము: 6.58 ప్రారంభము; 7.0 (తె. వా); 7.15 ఉదయగానం; 8.0 (ఆం. వా); మధ్యాహ్నము: 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; 1.0 గీతమాలిక; 1.30 గీతమంజరి; 1.40 (హిం. వా); 1.50 (తె. వా); 2.0 క్లారినెట్; 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు; సాయంత్రం: 5.30 [illegible]; 6.20 వాద్యబృందము; 6.30 గ్రామస్థుల కార్యక్రమము; 7.0 (తె. వా); 7.15 [illegible]; 7.30 కల్పలత; 7.45 [illegible]; 8.0 'పాండవవిజయము' - [illegible] రచనకు [illegible]; 9.0 (ఆం. వా); 9.30 [illegible].

కలకత్తాలో
మౌంట్‌బాటన్ సతి

కలకత్తా, ఫిబ్రవరి 26

మౌంట్‌బాటన్ సతి సింగపూర్ వెళుతూ నేటిరాత్రి ఇచటికి వచ్చింది. ఇవాళరాత్రి డమ్‌డమ్ విమానాశ్రయంలో కొంతకాలం గడుపుతారామె. రేపు ఉదయం సింగపూర్ బయలుదేరుతోంది.

బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 27
(సాయంత్రం గం. 3-0)

బంగారం ధరలు

	రూ.	అ.	పై
మేలిమి : పాట్లా	87	4	0
పూసా	86	4	0
వరహాలు	87	10	0
వెండి : 100 తులములు	163	0	0
1 తులము	1	10	0
ధాన్యం ధరలు			
166 శే. బస్తా కొత్త			
24 నెంబరు రా.	25	0	0
సంకరన్నాలు	22	4	0
12 నెంబరు	20	14	0
అక్కుళ్ళు	20	4	0
కిచిలి	20	4	0
[illegible]	20	0	0
బియ్యం ధరలు			
246 శే॥ బస్తా కొత్త			
24 నెంబరు	57	0	0
సంకరన్నాలు	52	0	0
12 నెంబరు	46	0	0
అక్కుళ్ళు	45	8	0
కిచిలి	45	4	0
[illegible]	45	0	0
అపరాలు			
మినుములు 240 శే	44	0	0
కందులు	26	8	0
నల్లపెసలు (మాగాణి)	32	0	0
పచ్చపెసలు 280శే॥	32	0	0
పచ్చపెసలు (మెట్ట)	35	0	0
సెనగలు తెల్లవి	44	0	0
ధనియాలు 90 శేరులు	28	0	0
ఉలవలు	30-0-0		
ఆముదాలు	35	0	0
పంచదార	37	4	0
బెల్లం మణుగు	6	2	0
మిర్చి మణుగు	28	0	0
వేరుసెనగకాయ 177శే	57	4	0
,, నూనె మణుగు	15	0	0
,, [illegible] 160 శే॥	15	0	0
,, [illegible]పిండి160శే॥	17	8	0
కొబ్బరికాయలు అమలాపురం	178	0	0
[illegible]	166	0	0

ఆంధ్రదేశంలో ప్రతి పట్టణమందు కోటియార్క్ నల్ల పళ్ళపొడి, ఇల్‌టన్ బట్టల సబ్బులు, కార్బాలిక్ సబ్బులకు స్టాకిస్టులు కావలెను. వివరములకు పి బి నెం 50 బకింగ్‌హాంపేట, విజయవాడ-2

దేశ సత్వర పురోభివృద్ధికి తీవ్రమైన వ్యవసాయ సంస్కరణల ఆవశ్యకత

శ్రీ సుందరయ్యగారి అభ్యర్థన

రాజ్యసభలో అనధికారతీర్మానంపై చర్చ

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

తీవ్రమైన వ్యవసాయ సంస్కరణలతో ముందుకు వస్తేనే గాని ప్రభుత్వానికి ప్రజల సహకారం లభ్యం కాదని నేడు రాజ్యసభలో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు స్పష్టం చేశారు.

ఈవేళ రాజ్యసభలో అనధికార తీర్మానాలపై చర్చ జరిగింది.

పంచవర్ష ప్రణాళికను అమలుపరచబడుతున్న విధానాన్ని సమీక్షజూపి, దానిలోని లోటులను సవరించి ప్రణాళికను మరింత ప్రజారంజకంగా చేయడానికి తలయెత్తు మార్పులను సూచించడానికి పార్లమెంటు సభ్యులతోనూ, పార్లమెంటు సభ్యులుగాని ఇతర ప్రముఖులతోనూ కూడిన ఒక కమిషన్‌ను నియమించాలని కోరుతూ శ్రీ హెచ్. మథుర్ (డెమాక్రాటిక్ గ్రూపు - రాజస్థాన్) ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నేడు చర్చ జరిగింది.

శ్రీ మథుర్, శ్రీ వి. కె. ధగే తరఫున ఈ తీర్మానాన్ని ప్రతిపాదించుతూ ప్రణాళిక విఫలం కావడానికి గల కారణాలను తెలుసుకోవాలన్నారు. ఒకవైపు నదీలోయ ప్రాజెక్టుల నిర్మాణం తదితర అభివృద్ధికర పథకాలు అమలు జరుగుతున్నా జనంలో నిరుద్యోగం తీవ్రతరం కావడం గమనించతగ్గ విషయమన్నారు.

ఈ తీర్మానానికి ప్రొఫెసర్ యన్. ఆర్. మల్కానీ (నామినేటెడ్) ఒక సవరణను ప్రతిపాదించుతూ ప్రణాళిక అమలుపరచే విధానాన్ని పరిశీలించేందుకు ఒక పార్లమెంటరీ కమిటీని నియమించాలని కోరారు.

తీర్మానాన్ని శ్రీ యన్. జి. రంగా బలపరుస్తూ గత మూడు నాలుగు సంవత్సరాల్లో ప్రజల ఆదాయం ఏమాత్రం హెచ్చలేదని జాతీయ ఆదాయ నిర్ణయ కమిటీ చేసిన ప్రకటనబట్టే ఈ ప్రణాళిక జయప్రదం కాలేదని స్పష్టమవుతుందన్నారు.

తీర్మానాన్ని శ్రీ కోటంరాజు రామారావు (కాంగ్రెసు - ఆంధ్ర) వ్యతిరేకించుతూ ప్రణాళిక అమలు జరిగే విధానాన్ని పార్లమెంటరీ కమిటీ విచారించవలసినపనిలేదన్నారు. అవసరమనుకుంటే ఒక నిపుణుల సంఘం పరిశీలించవచ్చు నన్నారు.

భవిష్యత్తుదృష్ట్యా సమీక్ష అవసరం

తీర్మానాన్ని బలపరుస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సత్యేన్ మజుందార్ (బెంగాల్) మాట్లాడుతూ ఇలా అన్నారు:

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక త్వరలోనే తయారు చేయబడుతున్నది గనుక ఈ ప్రణాళిక జయాపజయాలను సమీక్ష చేసుకోవడం అవసరం. ఈ సందర్భంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదే యిలాంటి సూచనతో ముందుకువచ్చి వుండవలసింది.

ఈ ప్రణాళిక సాధించినదేమిటి? ఒకవైపున ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతూనే ఉన్నా నిరుద్యోగం పెచ్చు పెరిగిపోతున్నది. గ్రామాలనుండి పట్టణాలకు ప్రజలు ప్రవాహంలా రావడం గమనిస్తున్నది. దీనినిబట్టి గ్రామీణ ప్రజల్లో దారిద్ర్యం ఎక్కువైనదని స్పష్టమవుతున్నది. పెద్దగా శ్లాఘించబడుతున్న కుటీర పరిశ్రమలు పతనమవుతున్నాయి. తయారవుతున్న వస్తువులకు మార్కెట్టులేదు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వలన వస్తువుల సరఫరాకోసం కొన్ని విదేశాలపైనే ఆధారపడవలసి వస్తున్నది. పెద్ద పెద్ద నదీలోయ ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ప్రణాళికలు తయారవుతున్నప్పటికీ వాటిపై వినియోగించే [illegible] వృథా అవుతున్నది. ఇందుకు కారణం పరిశ్రమలను స్థాపించక పోవడమే. పరిశ్రమలున్నప్పుడే విద్యుచ్ఛక్తి ప్రణాళికల వినియోగముండగలదు.

విదేశ పెట్టుబడుల వినియోగం

ఆ తరువాత మజుందార్ మన దేశంలోవున్న విదేశ పెట్టుబడులు వినియోగపడుతున్న పద్ధతిని పరిశీలించేందుకు ఒక నిష్పక్షపాతమైన కమిటీని నియమించాలని కోరారు. అవి మనజాతి శ్రేయస్సు దృష్ట్యా వినియోగపడుతున్నదీ లేనిదీ తెలుసుకోవలసిన అవసరం ఉన్నదన్నారు.

అంతేకాదు; పాకిస్తాన్ - అమెరికా సైనికసంధి దృష్ట్యా మన కమ్యూనిటీ ప్రాజెక్టులలో పనిచేస్తున్న అమెరికా సాంకేతిక నిపుణుల విషయంలో తగు జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉన్నదని శ్రీ మజుందార్ హెచ్చరించారు. నేడు ఈజిప్ట్, సిరియాల్లో జరుగుతున్న ప్రభుత్వాల మార్పులను గమనించుతూ అవి నేర్పే పాఠాలను స్వీకరించాలనికూడా ఆయన అన్నారు.

ఆ తరువాత శ్రీ యస్. మహంతీ (ఒరిస్సా) మాట్లాడుతూ ఆశించిన ఫలితాలను ప్రణాళిక సాధించలేదన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకూ మధ్య సన్నిహిత సంబంధం

డాక్టర్ యన్. యస్. సోఖీ (నామినేటెడ్) మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడేందుకు ప్రస్తుత పరిపాలనా విధానాల్లో మార్పులను తీసుకొని రావాలని కోరారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు తన ప్రసంగంలో కోటంరాజు రామారావుగారి ఆరోపణలకు జవాబు చెబుతూ సోవియట్ రష్యా నుండి ఉత్తేజంపొందుతామని చెప్పడానికి తామేమీ సందేహించమని స్పష్టం చేశారు. మానవకారుణ్యదృష్టితో అమెరికా వారు చేసే కృషికి తామేమీ అభ్యంతరం చెప్పమన్నారు. అమెరికా ప్రజలపట్ల, వారు సాధించిన విజయాలపట్ల తమకు అపార గౌరవం కలదన్నారు.

శ్రీ సుందరయ్యగారు ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు :

అయితే అమెరికా వారు సైనికంగా మనకు సహాయం చేసేందుకే వస్తుంటే మానవాళి సాంకేతిక నిపుణులతో మన దేశానికి కావలసినది వారికి అభ్యంతరమేమిటి? సాధారణంగా రాయబారులు మాత్రమే వాళ్ళను ఈ సాంకేతిక నిపుణుల ప్రభుత్వం ఎందుకివ్వాలి? నిజానికి వారు ఇక్కడకు వస్తున్నది మనకు సహాయం చేయడానికి కాదు. మన దేశంపై ఆధిపత్యాన్ని సంపాదించడానికి వారు యత్నించుతున్నారు. ఈ పరమసత్యాన్ని మన ప్రభుత్వం గుర్తించ నిరాకరించుకొంది.

ఆసియాలో తిరిగి సామ్రాజ్యవాదుల ప్రవేశం

పాకిస్తాన్-అమెరికా సైనికసహాయ సంధిని మనం వ్యతిరేకిస్తున్నాం ఎందువలన? తిరిగి సామ్రాజ్యవాదులు ఆసియాలో కాలుపెట్టడం మనం ఇష్టపడటంలేదు కాబట్టే.

కేవలం కమిటీలలో సభ్యత్వాలకోసమే ప్రతిపక్ష సభ్యులు ఇలాంటి కమిటీలను నియమించాలని ప్రతిపాదనలు తెస్తున్నారన్న ఆరోపణలను శ్రీ సుందరయ్య ఖండించారు. తీవ్రమైన వ్యవసాయ సంస్కరణలతో ప్రభుత్వం ముందుకు రానిదే ప్రజల సహకారం లభ్యం కాదని ఆయన స్పష్టంచేశారు. భూసంస్కరణల విషయంలో కాంగ్రెసు వర్గాల్లోనే గల భేదాభిప్రాయాలను సభవారి దృష్టికి తెచ్చి ఈ సమస్యను త్వరితగతిని పరిష్కరించవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. గ్రామీణ నిరుద్యోగాన్ని తొలగించకుండా అసలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం ఏమాత్రం సాధ్యం కాదని సుందరయ్యగారు స్పష్టం చేశారు.

మన కుండవలసిన ధ్యేయం

ప్రజల అవసరాలను తీర్చడానికి బదులు వారిని అణచివేయడానికి నిర్బంధ విధానాన్ని చేపట్టడం, పౌరసత్వ హక్కులను హరించడం ప్రజాస్వామిక ప్రభుత్వాలకు తగనిపని అంటూ ఇలా అన్నారు.

"5, 14 సంవత్సరాలమధ్య వయసు కలిగిన బిడ్డలకు తగిన విద్యాసౌకర్యాలు కల్పించేందుకు మనకు 30 లక్షల మంది ఉపాధ్యాయులవసరం. అప్పుడే ఉచిత నిర్బంధ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టేందుకు మనకు అవకాశం ఉంటుంది. మన దేశ ప్రజలకు తగిన ఆరోగ్య సౌకర్యాలను కల్పించాలంటే 4 లక్షల డాక్టర్లు, 7½ లక్షల మంత్రసానులు, నర్సులు, 5 లక్షల కాంపౌండర్లు కావలసి ఉంది. ఈ అయిదేండ్లలో ఈ కార్యక్రమాన్ని సాధించడమే మన ధ్యేయంగా పెట్టుకోవలసి ఉంది.

అప్పుడే ప్రజల సహకారం ప్రభుత్వానికి పూర్తిగా లభ్యంకాగలదు. మంత్రుల, పెద్దపెద్ద ఆఫీసర్ల జీతాలను సాధ్యమైనంత వరకు తగ్గించాలి. ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పేందుకు ఇది అత్యవసరం. లంచగొండితనాన్ని మొదలంటా తుడిచి వేయడానికి ప్రభుత్వం పూనుకొని పనిచేయాలి. అప్పుడే ప్రజల సహకారంతో ప్రభుత్వం తన అభివృద్ధి ప్రణాళికలను జయప్రదంగా చేసే అవకాశం కలుగుతుంది.

తరువాత శ్రీ ఎమ్. గోవిందరెడ్డి (కాంగ్రెసు-మైసూరు) మాట్లాడుతూ క్రొత్తగా పార్లమెంటు కమిషన్‌ను నియమించడం వలన కలిగే ప్రయోజనం లేదన్నారు.

కిషన్ చంద్ (పి. యస్. పి - హైద్రాబాద్) కమ్యూనిటీ ప్రాజెక్టులు జయప్రదమవుతున్నాయనీ, ఆ స్కీమును ఇంకా విస్తరింప చేయాలని కోరారు.

ఇంకా మరికొందరు సభ్యులు మాట్లాడిన తరువాత ప్రణాళికా శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తీర్మానాన్ని వ్యతిరేకించుతూ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలు చాలా వరకు సాధించబడగలవనే విశ్వాసం తనకు గలదన్నారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించే విషయంలో కొంత వరకు వెనకబడటం జరిగిందన్నారు. ఇక నుంచి ప్రణాళికను అమలుపరచే సందర్భంలో పార్లమెంటు సభ్యుల సహకారాన్ని ఇతోధికంగా తీసుకోడానికి ప్రభుత్వం నిశ్చయించిందన్నారు.

ఆ తరువాత తీర్మానం వోటింగ్‌కు పెట్టబడి నిరాకరించ బడింది.

జెనీవాసభ విచ్ఛిన్నానికి అమెరికా విష ప్రచారం

అప్పుడే ప్రారంభమైందని 'ప్రవ్దా' వెల్లడి

లండన్, ఫిబ్రవరి 26

ఇండో-చైనాలో యుద్ధ విరమణకై భారత ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తి "ఆసియా దేశాల ప్రస్తుత ధోరణిని ప్రతిబింబించింది," అని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రవ్దా'లో ఎన్. అఫోనిన్ అనే ఆయన ఒక వ్యాసం రాశాడు.

"కాని, కొరియా ఇండో-చైనా సమస్యలను పరిష్కరించేందుకు ఏప్రిల్ 26న జరపాలనుకున్న జెనీవా సమావేశాన్ని భగ్నం చేయడానికి అమెరికన్ దురాక్రమణవాదులు ఇప్పటి నుండీ విషప్రచారం ప్రారంభించారని అతను ఖండించాడు.

అతనింకా ఇలా రాశాడు :

"అమెరికన్ దురాక్రమణవాదులు ఇటీవల ఇండో-చైనా యుద్ధంలో బాహాటంగా జోక్యంకలిగించుకోవడం ప్రారంభించారు. ఆ విధంగా అక్కడి యుద్ధం ఇంకా విస్తరించే ప్రమాదం కలిగిస్తున్నారు.

"పశ్చిమ రాజ్యాల అత్యున్నత సైనికాధికారులు ఇటీవల వరసపెట్టి సమావేశాలు జరపడమే ఇందుకు ప్రబల నిదర్శనం. అమెరికా సైనిక సహాయాన్ని ఇంకా విస్తృతం చేయాలన్న పథకాలు వెలువడినవన్నీ కూడా ఇందుకు నిదర్శనం.

"యుద్ధ కార్యకలాపాల ద్వారా ఇంకా అధిక లాభాలను సంపాదించాలన్నదే అమెరికన్ యుద్ధోన్మాదుల ప్రధాన లక్ష్యం. ఇండో-చైనా సమస్య శాంతియుతంగా పరిష్కారం అవడమంటే వారికి ఎక్కడలేని భయం.

"కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేయడం, ఇండో-చైనాలో తిరిగి శాంతి నెలకొల్పడం కోసం ఆసియా ప్రజానీకం తమ ఆశలన్నీ ఇపుడు జెనీవా సమావేశంమీద పెట్టుకున్నారు."

హైదరాబాద్ శాసన సభ

(1వ పేజీ తరువాయి)

సూచనలు కనబడవు. దాని విషయం వెంటనే ఎత్తుకోవాలని నా కోరిక.

"జమీందార్లకు, జాగీర్దార్లకు బోలెడు సొమ్ము ఏటా పరిహారంక్రింద ఇస్తున్నారు. దానిని నిలిపివేయ లేకపోతే మానె; వడ్డీలేకుండా ఆ ధనాన్ని ఋణంగా తీసుకొని ప్రయోజనకర కార్యాలకై వినియోగ పరచవచ్చు.

"తెలంగాణా, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల మధ్య హెచ్చుతగ్గులు సృష్టించరాదనీ, వెనుకబడివున్న ప్రదేశాల అభివృద్ధి దృష్ట్యా పనిచేయాలనీ నా అభిప్రాయం.

"గడిచిన రెండేళ్ళనుంచి బొలారం, చంచల్ గూడా, అంబర్‌పేట వగైరా హైద్రాబాద్ పరిసర పేటల ప్రజలు విద్యుత్తుకోసం దరఖాస్తులు పెట్టుకొన్నారు. కాని సరఫరా చేయలేదు. చేసినచోట ఛార్జి చాల హెచ్చుగా వుంది. ఈ దశలో వెంటనే హైడ్రో ఎలక్ట్రిక్ ప్రణాళికలను పూర్తి చేసి దండిగా, చౌకగా విద్యుత్తును సప్లయి చేయాలి."

చర్చకు పబ్లిక్ వర్క్సు మంత్రి జవాబు

శ్రీ మెల్కోటే (పబ్లిక్ వర్క్సు, కార్మిక శాఖ మంత్రి) చర్చలకు సమాధానంచెప్తూ ఇప్పుడు తాము విద్యుచ్ఛాఖకు కోరుతున్న రు. 52 లక్షలూ ఇదివరకే ఖర్చుచేసి సభవారి ఆమోదానికి తేబడ్డాయనీ, ప్రతిపక్షంవారు సూచించే కొత్త స్కీములకు దానిలో చోటులేదనీ చెప్పారు. సభ్యులు సూచించిన మైనరు ఇరిగేషను స్కీములు నిర్మించడం ప్రభుత్వాభిప్రాయంలో వుందనీ, ఒకటి తర్వాత వొకటి ఎత్తుకొంటామనీ అన్నారు.

జాతీయాదాయాన్ని పెంచడానికీ, నిరుద్యోగ నివారణకూ పరిశ్రమలూ, వ్యవసాయం వృద్ధిపరచవలసి వుంటుందనీ, ఆ విషయంలో కేవలం రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే చేయగలిగేదని కేంద్రం యొక్క దేశవ్యాప్త ప్రణాళికలో ఒక భాగంగా వృద్ధిపొందించవలసి వున్నదనీ మంత్రి చెప్పారు. బొగ్గుగనులు, రైల్వేలూ మొదలయిన వానిలాగే విద్యుత్తుకూడా దేశవ్యాప్త మయినదనీ, కనుక మునిసిపాలిటీలకు ఆ శాఖను వదలడం సాధ్యం కాదనీ అన్నారు. నిజామాబాదు హైద్రాబాదుల మధ్య విద్యుత్ స్తంభాలు పోయినవనుట సరికాదనీ, అవి అలాగే వున్నాయనీ మంత్రి ఇల్లా చెప్పారు.

"ప్రతిపక్షాలలో కొందరు విద్యుత్తు ఎక్కువ కావాలంటున్నారు. వానికై మేజరు స్కీములు కట్టవలసి వుంటుంది. కొందరు మైనరు స్కీములు అనీ, నీటిసరఫరా గ్రామ ముఖ్యత కోరుతున్నారు. ఈ విధంగా పరస్పర విరుద్ధమైన సూచనలు వస్తున్నాయి.

"పూర్ణా ప్రాజెక్టు రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలనికోరాము. చేర్చబడగలదని ఆశిస్తున్నాం. ప్రాజెక్టు నిర్మాణానికి లాభాలు లెక్కలు కట్టడంలేదని హామీఇస్తున్నా. మోటు ప్రాంతాలలో ప్రభుత్వం తీసుకొన్న స్కీముల విషయంలో అదే ధోరణి అవలంభిస్తున్నాం.

"ప్రభుత్వానికి పనివారు దొరకడంలేదు. నిరుద్యోగ సమస్యవున్నా పనివారు రావడం లేదు. ముఖ్యంగా మరాఠ్వాడా స్థితి ఇది. ఈ ఏడాది 30-40 వేల మంది దొరికితే ప్రభుత్వం ఎంతో పనిచేయించడానికి సిద్ధంగా వుంది.

"ఈ నాలుగేళ్ళలో చాల చెరువులు మరమ్మతు చేయబడ్డాయి. మూడు లక్షల ఎకరాలు తిరిగి సాగులోకి తేబడ్డాయి.

"నందికొండ ప్రాజెక్టు నిర్మాణం విషయం ప్రభుత్వం చాల శ్రద్ధతీసుకొంటూంది. డాము ఎత్తు 580 అడుగులకు తక్కువకాకుండా ఉండాలని ప్రభుత్వోద్దేశం. దాన్ని హైద్రాబాద్, ఆంధ్ర ప్రభుత్వాలు రెండు సంయుక్తంగా నిర్మిస్తాయి. అయితే ఈ ప్రాజెక్టు విషయమై అంతిమ నిర్ణయం చేయవలసింది కేంద్ర ప్రభుత్వం.

"చెరువుల మరమ్మతుల విషయంలో [illegible] కొరకై కొత్త పద్ధతులు ఆరంభించబడుతున్నాయి. 1950లో తెగిన చెరువులు గండ్లు పడితే 1953లో నాలుగే గండిపడ్డాయి. అదే ప్రభుత్వ శ్రద్ధకు నిదర్శనం."

తర్వాత సవరణలు వోటుకు పెట్టబడి వోడిపోయినాయి.

విద్యుచ్ఛాఖకు	రు 51,89,000-0	0		
ఇరిగేషన్ శాఖకు	రు 18,06,000	0	0	
మేజరు ప్రాజెక్టులకై పెట్టుబడికి	రు 1,89,000	0	0	
విద్యుత్ ప్రణాళికల పెట్టుబడికి	రు 9,18,000	0	0	

శాసనసభ ఆమోదించింది.

తర్వాత సప్లయిశాఖ డిమాండుపై చర్చ ప్రారంభమయింది.

శ్రీ అనంతరెడ్డి (యు. పి. పి) శ్రీ వి. డి. దేశముఖ్ (ఫ్రంటు), అక్తర్ హుస్సేన్‌గార్లు పల్లెటూళ్ళలో అధికంగా చౌకడిపోలు తెరవాలనీ, కంట్రోళ్ళు తొలగించడంవలన ధరలు పెరిగిపోకుండా ప్రజల నాదుకోవాలని కోరుతూ ఉపన్యసించారు.

సప్లయి శాఖామంత్రి శ్రీ చెన్నారెడ్డి చర్చలకు సమాధానం ఇచ్చారు.

తర్వాత కోత తీర్మానాలు వోటుకు పెట్టబడి వీగిపోయినాయి.

రాజ్యాంగం మార్చడానికి పార్లమెంట్ సభ్యుల హక్కు

ప్రయివేటు సభ్యుల బిల్లుల కమిటీ నివేదికపై ప్రజాసభలో తీవ్ర చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నించే ప్రయివేటు సభ్యుల బిల్లుల చర్చకు తీసుకోనవసరం లేదనీ, సిఫార్సు చేసిన ప్రయివేటు సభ్యుల బిల్లుల కమిటీ నివేదికను నేడు ప్రజాసభ 147-89 వోట్లతో ఆమోదించింది.

గవర్నర్లను నామినేట్ చేసే పద్ధతికి స్వస్తిచెప్పి వారిని ఎన్నుకోవాలన్న ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ గురుపాదస్వామి బిల్లు కూడా ఇందులో ఉంది. శాసనసభల్లో పైసభలను రద్దు చేయాలని కాంగ్రెసు సభ్యుడు రామస్వామి బిల్లుకూడా ఉంది. కమిటీ సిఫార్సులను నిరాకరించుతూ రామస్వామి ప్రతిపాదించినతీర్మానం నోటివోటుతో నిరాకరించ బడింది.

కమిటీ నివేదికను నేడు సభలో ప్రధానంగా ప్రతిఘటించిన శ్రీమతి రేణు చక్రవర్తి, గురుపాద స్వామిగార్లు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని సవరించడానికి సభ్యులకిచ్చిన హక్కును ఈ కమిటీ నివేదిక నిరాకరించుతున్నదని వాదించారు.

కమిటీలో సభ్యులుగావున్న డిప్యూటీ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్, దేశవ్యవహారాల మంత్రి డాక్టర్ కట్జూ, జి. యస్. అల్టేకర్ గార్లు మాట్లాడుతూ కమిటీ నివేదిక సభ్యుల హక్కులను సంకుచితపరచడానికి బదులు ఇంకా విస్తృత పరచినదని వాదించారు.

చర్చసందర్భంలో శ్రీమతి రేణు చక్రవర్తి నివేదికపై డిప్యూటీ స్పీకర్ వెలిబుచ్చిన అభిప్రాయాలపట్ల తన వ్యతిరేకతను అనేకసార్లు తెలియజేశారు.

సభా మర్యాదకు భంగం కలిగించే మాటలు

దీనితో డిప్యూటీ స్పీకర్ అయ్యంగార్‌గారు "ఆమె తలరాయిలో కోరిక వున్నదని" వ్యాఖ్యానించగా ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ లేచి "సభా మర్యాదకు" ఆయన వాడిన మాటలు భంగకరంగా వున్నాయంటూ అధ్యక్షస్థానంలో ఉన్నవారు అలాంటి వాదతగునా అని ప్రశ్నించారు.

అయ్యంగార్ సమాధానంచెప్పుతూ తాను వాడిన ప్రయోగాన్ని మరోవిధంగా తాము అర్థం చేసుకున్నారన్నారు. అయితే సభ్యులకు కష్టం కలిగించిన పక్షంలో తన విచారాన్ని ప్రకటించుతున్నాననీ. సభ్యులకు బాధ కలిగించాలన్న దృష్టితో తాను ప్రయోగాన్ని చేయలేదని తెలియజేశారు.

మరో సందర్భంలో శ్రీ యస్. యస్. మోరే అనేకసార్లు "వివరణను" కోరగా అయ్యంగార్ "నేను ఇంగ్లీషు మాట్లాడుతున్నా. ఇకనుంచి మెల్లగా మాట్లాడుతా" అని అన్నారు.

శ్రీ మోరే తన అసమ్మతిని తెలుపుతూ ఇలా అన్నారు :

"కమిటీకి అధ్యక్షులుగా మీరు పని చేశారు. ఇప్పుడు మరల ఈ సమావేశానికి మీరే అధ్యక్షత వహించుతున్నారు!"

ఇందుకు అయ్యంగార్ సమాధానం చెపుతూ తనకా అర్హతగలదంటూ మోరే చర్చకు "అడ్డుపడుతున్నారని" వ్యాఖ్యానించారు.

చర్చ మరలి తీవ్రధోరణిలోపడుతూ వుండటం గ్రహించి డాక్టర్ కట్జూ "పాయింటు ఆఫ్ ఆర్డర్"పై లేస్తూ "ప్రతి శుక్రవారం ప్రయివేటు సభ్యుల తీర్మానాలకు, బిల్లులకు కేటాయించబడిన రెండున్నర గంటలను పూర్తిగా వినియోగపడాలని నేను గాఢంగా అభిలషించుతున్నా" అని అన్నారు.

డిప్యూటీ స్పీకర్ : దేశ వ్యవహారాల మంత్రి ప్రయివేటు సభ్యుల బిల్లులను గురించి అంతగా బాధపడవలసిన పనిలేదు"

కమిటీ నివేదికను నిరాకరించవలసిందిగా గురుపాదస్వామి సభవారికి విజ్ఞప్తి చేస్తూ ఇలా అన్నారు :

"నివేదికలో చెప్పినట్లు గవర్నర్లు పార్టీలకు ఏమాత్రం అతీతులుగారు. యదార్థానికి ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెసుపార్టీ సభ్యులనే గవర్నర్లుగా నియమించబడుతూ ఉండటం మనం చూస్తూనే ఉన్నాం."

కేరళ ఎన్నికల ఫలితాలు

(1వ పేజీ తరువాయి)

యం. ఏ. ఆంథోనీ (కాంగ్రెసు) 21,774.

పరమేశ్వరన్ (స్వతంత్ర) 8,793.

◆ ◆ ◆

పరవూర్ నియోజక వర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి అయిన పి రవీంద్రన్ గెలిచాడు. కాంగ్రెసు అభ్యర్థి గోపాలపిళ్ళై వోడిపోయాడు.

పి. రవీంద్రన్ (కమ్యూనిస్టు) 15,651

గోపాలపిళ్ళై (కాంగ్రెస్) 11,673

◆ ◆ ◆

కడపర నియోజక వర్గంలో వి. పరమేశ్వరన్ నంబూద్రి (పి. యస్. పి) అభ్యర్థి గెలుపొందారు.

వి. పరమేశ్వరన్ నంబూద్రి 15,817,

[illegible] (కాంగ్రెస్) 13,907

ప్రకటన

1954-55 సం॥ రం॥కు కణుకు పంచాయతీ తాలూకు వారపు సంత పాట్లు, మార్కెట్టు, బళ్ళ స్టాండులలో ఫీజు వసూలు చేసుకొను హక్కు పంచాయతీ ఆఫీసులో 9 3 54 తేది మంగళవారం మధ్యాహ్నం గం. 3-30 లగాయతు బహిరంగముగా వేలము వేయబడును. కాన పాటదార్లు [illegible] హాజరు కావలెనని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

పాట షరతులు, చెల్లింపవలసిన డిపాజిట్లు వగైరా సమాచారం ఆఫీసు పనిచేయు కాలంలో తెలుసుకొనవలెను.

(సం) యస్. అకలంకస్వామి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
తేదీ 19 2 1954
పంచాయతీ ఆఫీసు, కణుకు



దుర్గావిలాస్
మిలటరీ భోజనహోటల్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ-2

28—2—54
నగరంలో సినిమాలు

శేష్ మహల్
హమ్‌లోగ్
బలరాజ్ సహానీ, నూతన్, సజన్
ఉదయంతో 4 ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
చంద్రహారం
శ్రీరంజని, రామారావు, రంగారావు
8వ వారం మూడు ఆటలు

శ్రీలీలామహల్
Alfred Hitchcock's
I CONFESS
ఉదయంతో 4 ఆటలు

శ్రీమారుతిసినిమా
భాగ్యవాన్ (హిందీ)
నిరూపరాయ్, రాజానీని, అల్తాఫ్
2వ వారం మూడు ఆటలు

శ్రీలక్ష్మీటాకీస్
అంతా మనవాళ్ళే
జె. వి. రంగారావు, సి. ఎస్. ఆర్. నరసింహారావు, కృష్ణకుమారి, జమున
7వ వారం 3 ఆటలు

శ్రీఈశ్వరమహల్
ప్రేమలేఖలు (తెలుగు)
రాజకపూర్, నర్గీస్
9వ వారం మూడు ఆటలు

గుంటూరు సినిమాలు

[illegible]
మంచెల
నిరూపరాయ్, ఆగా
మూడు ఆటలు

శ్రీలక్ష్మీపిక్చర్‌ప్యాలెస్
రక్తరేఖ
మూడు ఆటలు

[illegible]టాకీస్
అంతా మనవాళ్ళే
కృష్ణకుమారి, నరసింహారావు
7వ వారం : : 3 ఆటలు.

మీ ప్రియ భోజన పదార్థములు తుషార్‌తో చేయబడినవి
Tushar
TUNGABHADRA INDUSTRIES LTD.
KURNOOL
తుషార్
వనస్పతి
తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్

ప్రకాశకులు, ముద్రాపకులు, ప్రచురణకర్త:— [illegible] సంపాదకవర్గం :— [illegible]